ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి
16
గురువారం 4 జనవరి 2018



సీఎం వచ్చేది ఎనిమిదినే

- తాళ్లపూడిలో గ్రామసభ..
- పోలవరంలో పరిశీలన
- పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి, కలెక్టర్, ఎస్పీ

జన్మభూమి గ్రామసభల్లో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల ఎనిమిదో తేదీ తాళ్లపూడి రానున్నారు. సోమవారం ఉదయం పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి, మధ్యాహ్నం గ్రామసభలో పాల్గొంటారు. సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి జవహర్, కలెక్టర్ భాస్కర్, ఎస్పీ రవిప్రకాశ్ పరిశీలించారు. 2లో

రేపు మంత్రి నారా లోకేష్ నరసాపురం రాక.. మలశుద్ధి ప్లాంట్ ప్రారంభం -3లో

మహిళాభ్యున్నతికి పూలే విశేష కృషి

- ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు
- సావిత్రి బాయి జయంతి సభలో 61 మంది మహిళా టీచర్లకు పురస్కారాలు
- డీఈవోకు సన్మానం

సావిత్రిబాయి పూలే జయంతి సభ బుధవారం ఏలూరులో ఘనంగా జరిగింది. ఎంపిక చేసిన 61 మంది మహిళా టీచర్లకు పురస్కారాలు అందజేశారు. 8లో



— డీఈవో రేణుకను సన్మానిస్తున్న ఆర్ఎస్ఆర్ మాస్టారు



యాక్షన్ సినిమా

దొంగల డ్రామా

- హోం వర్క్ తప్పించుకునేందుకు విద్యార్థి 'దొంగ' నాటకం
- అవాక్కయిన పోలీసులు

ఆ బాలుడు ఏడో తరగతి చదువుతున్నాడు. స్కూల్‌లో టీచర్ హోం వర్క్ ఇచ్చారు. కాని, ఆ కుర్రాడు దీనిని పూర్తి చేయలేదు. టీచర్ అడిగితే ఏం చెప్పాలో తెలియక.. ఓ యాక్షన్ సినీ డ్రామాకు తెరతీశాడు. పోలీస్ టోల్ ఫ్రీ నెంబరు 100కు ఫోన్ చేసి.. ముసుగు దొంగలు తనపై దాడిచేసి ఇంటిలోని వస్తువులు దోచుకున్నారని కథ చెప్పాడు. అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగి అతని ఇంటికి వెళ్లేసరికి ఇల్లు అంతా చిందర వందరగా ఉంది. అనుమానం వచ్చిన పోలీసులకు ఆ బాలుడిని జాగ్రత్తగా అడిగే సరికి అసలు విషయం చెప్పేశాడు. ఆ బుడతడి తెలివి తేటలకు ఆశ్చర్యపోవడం వారి వంతైంది. మెయిన్‌లో

సొసైటీలపై GST పిడుగు





- తేలని జీఎస్టీ పంచాయితీ
- జిల్లాలో రూ.20 కోట్లు భారం

గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ) ఏ ముహూర్తాన అమలులోకి వచ్చిందో కాని.. ప్రజలకు, సంస్థలకు మాత్రం కష్టాలు తీరడం లేదు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ గాడిన పడలేదు. తాజాగా ఈ పన్ను వల్ల జిల్లాలో ఎరువుల వ్యాపారానికి శాపంగా మారింది. గతంలో ఉన్న నిల్వలపై పన్ను మినహాయింపు కోసం సొసైటీలు, మార్క్‌ఫెడ్‌తోపాటు వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఇప్పటికే నిస్సహాయతను ప్రదర్శించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే జిల్లాలో సుమారు రూ.20 కోట్ల మేర నష్టపోవాల్సి వస్తుంది. 7లో





అంతా సహకారమే

- పాలక మండళ్ల గడువు పెంపుకే మొగ్గు
- పండగ తరువాత కేబినెట్‌లోకి వచ్చే అవకాశం
- ఫలించిన రాయబారాలు
- జిల్లాలో 276 సంఘాలకు ఊపిరి
- సంఘాల అధ్యక్షుల్లో ఉత్సాహం..!

■15లో..



పందెంపై ఉత్కంఠ

- వెంప నుంచి హైకోర్టులో నమోదైన వ్యాజ్యంపై నేడు విచారణ
- ప్రజాప్రతినిధుల మాటలపై హైకోర్టు వ్యాఖ్యలతో అందరిలోనూ చర్చ

సంక్రాంతి కోడి పందాల నిర్వహణపై మరికొద్దిసేపట్లో స్పష్టత రానుంది. భీమవరం మండలం వెంప నుంచి హైకోర్టులో నమోదైన ఈ వ్యాజ్యంపై విచారణ గురువారానికి వాయిదా పడటంతో కోర్టు ఏం చెబుతుందోనని ఉత్కంఠ నెలకొంది. ■15లో..



వ్యవసాయం

ప్రతి గురువారం

సప్త వర్ణాల శోయగం

నీటి విడుదల క్యూసెక్కుల్లో

పశ్చిమ డెల్టాకు	4600	జీఎన్వీ కెనాల్‌కు	554
సెంట్రల్ డెల్టాకు	1800	నరసాపురం కెనాల్‌కు	1567
తూర్పు డెల్టాకు	2550	ఉండి కెనాల్‌కు	1136
సముద్రంలోకి విడుదల చేసిన నీరు : 00		ఏలూరు కెనాల్‌కు	775
		అత్తిలి కెనాల్‌కు	380



సంక్షిప్తంగా..





పింఛన్‌దారులకు రూ.పది నాణేలు

నిడదవోలు, జనవరి 3 : నెలలో మొదటివారం కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎంతో ఆశగా ఎదురు చూస్తుంటారు.. ప్రభుత్వ ఇచ్చే సామాజిక పింఛన్లు వారికి ఎంతో ఆసరాను కల్పిస్తున్నాయి.. నూతన సంవత్సరంలో అందుకున్న పింఛన్ వీరిని దిగ్భ్రాంతికి గురిచేసింది.. పురపాలక సంఘం అందించే సామాజిక పింఛన్లలో లబ్ధిదారులందరికీ పది రూపాయల నాణేలు ఇవ్వడంతో అంతా అవాక్కయ్యారు. మార్కెట్‌లో ఈ నాణేలను ఎవ్వరూ తీసుకోవడంలేదని వృద్ధులు, వితంతువులు,వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పింఛన్‌పైనే ఆధారపడి జీవిస్తున్న తమకు ఈ కొత్త సంవత్సరంలో ఇలాంటి ఇబ్బందులకు గురిచేయడం సబబేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏ ఒక్కరికో.. ఇద్దరికో కాదు.. నిడదవోలు పట్టణంలోని లబ్ధిదారులందరికీ పది రూపాయల నాణేలు ఇవ్వడంతో వీటిని ఎలా మార్చుకోవాలో అంతుపట్టక బిక్కచూపులు చూస్తున్నారు.



దాళ్వా పంటకు సీలేరు జలాలు

పోడూరు, జనవరి 3 : దాళ్వాలో సాగునీటి ఎద్దడిని అధిగమించి పంటలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు రైతులకు బరోసా ఇచ్చారు. పోడూరు మండలంలోని జిన్నూరు పంట కాల్వ వెంబడి ఉన్న గ్రామాల్లో ఆయన బుధవారం పాదయాత్ర నిర్వహించి రైతులతో మాట్లాడారు.పంటబోదెల్లో సాగునీటి సరఫరాలను పరిశీలించారు. ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ గోదావరి నీటి మట్టం తగ్గినందును సీఎం చంద్రబాబు సీలేరు జలాలతో దాళ్వా పంటను కాపాడేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. సాగునీటి ఎద్దడి రానీయకుండా ఎప్పటికప్పుడు అధికారులు, నీటి సంఘాలను అప్రమత్తం చేస్తురన్నారు. డీసీసీబీ డైరెక్టర్ దేవళ్ల ప్రసాదు, టీడీపీ మండలాధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, నీటి సంఘం అధ్యక్షుడు దేవళ్ల శ్రీరామకోటి మోహన్, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, టీడీపీ నాయకులు భూపతి రాజు సత్యనారాయణరాజు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

ఇటీవల సేంద్రియ సాగుపై రైతులు మక్కువ చూపుతు న్నారు.. ఖర్చు తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన ఉత్పత్తులు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు ఇటువైపు మళ్లుతున్నారు. ప్రతి ఏటా రసాయన ఎరువుల ధర లు పెరగడం - పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాకపోవడం కూడా ఒక కారణంగా కనిపిస్తోంది. ఇటు వంటి పరిస్థితుల్లో సేంద్రియ సాగు పద్ధతులను నూటికి నూరు శాతం అవలంభిస్తున్నారు. ఈ విధానంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు రావడంతో పాటు భూసారం పెంపొందుతుందని స్వయంగా రైతులే పేర్కొంటున్నారు. మరో వైపు అధికారులు సైతం వీరికి పలు సూచనలు చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. రసా యనాల వల్ల చేపట్టే సాగులో ఎకరాకు రూ.20 వేల వరకు ఖర్చు మిగులుతుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఈ వివరాలు తెలుసుకున్న పెరవలి మండ లం ముక్కామల గ్రామ రైతు నిడదవోలు శ్రీనివాస్ జామ సాగులో ఇటువంటి పద్ధతు లనే పాటిస్తూ లాభాలను గడిస్తున్నాడు.. ఈ రైతును ఆదర్శంగా తీసుకుని సేంద్రియ సాగు చేపడతామంటూ మరికొందరు ముందుకు రావడం విశేషం..

- పెరవలి



తక్కువ ఖర్చు.. ఎక్కువ లాభం..

- సేంద్రియ సాగే మేలంటున్న జామ రైతులు
- పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందంటూ హర్షం
- ఈ విధానం ఆరోగ్యానికి మేలంటున్న అధికారులు

సేంద్రియ ఎరువుల తయారీ ఇలా..

సేంద్రియ సాగుకు ముఖ్యంగా ఆవులు అవసరం.. ఆవు మూత్రం, పేడ, ఏదైనా పిండి, బెల్లం ఉపయోగించి ఎరువును తయారుచేస్తారు..వీటన్నింటినీ కలిపి ముద్దలుగా చేసుకుని రెండు నుంచి మూడ్రోజులు నిల్వ ఉంచిన తరువాత పొలానికి వినియోగించవచ్చు.. ఇలా తయారు చేసిన ముద్దలను కావాలంటే ఏడాది తరువాత కూడా పొలానికి ఎరువుగా వినియోగించుకోవచ్చు.. ఇలా తయారు చేసిన ఎరువునే జీవామృతం అంటారు. పంటకు తెగుళ్లు వ్యాపించకుండా ఆవు మూత్రాన్నే నేరుగా స్ప్రే చేయవచ్చు.. పురుగు, దోమ ఉధృతి మరీ ఎక్కువగా ఉంటే తప్ప రసాయన ఎరువులు వినియోగించరు. ఇలా ఎటువంటి రసాయన ఎరువులు వినియోగించని పంట ఆరోగ్యవంతంగా ఉంటుంది.. జీవ ఎరువులు వినియోగించడం వల్ల భూ సారం కూడా పెరుగుతుంది..



రెండేళ్లుగా సాగు చేస్తున్నా : ఎన్.శ్రీనివాస్, రైతు



రెండేళ్లుగా సేంద్రియ సాగును అవలంభిస్తున్నా.. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధిస్తున్నా. సేంద్రియ సాగుతో భూమి సారవంతమవుతుంది.. ఏటా దిగుబడి పెరుగుతుంది.. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనల మేరకు ఈ సాగు చేస్తున్నా.. సేంద్రియ ద్రావణాన్ని మరికొంత మంది రైతులకు అందిస్తున్నా..

అవగాహన కల్పిస్తున్నాం : టి.తాతారావు, డీపీఎం మేనేజర్



పెరవలి మండలంలో ఐదు గ్రామాల్లో రెండేళ్లుగా సేంద్రియ సాగు ద్వారా రైతులు పంటపండిస్తున్నారు.. జిల్లా వ్యాప్తంగా సేంద్రియ సాగుపై ఆసక్తి పెరుగుతోంది. రైతులకు ఈ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం. ఈ మేరకు గ్రామ, మండల స్థాయిలలో సిబ్బందిని ఏర్పాటు చేసి పంటకు కావాల్సిన కషాయాలు, జీవ ఎరువులు తయారీపై అవగాహన కల్పిస్తున్నాం. కేరళ టీమ్ ఇటీవల సాగును పరిశీలించి రైతు శ్రీనివాస్ పాటిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు.

8న సీఎం పోలవరం పర్యటన

- ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ భాస్కర్, ఎస్పీ రవిప్రకాశ్
- తాళ్లపూడిలోని జన్మభూమికి హాజరుకానున్న చంద్రబాబు

పోలవరం, జనవరి 3 : సీఎం చంద్రబాబు ఈ నెల 8న పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలించనున్నారని కలెక్టర్ కె.భాస్కర్ తెలిపారు. బుధవారం సా యంత్రం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ కె.రవి ప్రకాశ్‌తో కలిసి ఆయన పరిశీ లించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8న ఉదయం 10 గంటలకు సీఎం పో లవరం వచ్చి పనులను పరిశీలిస్తారని, ఈ నెల లో స్పిల్‌వే ప్రాంతంలో 36వ బ్లాక్‌లో ఒక గేటు నిర్మాణ ప్రక్రియ ఏర్పాటు జరుగుతోందని, ముం దుగా ఆ గేటు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని కూడా సీఎం పరిశీలిస్తారన్నారు. అనంతరం ఏలూరు లో సీఎం పర్యటనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు పోలవరం పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ప్రాజెక్టు వద్ద బందోబస్తు : ఎస్పీ

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతం వద్ద పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ రవిప్రకాశ్ తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో వద్ద 16 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. వీటన్నింటినీ కూడా ఏలూరులోని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తామన్నారు. అదే విధంగా ఇరిగేషన్ శాఖ ద్వారా మరో 150 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరామన్నారు. జిల్లాలో మావోయిస్టుల కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏజెన్సీ మండలాలైన జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఉన్న మొత్తం అటవీ ప్రాంతంలో పోలీసులు పూర్తి స్థాయిలో కూంబింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సుఖసంతోషాలకు ఎటువంటి విఘాతం కలగకుండా న్యూ డెమోక్రసీ, మావోయిస్టుల కదలికలపై పూర్తి స్థాయి దృష్టి సారించామన్నారు. ఏజెన్సీలో ఉన్న గిరిజనులు మావోయిస్టుల వైపు దృష్టి మళ్లకుండా సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా గిరిజనులకు అందే పలు పథకాలపై పూర్తి స్థాయిలో వివరిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌లో నిర్వాసితులకు వచ్చిన నష్టపరిహారం సొమ్ము దళారుల పాలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు.



తాళ్లపూడిలో జన్మభూమి కార్యక్రమం ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

కోడి పందాలు జరగనిచ్చేది లేదు

సంక్రాంతి పండుగకు కోడి పందాలు జరగకుండా పూర్తి స్థాయిలో నియంత్రిస్తానన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కోడి పందాలు ఎవరు నిర్వహించేందుకు ప్రయత్నించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కోడిపందాలు నిర్వహించే వారిపై ముందస్తుగా 600 కేసులు నమోదు చేశామన్నారు.సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీలు, క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీలు, సంప్రదాయ నృత్యాలు నిర్వహించుకోవాలన్నారు. వాటికి పోలీస్ శాఖ ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. వీరి వెంట పోలవరం డీఎస్పీ రవికుమార్, శ్రీనివాస్, ఎస్ఐ కె.శ్రీహరిరావు, డీఈ బాలకృష్ణ ఉన్నారు.

తాళ్లపూడిలో జన్మభూమికి సీఎం

తాళ్ళపూడి, జనవరి 3 : సీఎం చంద్రబాబు పాల్గొననున్న తాళ్లపూడి జన్మభూమి సభలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టరు కాటంనేని భాస్కర్ అధికారుల సమీక్షలో ఆదేశించారు. తాళ్లపూడిలోని ఏటిగట్టు వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్‌తో కలిసి మంత్రి కె.జవహర్, రాష్ట్ర రైతు నిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయ చౌదరి,ఎస్పీ రవిప్రకాశ్ బుధవారం పరిశీలించారు. సీఎం సభకు వినాయక గార్డెన్స్ లే అవుట్ అనుకూలంగా ఉందన్నారు. ముందుగా సీఎం పోలవరం ప్రాజెక్టును సందర్శించి మధ్యాహ్నం తాళ్ళపూడిలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. పోలవరం, గోపాలపురం నుంచి వచ్చే వీఐపీ వాహనాలను గార్డెన్‌లోకి అనుమతించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, అభిమానులు తరలివచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశాన్ని చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

సంక్షిప్తంగా

నెలాఖరుకల్లా సబ్‌స్టేషన్ పూర్తి చేయాలి

సీఎండీ అజయ్‌జైన్

దేవరపల్లి, జనవరి 3 : రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని నెలాఖరుకల్లా సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ అజయ్‌జైన్ కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. బుధవారం ఎర్నగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న 132కేవీ సబ్‌స్టేషన్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో లోవోల్టేజీ సమస్యను సబ్‌స్టేషన్ నిర్మాణంతో నివారించవచ్చన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేస్తే మెట్ట, ఏజెన్సీ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందించవచ్చన్నారు. నల్లజర్ల మండలం పుల్లలపాడులో నిర్మాణ దశలో ఉన్న 33 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా ఆయన పరిశీలించారు కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, వైస్ ఎంపీపీ ఇందిర, ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ, ఏఈ, డీఈ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మంత్రి నారా లోకేశ్ రాక

నరసాపురం, జనవరి 3 : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం నరసాపురం రానున్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ అధ్వర్యంలో నిర్మించిన మలశుద్ధి ప్లాంట్‌ను, మొగల్తూరులో రూ.13 కోట్లతో నిర్మించిన భారీ మంచినీటి పథకాలను ఆయన ప్రారంభించనున్నారు. మంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలు ఎమ్మెల్యే మాధవ నాయుడు బుధవారం రాత్రి తెలిపారు. ముందుగా పాలకొల్లులో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి సాయంత్రం 4 గంటలకు నరసాపురం, మొగల్తూరు వచ్చి ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం మొగల్తూరులో నిర్వహించే జన్మభూమి సభలో పాల్గొని రోడ్డు మార్గంలో లోకేశ్ విజయవాడ బయల్దేరి వెళ్తారన్నారు.



కొవ్వాడలో జన్మభూమిలో వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చెయ్యలేదంటూ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

మరుగుదొడ్లు నిర్మించుకుంటాం..

మంజూరు చేయరూ

పభుత్వ సహకారం నిలుపుదలతో లబ్ధిదారుల అవస్థలు

ఐదు నెలలుగా అధికారుల చుట్టూ ప్రదక్షణలు

భీమవరం రూరల్, జనవరి 3 : వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవాలనుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ మంజూరు కోసం నెలలుగా నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి-మాఊరు సభల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వినతులు ఎక్కువయ్యాయి. కొంతమంది నిర్మాణదారులైతే నిర్మాణం చేపట్టాం.. సగంలో నిలిచాయి ప్రభుత్వ సహకారం అందించాలంటూ అధికారుల వద్ద మొర పెట్టుకుంటున్నారు. అయితే దీనిపై అధి కారుల నుంచి సమాధానం రావడం లేదు. పారిశుధ్యం మెరుగుపరిచేందుకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చింది. 2014 సంవత్సరం అక్టో బర్ 2 నుంచి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ఎక్కువ దృష్టి పెట్టేలా చేసింది. అప్పటి నుంచి ఈ ఏడాది ఏప్రిల్ నెల వరకు జిల్లా మొత్తం మీద వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిగా గుర్తించిన వారికి లక్షా 82 వేల 827 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చేశారు. వాటి నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం పెట్టిన నిబంధన కొలతల ప్రకారం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేలు, రూ.15 వేలు రెండు రకాలుగా చెల్లిస్తున్నది. వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వే చేసి ఎంతవరకు పూర్తయిందనే దానిపై నివేదక రూపొందించ పనిలో ఉండడంతో ప్రస్తుతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిలుపుదల చే శారు. నాలుగు నెలల నుంచి గ్రామా లలో మరుగుదొడ్లు నిర్మించుకుంటామం టూ అధికారులకు మొర పెట్టుకుంటున్నారు. ఇప్పుడు జన్మభూమి జరుగుతుండడంతో ప్రజా ప్రతినిధుల సమక్షంలో అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్నారు.

సర్వేలోనే సరి లేదు

గ్రామాల వారీగా వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించాలని వె లుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందికి సర్వే పనులు అప్పగించారు. అయితే ఆ సర్వే సరిగా లేనందున వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారికి కూడా ఉన్నట్లుగా నమోదు జరిగింది. దీంతో గ్రామంలో 10 నుంచి 20 మంది వరకు లేకపోయినా ఉన్నట్లు నివేదిక పంపించారు. ఉన్నతాధికారుల లెక్క ప్రకారం జిల్లా మొత్తం వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నట్లుగా లెక్క తేలడంతో ఇప్పుడు నిర్మించుకోవాలనుకున్న వారికి ఇబ్బందికరంగా మారింది.

కొవ్వాడలో వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు పై ఆగ్రహం

భీమవరం మండలం కొవ్వాడ అన్నవరం గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటాం.. మంజూరు చేయాలంటూ జన్మభూమిలో అధికారులను కొంతమంది అడిగారు. మరికొంతమందైతే మరుగుదొడ్లు నిర్మించుకున్నాం.. సగంలో నిలిచిపోయాయని అప్పట్లో అధికారులు చెప్పడం వల్లే మొదలు పెట్టామని ఇప్పుడు ప్రభుత్వ సహకారం అందించకపోవడం ఏమిటంటూ నిలదీశారు. దీంతో మరుగుదొడ్ల నిర్మాణం జన్మభూమిలో చర్చనీయాంశంగా మారింది.

ఘనంగా ప్రభుత్వ విప్ చింతమనేని జన్మదిన వేడుకలు

పెదవేగి, జనవరి 3 : దెందులూరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ జన్మదిన వేడుకలు పెదవేగి మండలం దుగ్గిరాలలోని ఆయన స్వగృహంలో బుధవారం అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కట్‌చేసి అందరికీ పంచారు. పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఉదయంనుంచి సాయంత్రం వరకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులతో దుగ్గిరాల జన సంద్రంగా మారింది. నియోజకవర్గంలోని పెదవేగి, దెందులూరు, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాలనుంచి జనం వేలాదిగా తరలి వచ్చి, అభినందనలు తెలిపారు. పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు,



కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ప్రజాప్రతినిధులతోపాటు జిల్లాస్థాయి అధికారులు మండలస్థాయి, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది వరకు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి సుజాత, ఏలూరు ఎమ్మెల్యే

మాజీమంత్రి, చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఎమ్మెల్యే ప్రభాకర్‌కు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాకర్ భవిష్యత్‌లో మరింత ఉన్నతంగా ఎదగాలని వారు

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఏలూరు సిటీ స్పెషల్
ఏలూరు - సిటీ - అర్బన్ - క్రైం - కల్చరల్ - కలెక్టరేట్ - స్పోర్ట్స్

6న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 3 : జవహర్ నాలెడ్జ్ సెంటర్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు ఈనెల 6వ తేదీన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌ను ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. డి-మార్ట్ పంపిణీలో ఉద్యోగ ఖాళీల భర్తీకి 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల లోపు వయసు కలిగి టెన్త్, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులు రిక్రూట్‌మెంట్‌కు హాజరుకావచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐకెవి ప్రసాద్ తెలిపారు. వివరాలకు ఫోన్‌నెంబరు 8106352242లో సంప్రదించాలని సూచించారు.

సేవ

అభాగ్యులకు ఆసరా

పట్టణంలోని వృద్ధుల ఆశ్రమం



కడుపున పుట్టినవారు ఎవరి దారినవారు వెళ్ళిపోయారు

జీవిత భాగస్వాములు తనవు చాలించారు

ఒకపక్క అనారోగ్యం, మరోపక్క వృద్ధాప్యం

ఆలనా పాలనా చూసే దిక్కులేదు

వీరికి తోడు నీడనిస్తోన్న ఆసరా..



సౌకర్యాల మధ్య ఆశ్రయం పొందుతున్న వృద్ధులు

(ఏలూరు ఫైర్‌స్టేషన్)

కని, పెంచి, పోషించిన కొడుకులు, కూతుళ్ళు పెళ్ళిళ్ళు చేసుకుని, ఉద్యోగాల కోసం ఎవరిదారినవారు వెళ్ళిపోయారు... కట్టుకున్న జీవిత భాగస్వాములు కూడా తనువు చాలించారు. ఒక పక్క అనారోగ్యం. మరోపక్క వృద్ధాప్యం. మంచి, చెడు చూసే దిక్కులేదు. ఏమీ చేయలేని నిస్సహాయత. ఈ తరుణంలో మేమున్నామంటూ మదర్ థెరిస్సా స్వచ్ఛంధ సంస్థ (ఆసరా) ముందుకు వచ్చింది. దిక్కులేని వృద్ధులందరికీ ఒక ఆశ్రయం ఏర్పరించింది. దిక్కులేని వృద్ధులందరినీ చేరదీసింది. వీరికి సొంతింటిలో కూడా లేని సౌకర్యాలను కల్పించింది. ప్రతీ ఒక్కరికీ ఒక మంచం, పరుపు, దుప్పట్లు దోమతెరలు ఏర్పాటు చేసింది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా మంచి భోజనం ఇస్తున్నారు. ప్రతీనెలా మెడికల్ క్యాంపులు పెట్టి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని తగిన మందులను అందిస్తున్నారు. దీనికి సహాయంగా నగరవాసులు మేమున్నామంటూ ముందుకు వచ్చారు. వారి ఇంటిలో శుభకార్యాలు, పుట్టినరోజు పండుగలు, చనిపోయినవారిని జ్ఞాపకం చేసుకునేరోజులు, వృద్ధాశ్రమానికి వచ్చి చేసుకుంటున్నారు. ఆ రోజు వారందరికీ మంచి భోజనం పెట్టడమే కాకుండా తమకు తోచిన ఆర్థికసహాయం చేస్తున్నారు. దుస్తులు ఇచ్చి వెళుతున్నారు. కన్నవారు, తోబొట్టువులు ఎవరూ పట్టించుకోకపోయినా సమాజం తమను ఆదరిస్తున్నందుకు వృద్ధులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏ లోటు లేకుండా చూసుకుంటున్నారు
ఎ.ముత్యాలమ్మ



నాది మంగళగిరి. 66 సంవత్సరాలు. నాకు ఇద్దరు పిల్లలు. వారికి వివాహాలు అయిపోయాయి. భర్త చనిపోయి 12 సంవత్సరాలు అయింది. కొంతకాలం అల్లుడి దగ్గర ఉన్నాను. వారికి ఇబ్బందిగా ఉందని బయటకు వచ్చాను. ఈ దశలో ఆసరా వృద్ధాశ్రమం నన్ను ఆదరించింది. ఏలోటు లేకుండా జీవితం సాగిపోతోంది.

ఎంతో సంతోషంగా ఉన్నా : జి.అప్పియమ్మ



దిక్కులేని పరిస్థితుల్లో ఆసరా వృద్ధాశ్రమం నన్ను చేరదీసింది. ఇక్కడకు వచ్చిన రెండేళ్ళ అవుతోంది. ఇప్పటి వరకు ఏలోటు లేకుండా నిర్వాహకులు చూసుకుంటున్నారు. భర్త పదేళ్ళ క్రితం చనిపోయారు. అంతకుముందే ఇద్దరు పిల్లలు పుట్టి చనిపోయారు. ఏ దిక్కులేని పరిస్థితుల్లో ఆసరాయే దిక్కైంది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచి సంతోషంగా ఉన్నా. మూడుపూటలా భోజనం పెడుతూ ఆరోగ్యం కూడా చూస్తున్నారు.

వృద్ధులకు సేవచేయడం అదృష్టం
రాయి మంగరాజు, నిర్వాహకుడు,
మదర్‌థెరిసా స్వచ్ఛంధ సంస్థ (ఆసరా)



వృద్ధులకు సేవలు చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. పేదలకు సేవ చేయాలని మదర్‌థెరిస్సా సేవా సంఘాన్ని స్థాపించాను. వృద్ధుల ఆశ్రమం పెట్టాలని సాయం కోసం నగరపాలక సంస్థ అధికారులను ఆశ్రయించాను. వారు పత్తేబాదలో ఒక గృహాన్ని కేటాయించి కొంత ఆర్థికసహాయం చేశారు. దాంతో ఆశ్రమం ప్రారంభించాను. ఇంకా దాతలు కూడా కొంతమంది సహాయం చేస్తున్నారు. ఇప్పటివరకు 42 మందికి ఆశ్రయం కల్పించాను. ఇంకా 10 మంది వరకు ఆశ్రయం కల్పిస్తాను. ఆశ్రయం పొందే వృద్ధులకు ఆధార్, రేషన్‌కార్డులు ఇప్పించడంతో పాటు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని అధికారులను కోరుతున్నా. మరుగుదొడ్లు రెండు ఉన్నాయి. ఇంకా నాలుగు అవసరమవుతాయి. మరుగుదొడ్లు కట్టించడానికి ప్రభుత్వాధికారులు, దాతలు సహాయం చేయాలి.



వ్యాపారులతో సమావేశం నిర్వహిస్తున్న వన్‌టౌన్ సీఐ అడపా నాగమురళి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ఏలూరుక్రైం, జనవరి 3 : షాపుల నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల షాపులకు పూర్తి రక్షణ ఉంటుందని ఏలూరు వన్‌టౌన్ సీఐ అడపా నాగమురళీ అన్నారు. జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో సీఐ నాగమురళీ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బంగారపు షాపుల వ్యాపారులతో పబ్లిక్ సెక్యూరిటీ యాక్టు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగమురళీ మాట్లాడుతూ రోజుకు వందమంది ఖాతాదారులు వచ్చే షాపుల యజమానులు కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పబ్లిక్ సెక్యూరిటీ యాక్టు కింద అన్ని రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపారులు మాట్లాడుతూ ఇప్పటికే 60 శాతం షాపులవారు కెమెరాలను ఏర్పాటు చేశారని, మిగిలిన వారు కూడా త్వరలోనే ఏర్పాటు చేసుకుంటామంటూ సీఐకు వివరించారు. సమావేశంలో జుయలర్స్ అండ్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు రామారావు, కార్యదర్శి కొనగళ్ళ రామారావు, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, కోశాధికారి మల్లికార్జునరావు, సభ్యులు పాల్గొన్నారు.

జన్మభూమి విధులకు విద్యార్థులు, టీచర్లను వినియోగించొద్దు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 3 : జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాలనే ప్రభుత్వ నిబంధనలను ఉపసంహరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఐ.రాజగోపాల్ డిమాండ్ చేశారు. కొన్నిచోట్ల హైస్కూల్ హెచ్‌ఎంలను నోడల్ అధికారులుగాను, మండలపరిషత్, మున్సిపల్ టీచర్లను అనధికారికంగా జన్మభూమి కార్యక్రమాల్లో అధికారులకు సహాయకారులుగా ఉండాలని ఒత్తిళ్ళు తెస్తున్నారని వివరించారు. జన్మభూమి జరిగే రోజుల్లో రాత్రి 9 గంటలకు నిర్వహించే వీడియో కాన్ఫరెన్సు పూర్తయ్యేవరకు టీచర్లను విధుల్లో ఉంచడం వల్ల ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఒత్తిళ్ళకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరో రెండునెలల్లో టెన్త్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు జన్మభూమి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని నిబంధనలు పెట్టడం వల్ల విలువైన సమయాన్ని కోల్పోతున్నారన్నారు. కేవలం ప్రభుత్వపాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మాత్రమే జన్మభూమి కార్యక్రమాలకు వినియోగిస్తుండడం వల్ల టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.



నృత్యప్రదర్శన చేస్తున్న మౌవ్య

అలరించిన నృత్య ప్రదర్శన

ఏలూరు కల్చరల్, జనవరి 3 : రామచంద్రరావుపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉదయం అర్చకులు కిళాంబి మారుతి శ్రీనివాస రామానుజాచార్యులు, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఏలూరుకు చెందిన కొత్తసాహితి అన్నమయ్య సంకీర్తన గానం ఆకట్టుకుంది. అనంతరం మౌవ్య నృత్య ప్రదర్శన కళాభిమానుల ప్రశంసలందుకుంది. ఏకధాటిగా అరగంట సేపు సాగిన నృత్యం కళాప్రియులను రంజింప చేసింది. ఆలయ ఛైర్మన్ శలా మాణిక్యాలరావు (రాజాబాబు), ధర్మకర్తలు, ఆలయ ఈవో కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై స్పీడ్ గన్‌తో వాహనాల తనిఖీ

ఏలూరుక్రైం, జనవరి 3 : జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎస్పీ ఎం.రవిప్రకాశ్ ఆదేశాలతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏలూరు ట్రాఫిక్ డిఎస్పీ పి.భాస్కరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ ఎం.రాంబాబు బుధవారం సాయంత్రం 16వ నెంబరు జాతీయ రహదారి సోమవరప్పాడు బ్రిడ్జి వద్ద స్పీడు గన్‌లతో వాహనాలను తనిఖీ చేశారు. 80 కిలోమీటర్ల వేగం దాటి వెళ్ళిన వాహనాలకు జరిమానాలు విధించారు. మొత్తం 21 వాహనదారులపై కేసులు నమోదు చేశారు. జరిమానాలు విధించారు.

జన్మభూమిలో పేదల సమస్యలకు పరిష్కారం

▸▸ ప్రత్యేకాధికారి జయలక్ష్మి

ఏలూరు రూరల్, జనవరి 3 : పేదల సమస్యలు జన్మభూమి సభల దృష్టికి తీసుకువస్తే పరిష్కారమవుతాయని జన్మభూమి ప్రత్యేకాధికారి, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి బి.జయలక్ష్మి అన్నారు. నగరంలో బుధవారం జరిగిన జన్మభూమి సభల్లో ఆమె మాట్లాడారు. జన్మభూమి సభలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అభినందనీయమన్నారు. ఎనిమిది లక్ష్యాలతో జన్మభూమి చేపట్టారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషి చేస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. ప్రజలకు మంచి పరిపాలన, అభివృద్ధి అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.



జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ప్రత్యేకాధికారి జయలక్ష్మి

చంద్రబాబు ముందుచూపున్న నేత అని, పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను బుధవారం 38, 39, 29, 34, 35, 2, 28 డివిజన్లలో నిర్వహించారు. 38వ డివిజన్‌లో కార్పొరేటర్ సరిది కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. వైసీపీ అవినీతి పార్టీ అని, ఆ పార్టీని నమ్మవద్దని హితవు పలికారు. సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ, అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు.

మేయర్ షేక్ నూర్జహాన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, నాయకులు కొమ్మా హుస్సేన్, ఆర్నేపల్లి తిరుపతి, నున్నా బ్రదర్స్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు జుంజు నిర్మలకుమారి, ఈడ్పుగంటి స్వరూపరాణి, రాయి విమలాదేవి, దాకారపు నాగేశ్వరరావు, నాయకులు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, దాసరి ఆంజనేయులు, పిటి నాగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

పూలే బాటలో ముందుకు సాగాలి

ఏలూరు టూటౌన్, జనవరి 3 : సావిత్రిభాయి పూలేను ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు పేర్కొన్నారు. మూల్‌నివాసి బహుజన టీచర్స్ సంఘ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. సూర్యారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం సంఘ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు ఎం.ఆనందరాజు, ప్రధాన కార్యదర్శి సాల్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, ఆర్.విజయ్‌కుమార్, కెఎల్ ప్రభాకర్, ఎం.సంతోష్ కుమార్, ఎం.అజయ్‌బాబు పాల్గొన్నారు.

దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఘనత దక్కించుకున్న సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలని బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ అన్నారు. వీహెచ్‌పీ కార్యాలయంలో పూలే జయంతి వేడుక బుధవారం నిర్వహించారు. శివ మాట్లాడుతూ బహుజన హక్కుల కోసం, మహిళా విద్యను పెంపొందించడానికి, మహిళల సమానత్వం కోసం పోరాడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఉపాధ్యక్షుడు ఎం.దుర్గారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌కృష్ణ, నగర ఉపాధ్యక్షుడు కంచెన రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గాది రాంబాబు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళితమోర్చ అధ్యక్షులు అర్జి సురేష్, శ్రీకృష్ణదేవరాయులు, మరకా రామకృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

రిజర్వేషన్ సాధన సమితి..

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక కార్యాలయంలో సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సమితి జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు మాట్లాడుతూ ఇంటినే పాఠశాల, గ్రంథాలయంగా మార్చి మహిళలకు విద్యాబోధన చేసి వారి అభ్యున్నతికి, సాధికారతకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషిచేశారని కొనియాడారు. బహుజన సంక్షేమ సంఘ వ్యవస్థాపకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి మాట్లాడుతూ పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా వితంతువుల వివాహాలను జరిపేవారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యు.గోపాలకృష్ణ, పి.రామకృష్ణ, ఎం.రాఘువ, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యాలయంలో

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతి వేడుక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ మాట్లాడుతూ పూలే బాటలో ఉపాధ్యాయులు బాలిక విద్య అభివృద్ధికి మరింత కృషిచేయాలన్నారు. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా స్టాఫ్‌రూమ్, టాయిలెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. బాలికలకు శానిటరీ నాప్‌కిన్‌లను పంపిణీ చేయాలన్నారు. వి.కనకదుర్గ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్న ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపిమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీ.నరసింహరావు, డి.లింగేశ్వరరావు, సుభాన్‌బేగం బీబీ, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల ధర్నా

ఏలూరు టూ టౌన్, జనవరి 3 : మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.సోమయ్య డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద బుధవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. సోమయ్య మాట్లాడుతూ గత 17 నెలల నుంచి కార్మికులకు రావాల్సిన ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ సిబ్బందికి జీతాలు పెంచుతూ జీవో విడుదల చేసి 17 నెలలు గడిచినా ఇంతవరకు నగరపాలక సంస్థ అధికారులు అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, దీంతో విధులు నిర్వహిస్తూ కార్మికులు పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మూడునెలల బకాయిలు చెల్లించకపోతో పారిశుధ్య పనులు నిలుపుదల చేసి ఆందోళన చేపడతామన్నారు. కమిషనర్ ఎ.మోహనరావుకు వినతిపత్రం సమర్పించారు. జె.వివేకవతి, సీహెచ్ మరియమ్మ, బండి భవాని, ఎన్.భాగ్యలక్ష్మి, ఎల్.అరుణ, బి.సీత, ఎ.లక్ష్మి, లీలావతి, ఎ.రాజమ్మ, ఎల్.కృష్ణారావు, ఎ.జాన్‌బాబు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అవకతవకలపై విచారణ

ఏలూరు కార్పొరేషన్, జనవరి 3 : మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డవలప్‌మెంట్ టౌన్ ప్లానింగ్ విభాగంలో బిల్డింగ్ తనిఖీ అధికారి కె.వి.కృష్ణారావు, ముగ్గురు ఉద్యోగుల అవకతవకలపై అధికారులు విచారణ చేపట్టారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, టౌన్‌ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ బి.బాలాజీని విచారణాధికారిగా నియమించారు. ఆరు సంవత్సరాల క్రితం ఏలూరు నగరపాలక సంస్థలో ఈ నలుగురు టౌన్‌ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడానికి యజమానులకు సహకరించారని ఆరోపణలున్నాయి. ఈ విషయమైన తప్పుడు నివేదికలను అధికారులకు పంపారనే ఆరోపణలు నేపథ్యంలో వీటిపై సమగ్ర విచారణ జరిపేందుకు అధికారిగా బాలాజీని ప్రభుత్వం నియమించింది.

కోడి పందాల నిర్వాహకుడి బైండోవర్

ఏలూరు క్రైం, జనవరి 3 : కోడి పందాలు నిర్వహిస్తాడనే సమాచారం అందడంతో ముందస్తుగా పోలీసులు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. ఏలూరురూరల్ మండలం శ్రీపర్రు గ్రామానికి చెందిన ముంగర సోమయ్య గతంలో కోడి పందాలు నిర్వహించేవాడు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ సమయం కావడంతో కోడి పందాలు నిర్వహిస్తాడేమోననే ముందస్తు సమాచారంతో అతనిని ఏలూరురూరల్ ఎస్ఐ కె.నాగేంద్రప్రసాద్ బుధవారం అరెస్టు చేశారు. అతనిపై బైండోవర్ కేసు నమోదు చేశారు.

మార్కెట్ ధరలు



రైతు బజారులో బుధవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమోటా	10-00
వంగ	20-00
బెండ	24-00
మిర్చి	24-00
కాకర	24-00
బీర	30-00
క్యాబేజి	16-00
క్యారెట్	46-00
దొండ	28-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	42-00
గోరుచిక్కుడు	24-00
దోస	14-00
ఆనప	10-00
పొట్లకాయ	10-00
అరటి	5-00
చిక్కుడు	30-00
చామదుంపలు	36-00
మునగ	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	32-00
బీట్‌రూట్	40-00
కీరదోస	28-00
ఫ్రెంచ్ బీన్స్	44-00
రైస్	32-00
కందిపప్పు	67-00
మినపప్పు	67-00
పెసరపప్పు	78-00
చింతపండు	170-00
ఆయిల్	67-00

5న సీపీఎం సమావేశం

ఏలూరు టూటౌన్, జనవరి 3 : సీపీఎం జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 5న తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి సీహెచ్ బాబూరావు తెలిపారు. 25వ మహాసభలు జిల్లాలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 10, 11, 12 తేదీల్లో భీమవరంలో సభలు జరుగుతాయన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ముఖ్య అతిధులుగా ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బీవీ రాఘవలు హాజరవుతారన్నారు. జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

సినిమాలు

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	హలో
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	మళ్లీ రావా
అంబికా స్క్రీన్ 1	రాజా ది గ్రేట్
అంబికా స్క్రీన్ 2	మజుందార్
అంబికా స్క్రీన్ 3	సప్తగిరి
మినీ సత్యనారాయణ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసిఎ
సాయి బాలాజీ	----
బాలాజీ	2 కంట్రీస్
క్రాంతి	ఒక్క క్షణం

సమాచారం..



ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	13
రాణి చిన్నయమ్మారావు సదనం	24
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	4
ఆండాళ్ సదనం	2
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	103
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	29	19
భీమవరం	30	19
తణుకు	31	20
తాడేపల్లిగూడెం	31	20
నరసాపురం	30	19
పాలకొల్లు	30	18
నిడదవోలు	30	20
కొవ్వూరు	30	18
జంగారెడ్డిగూడెం	31	20

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 30,550
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 28,650
వెండి (కేజీ)	: 39,880

ఆకివీడు చేపల మార్కెట్ ధరలు (కేజీ)

శీలావతి	105.00
పండుగప్ప	350.00
గడ్డిచేప	95.00
రూప్‌చంద్	88.00
బంగారుతీగ	95.00
వాలుగ	140.00
కొరమేను	330.00
పంగస	61.00

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	106.00
విత్ స్కిన్	154.00
స్కిన్ లెస్	175.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.85

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 72
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 63
వేపుడు శనగపప్పు	రూ. 75
పెసర పప్పు	రూ. 67



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు 30 ఎంట్రీలు

» పరిశీలనకు 100 మంది రిఫరీలు, కోచ్, టీమ్ మేనేజర్లు రాక » 14 నుంచి 18 వరకు రుస్తుంబాదలో

నరసాపురం, జనవరి 3 : గోగులమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నరసాపురంలోని రుస్తుంబాద కబడ్డీ స్టేడియంలో ఈ నెల 14 నుంచి 18 వరకు జరగనున్న జాతీయ స్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీలకు ఇప్పటి వరకు 30 ఎంట్రీలు వచ్చినట్టు పోటీల కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ చెప్పారు. బుధవారం కబడ్డీ అసోసియేషన్ నాయకులతో కలిసి రుస్తుంబాద స్టేడియంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పురుషుల, స్త్రీల విభాగాల్లో 15 చొప్పున ఎంట్రీలు వచ్చాయన్నారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలకు ఆలిండియా కబడ్డీ అసోసియేషన్ నుంచి ఇద్దరు, రాష్ట్ర అసోసియేషన్ నుంచి 20 రిఫరీలు వస్తున్నారన్నారు. మరో 70 మంది వరకు టీమ్ మేనేజర్లు, కోచ్‌లు వస్తారన్నారు. ఎంట్రీలు పంపిన జట్లల్లో ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, యూపీ, ముంబై, పూణె, సౌత్, ఈస్ట్రన్, వెస్ట్రన్ రైల్వేలు, ఈఎంఐ భోపాల్, ఢిల్లీ పోలీస్ జట్లు ఉన్నాయన్నారు.

సింథటిక్ మ్యాట్‌లపై పోటీలు..

పోటీలు సిల్వర్‌జూబ్లీకి చేరినందున ఈ ఏడాది సింథటిక్ కోర్టులపై పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే మ్యాట్‌లను రప్పించామన్నారు. ప్రైజ్ మనీని రూ.5 లక్షలుగా నిర్ణయించామన్నారు. మొదటి బహుమతి రూ.లక్ష, ద్వితీయ రూ.75 వేలు, తృతీయ రూ.50వేలు, నాల్గో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25వేల చొప్పున ప్రైజ్ మనీ ఇస్తామన్నారు. ఈ సారి పోటీలకు అంతర్జాతీయ క్రీడాకారులు గాయత్రి, గౌరి, ఆర్మీ క్రీడాకారులు మనోజ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి కూడా వస్తున్నట్టు ఆయన చెప్పారు. సమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.వి.ఆర్.దాసు, రాష్ట్ర అసోసియేషన్ సహాయ కార్యదర్శి రంగారావు, జిల్లా అసోసియేషన్ సభ్యులు శ్రీనువాసరావు, కమిటీ సభ్యులు కొప్పినీడి బాలాజీ, గంథం రవి, చినమిల్లి నాని, చాగంటి బాబీ, యాదంరెడ్డి మహేష్, గన్నాబత్తుల సత్యనారాయణ, వలవల బాబ్జి పాల్గొన్నారు.

నేటి నుంచి వంతుల వారీ విధానం

» అభివృద్ధి పనులకు టెండర్లు » నీటిపారుదల శాఖ ఎస్ఇ ఆర్ రఘునాథ్



కాలువ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న నీటిపారుదల శాఖ ఎస్ఈ ఆర్. రఘునాథ్

పాలకొల్లు టౌన్, జనవరి 3: గురువారం నుంచి వంతుల వారీ విధానం తప్పడం లేదని నీటిపారుదల శాఖ ఎస్ఈ ఆర్. రఘునాథ్ అన్నారు. బుధవారం స్థానిక నీటి పారుదల శాఖ కార్యాలయానికి విచ్చేసిన ఎస్ఈ రఘునాథ్ కాలువ ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెల్టాలోని 4.6 లక్షల ఎకరాల ఆయకట్టుకు 5 వేల నుంచి 7 వేల క్యూసెక్కుల నీరు అవసరం ఉంటుందని, దాళ్వా పంటకు కొంత తక్కువగా 4.6 వేల క్యూసెక్కుల నీరు విజ్జేశ్వరం నుంచి విడుదల అవుతుందన్నారు. ఈ ప్రాంతానికి వచ్చే నీటి లో 80 శాతం నీరు సీలేరు నుంచి తీసుకుం టుందేన్నారు. ప్రస్తుతం నీటి విడుదల 1500 క్యూ సెక్కులకు పడిపోవడంతో వంతుల వారీ విధానాన్ని అమలు చేయక తప్పడం లేదని, గురువారం నుంచి వంతులవారీ విధానాన్ని అమలు చేస్తామన్నారు. జిల్లాలో సాగునీరు పూర్తి స్థాయిలో అందని ప్రాంతాల్లో రైతులకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్‌లతోపాటు 150 మోటార్లు ఇచ్చామన్నారు. అదే విధంగా రూ. 44 కోట్లుతో జిల్లాలో కల్వర్టులు, సైడ్‌వాల్స్ వంటి 92 అభివృద్ధి పనులకు త్వరలో టెండరు పిలవ నున్నట్టు తెలిపారు.

ఆక్వా చెరువులకు నీరు తోడితే చర్యలు

జిల్లా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామాంజనేయరాజు (రామరాజు) మాట్లాడుతూ సం క్రాంతి నాటికి జిల్లాలో వరినాట్లు పూర్తి అవు తాయని, మార్చి 15 వరకు ఆక్వా చెరువులకు నీరు తోడరాదని, ఆ విధంగా తోడితే చర్యలు తీసుకు oటామన్నారు. మార్చి 31 నాటికి కాల్వలకు నీటి సరఫరా నిలిపివేస్తామని అనంతరం కాలువల ఆధునీకరణ పనులను చేపడతామన్నారు. దొంగ రావిపాలెం వద్ద ఎత్తిపోతల పథకం ద్వారా సాగు, త్రాగు నీటికి ఇబ్బ ంది లేకుండా వేసవిలో బ్యాంక్ కెనాల్ ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎస్ఈ రఘునాథ్ వెంట ఈఈ జీ శ్రీనివాస్, డీఈఈ చక్కా వెంకటనారా యణ, జేఈ పీ సత్యనారాయణ, పాలకొల్లు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఉంగరాల లక్ష్మీనారాయణ ఉన్నారు.

విమానం రాకపోకల సమాచారం



గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866 - 2846729

- హైదరాబాద్ : ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5.35, రాత్రి 9.55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1.20 (బుధవారం మినహా)
- విశాఖపట్నం : ఉదయం 10.55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3.35 (బుధవారం మాత్రమే)
- బెంగళూరు : ఉదయం 7.45, రాత్రి 8.00 (ప్రతి రోజు), మధ్యాహ్నం 2.00 (మంగళవారం మినహా)
- ఢిల్లీ : ఉదయం 9.05, సాయంత్రం 5.20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8.40 (ప్రతిరోజు)
- చెన్నై : ఉదయం 7.55 సాయంత్రం 5.20 (ప్రతి రోజు)
- తిరుపతి : ఉతయం 7.55 (బుధవారం మినహా)

మధురపూడి విమాన సమాచారం

● **జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బ యల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది. - విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● **స్పైస్‌జెట్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.

విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



అనుమానాస్పద స్థితిలో దివ్యాంగుడి మృతి

తాడేపల్లిగూడెంరూరల్, జనవరి 3 : అనుమానాస్పద స్థితిలో దివ్యాంగుడు మృతి చెందిన ఘటన తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదతాడేపల్లికి చెందిన దివ్యాంగుడైన చుక్కా సుబ్రహ్మణ్యం (35) తండ్రి గంగరాజు మేకల సంత వద్ద చిన్నహోటల్ పెట్టుకుని జీవిస్తున్నాడు. సుబ్రహ్మణ్యం తన మూడు చక్రాల బండికి మోటార్ ఇస్తారని రెండు నెలల క్రితం జైపూర్ వెళ్లాడు. అక్కడ నుంచి బుధవారం రాత్రి రైలులో తాడేపల్లిగూడెం చేరుకున్నాడు. తాను ఇంటికి వచ్చేస్తున్నట్టు చెల్లెలు విజయరాణికి ఫోన్ చేసి చెప్పాడు. అయితే తెల్లవారినా ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు కంగారుపడ్డారు. ఈ నేపథ్యంలో పెదతాడేపల్లి జాతీయ రహదారి సమీపంలో నల్లజర్ల రోడ్డులో మూడుచక్రాల వాహనం బోదెలో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ బాదం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు సుబ్రహ్మణ్యంగా గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. మూడుచక్రాల వాహనం అదుపుతప్పి బోదెలో పడడం వల్లే మృతి చెంది ఉండవచ్చన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వివరించారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి..

పెంటపాడు, డిసెంబరు 3 : రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని రాచర్ల సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లిగూడెం గొల్లగూడెం సెంటర్‌లో నివాసం ఉంటున్న గంగుల సాయి(28) తాపీపని చేస్తూ జీవిస్తున్నాడు. రాచర్లలో పనిచేస్తున్న తమ స్నేహితులను కలిసేందుకు గూడెం నుంచి మోటార్‌సైకిల్‌పై వస్తుండగా మోటార్‌సైకిల్ అదుపు తప్పి పడడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ కొప్పిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

కాల్వలో పడి ఇద్దరి యువకుల దుర్మరణం

- వరుసకు అన్నదమ్ములు
- శోకసంద్రంగా దర్శిపర్రు
- ప్రమాదవు కేసుగా నమోదు

పెంటపాడు, జనవరి 3 : మోటార్‌సైకిల్‌తో కాల్వలో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మండలంలోని దర్శిపర్రులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దర్శిపర్రుకు చెందిన గుండమోగుల సందీప్ (25), గుండుమోగుల అన్నవరం (పండు) (24) లు వరుసకు అన్నదమ్ములవుతారు. ఈనెల 1వ తేదీ సోమవారం గ్రామంలో జరిగిన పుంతలమ్మ ముసలమ్మ అమ్మవారి జాతరలో కలసి తిరిగారు. రాత్రి 10.30 గంటలకు మోటార్‌సైకిల్‌పై ఇద్దరూ పనినిమిత్తం రాచర్ల వైపు వెళ్లారు. అప్పటి నుంచి ఇద్దరి జాడ తెలియరాలేదు. రాత్రి తెల్లవార్లు అమ్మవారి ఊరేగింపు జరుగుతుండటంతో కుటుంబసభ్యులు ఇద్దరు యువకులు ఊరేగింపులో ఉన్నారని భావించారు. అయితే మంగళవారం ఇద్దరూ తమ ఇళ్లకు చేరకపోవడం, ఇద్దరి ఫోన్‌లు పనిచేయకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు తమ బంధువులకు, స్నేహితులకు ఫోన్‌లు చేశారు. అయినా ఇద్దరి జాడ కానరాలేదు. బుధవారం మధ్యాహ్నం దర్శిపర్రు సమీపంలో ఇద్దరి మృతదేహాలు పెంటపాడు మిడ్‌లెవిల్ కాల్వ వద్ద కనిపించాయి. వీరు ప్రయాణించిన మోటార్‌సైకిల్ రాచర్ల సమీపంలో మిడ్‌లెవిల్ కాల్వలో కనిపించింది. సమాచారాన్ని తెలుసుకున్న పెంటపాడు ఎస్ఐ సుబ్రహ్మణ్యం సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించామని, ప్రమాదపు కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన యువకులిద్దరికీ వివాహం కాలేదు.




సందీప్, అన్నవరం మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

మృతుల కుటుంబనేపథ్యం ఇది..

ప్రమాదంలో మృతి చెందిన సందీప్ తండ్రి శ్రీనివాస్, తల్లి వెంకటలక్ష్మి, ఇద్దరు సోదరిలు ఉన్నారు. కుటుంబంలో ఆఖరివాడైన సందీప్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రస్తుతం ఉన్నత చదువుల కోచింగ్ తీసుకుంటున్నట్టు బంధువులు తెలిపారు. తాపీపని చేసే తండ్రి శ్రీనివాస్ అనారోగ్యం కారణంగా ఇంటివద్దనే ఉంటున్నాడు. ఒక్కగానొక్క కుమారుడు మృత్యువాత పడటంతో కుటుంబసభ్యులు కన్నీమున్నీరవుతున్నారు. గుండుమోగుల అన్నవరం(పండు) తండ్రి వెంకటేశ్వరరావు, తల్లి, ఇద్దరు అన్నలు ఉన్నారు. తండ్రి వ్యవసాయం కాగా సోదరులిద్దరూ తాపీ పని చేస్తున్నారు. పండు కూడా తాపీ పనిచేసేవాడని బంధువులు తెలిపారు. కుటుంబంలో ఆఖరివాడైన పండును హఠాత్తుగా మృత్యువు కబలించి వేయడంతో కుటుంబసభ్యుల రోదనలు చూపరులను కలిచివేశాయి.

గ్రామంలో విషాదఛాయలు

ఎంతో భవిష్యత్ ఉన్న యువకులిద్దరూ ఇలా అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాల వద్ద తల్లిదండ్రులు, బంధువుల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. నూతన సంవత్సరం ప్రారంభంలో గ్రామానికి చెందిన ఇద్దరూ యువకులు హఠాత్తుగా మృత్యువాత పడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

భీమవరంలో వివాహిత ఆత్మహత్య

- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



కె.భవాని మృతదేహం

భీమవరంక్రైం, జనవరి 3 : భీమవరం చినపేటలో బుధవారం ఉదయం ఒక వివాహిత ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా అమలాపురంనకు చెందిన కె.దొరబాబు, భవానిలు (23) కొన్నాళ్ళ క్రితం భీమవరంలోని చినపేటలో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. వారు ప్రేమవివాహం చేసుకున్నట్టు సమాచారం. దొరబాబు ఎక్స్‌కవేటర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం దొరబాబు టిఫిన్ తీసుకురావడానికి బయటకు వెళ్ళాడు. వచ్చేసరికి ఇంటి తలుపులు మూసి ఉండటంతో తలుపులు కొట్టాడు. ఎంతసేపటికి భార్య తలుపులు తీయకపోవడంతో తలుపులు బలంగా గెంటి తీయగా లోపల ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని భవాని వేలాడుతూ కనిపించింది. అప్పటికే ఆమె మృతి చెందడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న సీఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ ఎస్.సత్యసాయి సంఘటనా స్థలానికి వెళ్ళి వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు సీఐ చెప్పారు.

తేలని జీఎస్టీ పంచాయితీ...

- జిల్లాలో రూ.20 కోట్లు భారం
- సొసైటీల నెత్తిన పిడుగు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయమే కీలకం

(తాడేపల్లిగూడెం - ఆంధ్రజ్యోతి)

దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న వస్తు సేవల పన్ను జిల్లాలో ఎరువుల వ్యాపారానికి శాపంగా మారింది. గతంలో ఉన్న నిల్వలపై పన్ను మినహాయింపు కోసం సొసైటీలు, మార్క్‌ఫెడ్‌తో పాటు వ్యాపారులు ఎదురు చూస్తున్నారు. లేదంటే కోట్లాది రూపాయలు భారాన్ని మోయాల్సి ఉంటుంది. ఈ విషయమై వాణిజ్య పన్నుల శాఖ చేతులెత్తేసింది. ప్రభుత్వస్థాయిలోనే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

వస్తుసేవల పన్ను (జీఎస్టీ) అమలులోకి రాకముందు నుంచే జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. అప్పట్లో ఎరువులపై వ్యాట్‌పన్ను అమలులో ఉండేది. కంపెనీలే 5శాతం వ్యాట్‌పన్ను రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించేవి. అటువంటిది జీఎస్టీ అమలులోకి వచ్చాక పాత నిల్వలపై చెల్లించిన వ్యాట్‌పన్ను తిరిగి ఇన్‌పుట్‌గా అమ్మకందారులకు జమచేయాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వస్థాయిలో ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. వ్యాపారులు ఉన్నతాధికారుల స్థాయిలోనే పావులు కదుపుతున్నారు. అయినా సరే ఇప్పటివరకు ఎటువంటి సానుకూల నిర్ణయం వెలువడలేదు. జీఎస్టీలోను 5శాతం పన్నును అమలు చేస్తున్నారు. అందులో 2.5శాతం కేంద్రానికి మరో 2.5శాతం పన్ను రాష్ట్రానికి జమకానుంది. గత నిల్వలపై 5శాతం పన్ను రాయితీ ఇవ్వాలి. ఎందుకంటే వ్యాట్‌రూపంలోనే కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాయి. దాంతో ఇప్పుడు కంపెనీలు తామేమీ చేయలేమంటూ చెత్తేలేత్తేస్తున్నాయి. ఆ భారం ఎరువులు నిల్వ ఉంచిన వ్యాపారులు, సొసైటీలు మార్క్‌ఫెడ్ భరించాల్సి వస్తోంది.

జిల్లాలో రూ.20కోట్ల భారం..

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.62కోట్లు వ్యాట్‌పన్ను రూపేణా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో గతంలోనే జమ అయ్యింది. ఇప్పుడు ఇన్‌పుట్ రూపంలో మినహాయింపు ఇవ్వకపోతే ఆ భారాన్ని వ్యాపారస్థులు సహకార సంఘాలు మార్క్‌ఫెడ్ మోయాల్సి ఉంటుంది. జిల్లాలోనే సుమారు రూ.20కోట్ల మేర నష్టపోవాల్సి వస్తోంది. దీనికోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుత జియస్టీలో రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన 2.5శాతం పన్నును గత నిల్వలపై మినహాయింపు ఇచ్చారు. అదే కేంద్ర ప్రభుత్వానికి చెల్లించే 2.5శాతం తప్పనిసరిగా చెల్లించాల్సి వస్తోంది. మరో వైపు వ్యాపారులు గతంలో చెల్లించిన వ్యాట్‌పన్ను మినహాయింపుపై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై ప్రభుత్వ వివరణ కోరుతూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయినా ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

కేంద్రం మినహాయించాల్సిందేనా..

వాస్తవానికి జీఎస్టీ కంటే ముందు అన్నిరాష్ట్రాల్లోను వ్యాట్ పన్ను లేదు. రాష్ట్ర ప్రభుత్వమే 5 శాతం వ్యాట్‌పన్నును అమలుచేసింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇటువంటి సమస్య తలెత్తలేదు. కేంద్రం కొత్తగా ఎరువులపై జీఎస్టీలో 5శాతం పన్ను విధించడంతో ఉత్తరాదిరాష్ట్రాల్లో పాత నిల్వలపైన పన్ను వేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 2.5శాతం వంతున జమ అవుతోంది. కానీ ఆంధ్రప్రదేశ్ విషయానికి వచ్చేసరికి వ్యాట్‌పన్ను ఎరువులపై 5 శాతం ఉండేది. కంపెనీలు స్థానిక వర్తకులకు, సొసైటీలకు, డీలర్లకు, మార్క్‌ఫెడ్‌కు ఎరువులను విక్రయించేటప్పుడే 5శాతం పన్ను చెల్లించాయి. అది రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో జమ అయిపోయింది. అప్పట్లో క్రయ,విక్రయాలకు సంబంధించి వ్యాట్‌పన్ను కంపెనీలు చెల్లించాయి. అయితే పాత నిల్వలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో మినహాయింపు ఇచ్చింది. ఇన్‌పుట్‌ను జమచేస్తున్నారు. కానీ ఎరువుల విషయానికి వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వం వంతుగా 2.5శాతం చెల్లించాల్సిందే అని స్పష్టం చేసింది. అయితే కంపెనీలు గతంలో విక్రయించిన అమ్మకానికి కూడా ఇప్పుడు కేంద్రానికి వ్యాపారులు 2.5శాతం చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రమే దీనిపై మినహాయింపు ఇవ్వాలన్న ధోరణితో ఉన్నట్టు అధికారుల నుంచి సమాధానం వస్తోంది. అందుకే నిల్వలపై పన్ను మినహాయింపులో తాత్సారం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సంక్షిప్తంగా...

మృతుడి గుర్తింపు

ఏలూరుక్రైం, జనవరి 3 : మద్యం మత్తులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఒక వ్యక్తిని బంధువులు గుర్తించారు. ఆకివీడునకు చెందిన బంకి నరసింహులు(44) గత నెల 20వ తేదీన ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేరాడు. అతిగా మద్యం తాగే అలవాటు ఉన్న నరసింహులు గత నెల 25వ తేదీన ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అతని కోసం బంధువులు వెతుకుతున్నారు. గత నెల 31వ తేదీ సాయంత్రం ఏలూరు కోడేలు వంతెన వద్ద పూటుగా మద్యం తాగి అక్కడే పడిపోయాడు. ఒకటవ తేదీ సాయంత్రానికి మృతి చెందాడు. ఈసమాచారం దిన పత్రికల్లో రావడంతో బంధువులు తెలుసుకుని బుధవారం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చి మృతదేహాన్ని గుర్తించారు. వన్‌టౌన్ పోలీసులు శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో పురుగుల మందు తాగిన వృద్ధుడి మృతి

ఏలూరుక్రైం, జనవరి 3 : మద్యం మత్తులో పురుగుమందు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన ఒక వృద్ధుడు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో బుధవారం సాయంత్రం మృతి చెందాడు. భీమడోలు మండలం అన్నేవారిగూడెం గ్రామానికి చెందిన కుంచే కృష్ణమూర్తి (60) అతిగా మద్యం తాగే అలవాటు ఉంది. ఈనెల 2వ తేదీ సాయంత్రం తాగిన మత్తులో ఇంటి వద్ద ఉన్న పురుగుమందు తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు. వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.

జేబు దొంగల చేతివాటం

ఏలూరుక్రైం, జనవరి 3 : ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుట్టినరోజు వేడుకల్లో జేబు దొంగలు తన హస్తకళను ప్రదర్శించారు. దీంతో పలువురు కార్యకర్తలు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు జేబుదొంగలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎమ్మెల్యే చింతమనేని జన్మదిన వేడుకలు బుధవారం ఉదయం దుగ్గిరాలలోని ఆయన నివాసం వద్ద జరగ్గా వేలాది మంది నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వచ్చారు. ఇదే అదనుగా జేబు దొంగలు కూడా చేతికి పనిచెప్పారు. ఏలూరురూరల్ మండలం పాలగూడెంకు చెందిన టీడీపీ కార్యకర్త వెంపా నాగరాజు జేబులో ఉన్న రూ.19,300లను జేబు దొంగలు అపహరించారు. ఈ విషయం అక్కడే ఉన్న త్రీటౌన్ ఎస్ఐ ఎ.పైడిబాబు దృష్టికి తీసుకెళ్ళారు. పోలీసులు వెంటనే నిఘా పెట్టి ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువెళ్ళి విచారిస్తున్నారు. ఆ తరువాత పలువురు బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదులు చేశారు.

సావిత్రి బాయి పూలే బాటలో నడవండి!

మహిళా ఉపాధ్యాయినులకు ఎమ్మెల్సీ ఆర్‌ఎస్సార్ పిలుపు

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

61 మంది మహిళా టీచర్లకు పురస్కారాలు



సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న మంత్రి జవహర్, ఎమ్మెల్యే సుజాత



గొల్లగూడెం ఎంపీపీ స్కూలు టీచర్ ఎంఎస్ లక్ష్మీకుమారిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ ఆర్‌ఎస్‌ఆర్, డీఈవో రేణుక

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 3 : మహిళాభ్యున్నతికి సావిత్రిబాయి పూలే ఎనలేని సేవచేశారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు అన్నారు. ఏలూరు జడ్పీ మీటింగ్‌హాలులో బుధవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వృక్షమిత్ర ఫౌండేషన్ సౌజ న్యంతో జిల్లాలో ఎంపిక చేసిన 61 మంది ఉపాధ్యాయినులకు సన్మానం చేసి మాట్లాడారు. బాలికా విద్య ద్వారా సామాజిక మార్పునకు ఆనాడు సావిత్రిబాయి పూలే శ్రమించారన్నారు.అదే విధంగా ప్రస్తుత సమాజంలో విందులు, విలాసాల పేరిట భారీగా జరుగుతున్న ఆహార వృధాను అరికట్టేందుకు సామాజిక ఉద్యమాన్ని మహిళా ఉపాధ్యా యులు చేపట్టాలని పిలుపునిచ్చారు.టీచర్లు ఆడంబరాలకు పోవద్దని సూచించారు. నాగరికత అభివృద్ధి చెందిన ప్రస్తుత రోజుల్లోను కట్నకానుకల దురాచారాన్ని టీచర్లు సైతం ప్రోత్సహిస్తుండడం విచారకరమన్నారు. డీఈవో సి.వి.రేణుక మాట్లాడుతూ విద్యతోనే లింగవివక్షత నివారణ సాధ్య మవుతుం దన్నారు. మహిళా విద్యకు మడమతిప్పని తొలి మహిళా టీచరు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సామాజిక సేవలందిం చేవారు పురస్కారాలకు ఏనాడూ దరఖాస్తు చేసుకోరని, ఇటువంటి వారిని వెతికి ఎంపిక చేసే సంప్రదాయానికి ఈ అవార్డుల నుంచే నాందిపలికామ న్నారు. అవార్డులకు ఎంపికైన టీచర్లకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను బహూకరించి, దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. తొలుత ఎమ్మెల్సీ, డిఇవో, ఎస్ఎస్ఏ పివోలను ఫౌండేషన్ ప్రతినిధులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో వృక్షమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పెంటపాడు మాజీ వైస్ చైర్మన్ పెండ్యాల గాయత్రి, వెంకటేశ్వరరావు, సర్వశిక్షాఅభియాన్ పీవో వి.బ్రహ్మానందరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు టిఎస్.బాబు,వెంకటరమణ, ఉపాధ్యాయ సంఘాల నాయ కులు పి.వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్, వెంకటేష్, రాధ, తదితరులు పాల్గొన్నారు.



డి.పుష్పలత ఆచంట | డి.విజయకుమారి ఏఆర్‌పేట, అత్తిలి | వి.వేదమణి గుండుగొలను | బి.వరలక్ష్మి భీమవరం | పి.కస్తూరిబాయి బేతపూడి, భీమవరం | కె.పి.వేదకుమారి బుట్టాయిగూడెం | నాగలక్ష్మి గౌరీపట్నం, చాగల్లు | ఆర్‌విఎల్ కుమారి రేచర్ల, చింతలపూడి | శారదాంబ పోతునూరు | పిఎకెవిఎల్ లక్ష్మీబాయి యర్నగూడెం

ఎ.లక్ష్మీదేవి ఏలూరు | ఎంఎం మాణిక్యరాణి విసిహెచ్‌గూడెం, గో14 పాలపురం | కె.నాగమణి తాడువాయి | ఎ.శ్రీలత, రామన్నపాలెం, జీలుగుమిల్లి | వి.విజయకుమారి తడికలపూడి | వి.రామసీత కలవపూడి | ఎన్.షిరీన్‌గ్రేస్‌కుమారి వేములూరు, కొవ్వూరు | ఏవి నళిని డిప్పకాయలపాడు | కె.పాతిమాఆగస్టీన్ మొగల్తూరు | జి.కనకదుర్గాంబ నల్లజర్ల

జి.మరియమ్మ సిహెచ్ మామిడిపల్లి, నరసాపురం | బి.శ్రీదేవి పెన్నాడ | కెజె పావని కూచింపూడి | ఐ.రామలక్ష్మి జెట్లపాలెం | కె.భూదేవి సిద్ధాంతం | ఎం.సత్యవతి శెట్టిబలిజపేట, పెనుమంట్ర | సిహెచ్‌విఎస్ కృష్ణవేణి బ్రాహ్మణ చెరువు | పిఎస్ కళ్యాణి సిహెచ్ గుర్వాయిగూడెం | సిహెచ్ పద్మావతి తాడేపల్లిగూడెం | ఎస్.జయప్రద తేతలి

షేక్ మస్తాన్‌బీబీ ఉండ్రాజవరం | బి.కృష్ణవేణి గోపీనాథ పట్నం, ఉంగుటూరు | కె.రాజేశ్వరి ఆకివీడు | జి.దివ్యవాణి మట్లపాలెం ఆదిఆంధ్ర, యలమంచిలి | బి.శ్రీదేవి పోణంగి | కెపివి సుందరి జె.కొమ్మర | ఎం.వెంకటదుర్గారాణి మగళ్ళపాలెం, ఇరగవరం | పి.సుగుణకుమారి కొణిజర్ల | ఎస్.శిరీష గోకవరం, నిడదవోలు | ఆర్‌ఎన్‌టి లక్ష్మీ భువనపల్లి

పి.శైలజ లంకలకోడేరు, పాలకొల్లు | ఎం.రాధ కలపర్రు | కె.లక్ష్మీ ఉప్పేరు, కుక్కునూరు | జి.దుర్గాభవాని పోలవరం | వై.మణికుమారి వేగేశ్వరపురం | రాజ్యలక్ష్మి ఉండి | కెవి పద్మావతి వీరవాసరం | ఎస్.తులసిదేవి కానూరు పెరవలి | జి.పద్మావతి పెదపాడు | ఎస్.మణెమ్మ వల్లూరిపల్లి, పెంటపాడు

ఎం.వెంకమ్మ పరిమెళ్ళ | ఎస్‌పి జ్యోతి కృష్ణాయ పాలెం, తాడేపల్లిగూడెం | ఎస్.కృపామణి పెంటపాడు | జి.సుచరిత దర్భిపర్రు | ఎస్.జోస్పిన్ ప్రభావతి వెంకటాపురం, ఏలూరురూరల్ | పి.అనురాధ కాకరమిల్లి, నిడమర్రు | సత్యవతి శనివారపుపేట, ఏలూరు

నాయకులకు.. ఎన్నికలలో..



నేను కొడితే సిక్స్ : బ్యాటింగ్ చేస్తున్న తాడేపల్లిగూడెం మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్



ఆటాడేస్తా : వాలీబాల్ ఆడుతున్న ఎక్సయిజ్ మంత్రి జవహర్

నిమిషం ఖాళీ ఉండదు.. క్షణం తీరిక ఉండదు.. ఎప్పుడూ చుట్టూ జనం.. వాళ్ళు పడుకుంటే లేచే వరకూ వేచి ఉంటారు.. బయటకు వస్తే వెళ్లే వరకూ వెంటే ఉంటారు.. ఇదీ మన నాయకుల జీవన చిత్రం.. మరి అటువంటి నాయకులకు అవకాశం వస్తే ఏం చేస్తారు.. ఆటాడేస్తారు.. ఈ చిత్రాలే అందుకు నిదర్శనం.. జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా నాయకులంతా జనంలో తిరుగుతున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వారితో మమేకమవుతున్నారు. దీనిలో భాగంగానే బుధవారం ఎక్సయిజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్.. మాజీ మంత్రి పీతల సుజాతతో కలిసి కామవరపుకోట మండలంలో పర్యటించారు.. ఇద్దరూ కాసేపు వాలీబాల్ ఆడారు.. అందరినీ ఆశ్చర్యంలో ముంచారు.. ఇక జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తాడేపల్లిగూడెంలో పర్యటించారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో క్రికెట్ ఆడారు.. ఇద్దరూ కాసేపు బౌలింగ్.. కాసేపు బ్యాటింగ్ చేశారు.. చుట్టూ చేరిన జనం ఆటవిడుపును తిలకించి.. నాయకులకు ఎన్నికలలో అంటూ ఆనందం వ్యక్తం చేశారు..




నాకూ వచ్చు అన్నా : వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే పీతల సుజాత



నా బాల్‌కు వికెట్ పడాల్సిందే : జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు

కనులు లేవని.. కలత పడవలదు!

దేవుడా
ఏం పాపం చేశాం...
మాకు అందరిలాగే
జన్మనిచ్చావు.. మాకెందుకీ శిక్ష!
మా బతుకులు చీకట్లో
ఇలా చితికిపోవాల్సిందేనా..
మా బతుకుల్లో చిరుదీపాలు వెలిగే
రోజులేదా.. రాదా!!
నువ్వే చెప్పు.. ఇదీ చాలా మంది అంధుల బాధ.. ఆ బాధలో అర్థముంది.. ఆ ఆవేదనలో వాస్తవం ఉంది.. అయితే చాలా మంది అంధులు ఆ చీకటిని జయిస్తున్నారు.. కనులు లేవని కలత పడేకంటే.. జీవన పాఠాలు నేర్చుకుని ముందడుగు వేస్తున్నారు. తమ తోటి వారికి ఆదర్శనం నిలుస్తున్నారు... నేడు లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని అంధుల జీవన విధానంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..



చీకటిని జయిస్తున్న అంధులు

బ్రెయిలీ లిపితో వెలుగు పాఠాలు

నేడు అంధుల దేవుడు బ్రెయిలీ జయంతి

భీమవరం : లూయిస్‌బ్రెయిలీ.. ఈ పేరుకు ఒక ప్రత్యేకత వుంది. నేత్రాలు లేని అంధులకు ఎలా రాయాలో అక్షరాలు నేర్పించారు లూయిస్ బ్రెయిలీ. అందుకే ఆయన చరిత్రలో నిలిచిపోయారు. అంధుల కోసం రూపొందించిన భాషా లిపి కూడా ఆయన పేరుతో కొనసాగుతోంది. ప్యారిస్ దగ్గరలో క్రూవే గ్రామంలో బ్రెయిలీ 1809 జనవరి 6న జన్మించారు. తల్లి మోనిక్, తండ్రి సైమన్ రెనె. 4వ ఏట ప్రమాదవశాత్తు బ్రెయిలీ చూపు కోల్పోయాడు. అప్పట్లో వాలెంటైన్ హవ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు వెళ్లి చదువుకునేవాడు. అయితే అప్పటికే అతనిలో ఉన్న అసాధారణ ప్రతిభ బయటపడడంతో 17 ఏళ్ళ వయస్సులోనే అతను అదే పాఠశాల అధ్యాపకుడిగా నియమితులయ్యారు. లైన్ టైపు పద్ధతిని ఆకళింపు చేసుకోవడంతో రాయడంలోను, చదవడంలోను నైపుణ్యం సంపాదించగలిగారు. అయితే పగలు విద్యార్థులకు బోధిస్తూ వారి కోసం ఏదైనా కొత్త లిపిని తయారు చేయాలని లూయి ప్రయత్నించారు. అంధులు రాత్రి సమయాల్లో కూడా తేలిగ్గా చదవగలిగి, రాయగలిగే లిపిని తయారు చేశారు. అక్షరాలు నున్నగా కాకుండా చుక్కచుక్కలుగా ఉండాలని భావించారు. ఒక గీతగా కాకుండా చుక్కలు చుక్కలుగా ఉంటే చదవడం తేలికగా ఉంటుందని భావించారు. 1821లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేశారు. దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించారు. ఈ నిరంతర శ్రమ వల్ల 1851లో క్షయ వ్యాధికి గురై 1852లో జనవరి 6న మరణించారు. బ్రెయిలీ శిష్యులు గురువు రూపొందించిన లిపికి గుర్తింపు తేవడానికి కృషి చేశారు. ఈ రోజుల్లో అంధులు పుస్తకాలు చదవగలుగుతున్నారంటే బ్రెయిలీ రూపొందించిన లిపే కారణం.



భీమవరంలో అంధుల పాఠశాలలో ప్రతిభావంతులైన అంధ విద్యార్థులు

జిల్లాలో 1500 మంది అంధ విద్యార్థులు

అంధ విద్యార్థులకు జిల్లాలో కొన్ని విద్యాసంస్థలు సహకారం అందిస్తున్నాయి. సుమారు 1500 మందికి పైగా అంధులు ఉన్నట్టు ఇటీవల సర్వేలో తేలింది. వీరి కోసం ప్రైవేట్ రంగంలో అయితే భీమవరంలో విజువల్లీ ఛాలెంజ్డ్ స్కూల్ పేరుతో పదేళ్ళగా ప్రముఖ నేత్రవైద్యుడు డాక్టర్ రమణరాజు పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ చదువుకున్న అనేకమంది అంధులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు కూడా పొందుతున్నారు. బ్రెయిలీ లిపి ద్వారా విద్యాబోధనతో డాక్టర్ రమణరాజు అంధుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

చీకట్లోనే.. వెలుగు పాఠాలు

అంధత్వాన్ని జయించిన పోతురాజు

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : పుట్టుకతోనే అంధత్వం..చదువుకునే అవకాశాలు అంతంత మాత్రమే.. అయినప్పటికీ తనకున్న అంగత్వాన్ని జయించాడు.. అంధత్వ లిపి(బ్రెయిలీ) భాష వైపునకు నడిచాడు.. చదువు నేర్చుకున్న పాఠశాలలోనే నేడు ఉపాధ్యాయుడిగా ఎదిగారు. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మల్లాబత్తుల రాములు, సీతమ్మలకు ఇద్దరు మగవాళ్ళు, ఒక అమ్మాయి. ఇద్దరు అబ్బాయిలు అంధత్వంతోనే జన్మించారు. దీంతో తల్లిదండ్రులు కుంగిపోయారు. పోతురాజును శ్రీనివాసపురం పాఠశాలలో జాయిన్ చేశారు. ఒకటి నుంచి ఆరవ తరగతి వరకు అక్కడే విద్యనభ్యసించాడు. 7 నుంచి 10 వరకు హైదరాబాద్ అంధత్వ పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్ న్యూ గవుట్ జూనియర్ కళాశాలలో నైజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేశాడు. బిఈడీ నల్గొండలో చదివాడు. 2001వ సంవత్సరంలో డీఎస్సీ రాసి ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. పోలవరం, మైసన్నగూడెం, శ్రీనివాసపురంలలో ఉపాధ్యాయుడుగా పనిచేశారు. ప్రస్తుతం స్వగ్రామంలోనే ఉన్న ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడికి పనిచేస్తున్నారు. తన సోదరుడు రాంబాబు కూడా భీమవరం మునిసిపల్ కార్యాలయంలో ఆఫీసర్ సబార్డినేట్‌గా పనిచేస్తున్నాడని గర్వంగా చెప్పుకొచ్చారు.





శ్రీనివాసపురం ఎంపీపీ పాఠశాలలో విద్యాభోధన చేస్తున్న అంధత్వ ఉపాద్యాయులు పోతురాజు



లిపి పుస్తకంతో విద్యాభోధన చేస్తున్న పోతురాజు

మీ చిన్నారి చూపు బాగుండాలనుకుంటున్నారా!!



ఏలూరు క్రైం, జనవరి 3 : వయసు నాలుగేళ్ళు.. ప్లస్ 9 కళ్ళద్దాలు.. ముఖం చూస్తే చాలా అందంగా ఉంటుంది.. ఆ ముఖానికి దిష్టి చుక్కలా బండగా ఉండే కళ్ళజోడు. చాలా మంది చిన్నారుల తల్లిదండ్రులను వేధిస్తున్న సమస్య ఇది.. ఏంటిరా ఇలా అయి పోయిందనే ఆలోచన.ఆ సమస్య రావడానికి కారణం ఆ తల్లిదండ్రులే. ఎందుకంటే వారి నిర్లక్ష్యమే పిల్లల పాలిట శాపంగా మారుతోంది. చిన్నవయసు లోనే కళ్ళజోడు పడేలా చేస్తోంది. తల్లిదండ్రులు కాస్త జాగ్రత్త పడితే ఆ సమస్యే ఉండదు. ఇంతకీ కళ్ళ పరిరక్షణకు ఏం చేయాలి.. ఏం చేయకూడదనేది మీ కోసం. విటమిన్-ఎ లోపం వల్ల కంటి చూపు తగ్గిపోతుంది. కంటి చూపు తగ్గకుండా ఉండాలంటే విటమిన్-ఎ కలిగిన ఆకుకూరలు, చేపలు, సీ ఫుడ్స్(సముద్రంలో లభించే మాంసాహారం) ఎక్కువగా తీసుకోవాలి. వీలైనంత వరకు ఎక్కువగా ఆకు కూరలు, పండ్లను తీసుకోవాలి. చిన్న పిల్లల్లో ఈ మధ్యకాలంలో కంటి చూపులో దోషం వస్తుంది. సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్‌లు వినియోగించడం వల్ల వీరి చూపు మంద గిస్తుంది. గ్రౌండ్‌లో ఆడాల్సిన గేమ్స్‌ను మానివేసి కేవలం టాబ్‌లు, మొబైల్స్‌లోనే గేమ్స్ ఆడుతున్నారు.దీని వల్ల కంటి చూపుతో పాటు మెదడు కూడా మంద గిస్తుంది. బుద్ధిమాంద్యం వస్తుంది.పిల్లలను మొబైల్స్, టాబ్‌లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల్లో ఎక్కువ సమయం గేమ్స్ ఆడడంగాని, ఏమైనా చూడడం గాని చేయనివ్వకూడదు. దీని వల్ల వారి కంటి చూపు సన్నగిల్లే ప్రమాదం ఉంది. పుస్తకాలు చదివేటప్పుడు ఎక్కువ వెలుతురులోనే చదవాలి. చదివేటప్పుడు మన నీడ పుస్తకంపై పడకూడదు. టీవీ చూసేటప్పుడు, పుస్తకాలు చదివేటప్పుడు బాగా దగ్గరగా పిల్లలు చూస్తుంటే వారి కంటి చూపులో దోషం ఉందని గుర్తించాలి. వెంటనే వైద్యులను సంప్రదించాలి. మెల్లకన్ను ఉందంటే వారి కంటి చూపులో దోషం ఉందని గుర్తుంచుకోవాలి. వైద్యులను సంప్రదిస్తే 90 శాతం పూర్తి స్థాయి వైద్యం చేయవచ్చు.

- డాక్టర్ ఎ.ఎస్.రామ్, కంటి శస్త్ర చికిత్సల ప్రధాన వైద్య నిపుణుడు, జిల్లా ఆసుపత్రి ఏలూరు

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుథియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(చత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. **లైబిరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్‌ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్‌ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారద నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినప్పుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

ఏలూరురూరల్, జనవరి 3 : గ్రామంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యమని సర్పంచ్ దుడ్డు నాగేశ్వర రావు అన్నారు. ఏపూరు బీసీ కాలనీలో రూ.30 లక్షలతో నిర్మించనున్న డ్రెయినేజి, రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు సంబంధించి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు జాస్తి బసవరావు, కూరపాటి రవిప్రకాశ్, ఎంపీటీసీ దొడ్డి సుబ్రహ్మణ్యం, కాలనీవాసులు పాల్గొన్నారు.

స్త్రీల అభ్యున్నతికి పూలే కృషి మరువలేనిది

ఏలూరురూరల్, జనవరి 3 : స్త్రీల అభ్యున్నతికి, విద్యావ్యాప్తికి కృషి చేసిన సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివని వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వైపీసీ, బీసీ విభాగం కన్వీనర్ కిలాడి దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొద్దాని మాట్లాడుతూ సామాజిక అవమానాలు భరించి స్త్రీ విద్యా వ్యాప్తికి, స్త్రీ జాతి విముక్తి కోసం జీవితాన్ని ధారపోసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి అని కొనియాడారు. ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి సేవలను కొనియాడారు. సత్య సోదక్ సమాజాన్ని స్థాపించి మహిళలు ప్రథమ శ్రేణి పౌరులుగా జీవించాలని ఆశించినట్లు తెలిపారు. మంచెం మైబాబు, సిరిపల్లి ప్రసాద్, మున్నుల జాన్‌గురునాథ్, సుధీర్‌బాబు, బాలిన ధనలక్ష్మి, బాలా త్రిపుర సుందరి, నెరుసు చిరంజీవి, పైడి భీమేశ్వరరావు, బోడా కిరణ్, మహ్మద్ కైజర్, మోటమర్రి సదానందకుమార్, డి.రాము మోషే ఆంజనేయులు పాల్గొన్నారు.



పూలే దంపతుల విగ్రహానికి అంజలి ఘటిస్తున్న బహుజన ప్రజానీకం సంఘం

బహుజన ప్రజానీక సంఘం..

సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని బహుజన ప్రజానీక సంఘం అధ్యక్షురాలు ఘంటసాల వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. జడ్పీ సెంటర్‌లో పూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చట్ట సభల్లో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తే మహిళా సాధికారిత సాధ్యమవుతుందన్నారు. మహిళలు పూర్తి స్థాయిలో అక్షరాస్యత సాధిస్తేనే దేశం అన్ని రంగాల్లో అభివద్ధి సాధ్యపడుతుందన్నారు. ఆమె జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంఘం ఉపాధ్యక్షురాలు మొతిక రాఘవ, బి.కనక దుర్గ, సభ్యులు ఎం.అజయ్‌బాబు, స్వాతి పుష్ప, అనురాజు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నేడు కోరాడ వర్ధంతి

ఏలూరు రూరల్, జనవరి 3 : ప్రపంచ ప్రఖ్యాత కూచిపూడి నాట్య గురువు కోరాడ నరసింహరావు వర్ధంతి సందర్భంగా గురువారం వైఎంహెచ్ఎ హాలులో సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్టు ట్రస్టు బోర్డు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్‌లునాని, కె.వి.సత్యనారాయణ తెలిపారు. నాగమణి బుద్ధదేవ్ మోహిని బస్మాసుర(కూచిపూడి యక్షగానం), ముంబైకి చెందిన రాధామోహన్ తరంగ నృత్యం, నాట్యాచార్య డి.హేమసుందర్ శివతాండవం, పాల్వంచకు చెందిన చిన్నారి భవ్యశ్రీచే రామదాసు కీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అళగిరి బుద్ధదేవ్‌కు, నాట్యాచార్య డాక్టర్ శాంతి మోహన్‌కు ఘన సత్కారం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.

రేపు 'మాలిని' నృత్యరూపకం

ఏలూరు రూరల్, జనవరి 3 : వైఎంహెచ్ఎ ఆధ్వర్యంలో శుక్రవారం వైఎంహెచ్ఎ ప్రాంగణంలో కెనడాకు చెందిన ఎన్ఆర్ఐ ప్రఖ్యాత కూచిపూడి కళాకారులు డాక్టర్ వేదాంతం వెంకటచలపతి, బూరాడ గోమతి సంయుక్త ఆధ్వర్యంలో మాలిని కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు వైఎంహెచ్ఎ ట్రస్టు బోర్డు సభ్యులు తెలపారు. అధిక సంఖ్యలో కళాభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

11న ముగ్గుల పోటీ

వైఎంహెచ్ఎ ఆధ్వర్యంలో 11న మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినట్టు వైఎంహెచ్ఎ ట్రస్టు బోర్డు సభ్యులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, రెండు కన్సొలేషన్ బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో మీరు చూస్తున్న సమస్యలను మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఏలూరు సిటీ : 9985401668
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11557

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22203

స్వామివారి దివ్య మనోహర దర్శనం



విశేష అలంకారంలో గోదాదేవి
పరశురామ అవతారంలో స్వామివారు

ఏలూరు రూరల్, జనవరి 3 : నగరంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి తెల్లవారుజాము నుంచి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తున్నారు. బుధవారం వేకువజామున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను, గోదాదేవిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విశేషంగా అలంకరించి కన్నుల పండువగా ఉత్సవాలు చేస్తున్నారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా అగ్రహారంలోని జనార్ధన స్వామి ఆలయంలో స్వామివారు పరశురామ అవతారంలో అలంకరించారు. ఈ అలంకారంలో దివ్య మనోహరంగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని శనివారపుపేట, చెన్నకేశవస్వామి ఆలయంలో అమ్మవారినికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ, ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతీరోజూ వేకువజాము నుంచే ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు విష్ణు సహస్రనామాలు, లలితా సహస్రనామాలు, గోవింద నామం పారాయణం చేశారు.



శనివారపుపేట జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బడేటి బుజ్జి

పేదల జీవితాల్లో వెలుగులే ప్రభుత్వ లక్ష్యం

▸▸ ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏలూరురూరల్, జనవరి 3 : పేదల జీవితాల్లో వెలుగులు నింపి వారి సంక్షేమం కోసం బాటలు వేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బడేటి బుజ్జి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని శనివారపుపేట, సత్రంపాడు పంచాయతీల్లో బుధవారం సాయంత్రం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శనివారపుపేట తివాచీ సెంటర్‌లో జరిగిన జన్మభూమి సభలో పాల్గొన్నారు. ఇన్‌చార్జి సర్పంచ్ సూరత్తు నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించి జన్మభూమి-మా ఊరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏలూరు నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలకు ఎంత చేసినా రుణం తీరదని, ఎన్నడూలేని అభివృద్ధి నాలుగేళ్ళల్లోనే చేసి చూపించామన్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు గ్రామ మహిళలకు డ్వాక్రా రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇస్తున్నామన్నారు. గ్రామస్తులు ఏమి కోరినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలోఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీకి పట్టంకట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ పార్టీని, జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలోలేరన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ రాష్ట్రంలో క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. అనంతరం ఆడబిడ్డలకు సామూహికంగా శీమంతాలు చేశారు. అలాగే శనివారపుపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన పైకా భవనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరు హైమావతి, జడ్పీటిసి మట్టా రాజేశ్వరి, కూరపాటి లూర్దమ్మ, వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎంపిటిసిలు ఆళ్ళ మోహన్‌రావు, సోమిశెట్టి రామ్మోహన్‌రావు, కె.శారమ్మ, వార్డు సభ్యులు, నాయకులు మట్టా సుబ్బారావు, మోరు సుబ్బారావు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

అగ్రహారంలో ఉచిత వైద్య శిబిరం

ఏలూరు రూరల్, జనవరి 3 : చామర్తి కృష్ణారావు సహకారంతో బుధవారం అగ్రహారంలోని సీతారామభర్తియా కళ్యాణ మండపం వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు సుమారు 400 మందికి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించి నేత్ర పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. 26 వేల మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. రాజమహేంద్రవరం పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల బృందం అత్యాధునిక పరికరాలపై నేత్ర పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో చామర్తి దిలీప్, మానేపల్లి రామారావు పర్యవేక్షించారు.

మందుబాబుకు రెండు రోజుల జైలు

ఏలూరుక్రైం, జనవరి 3 : మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష పడింది. ఏలూరుకు చెందిన గాది నారాయణ గత నెల 31న అర్ధరాత్రి మద్యం తాగి వాహనం నడుపుతున్నాడు. ఎస్పీ ఎం.రవిప్రకాశ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ పి.భాస్కరరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. తనిఖీల్లో గాది నారాయణ చిక్కాడు. పోలీసులు అతడిని బ్రీత్‌ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం తాగినట్టుగా గుర్తించారు. బుధవారం ఏలూరులోని స్పెషల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ (ఎక్సైజ్ కోర్టు) మెజిస్ట్రేట్ డీఎస్.ప్రతాప్ ముందు హాజరుపర్చారు. గాది నారాయణపై నేరం రుజువుకావడంతో రెండు రోజులు జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. దీంతో జిల్లా జైలుకు తరలించారు.


తాడేపల్లిగూడెం జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి పైడికొండల మాణిక్యాలరావు


కామవరపుకోట మండలం ఆడమిల్లిలో మంత్రి జవహర్ జన్మభూమి ప్రతిజ్ఞ

రేషన్, ఇళ్ల మోత

- జన్మభూమిలో వీటికే దరఖాస్తులు
- అక్కడక్కడ ఆటంకాలు
- రాష్ట్రంలోనే పశ్చిమ టాప్
- మండలాల్లో దెందులూరు ప్రథమం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

రేషన్ కార్డులు, పక్కా ఇళ్లు, సిమెంటు రోడ్లు, పింఛన్లు, రెండు రోజులుగా జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అందుతున్న దరఖాస్తులు ఇవే. దాదాపు అన్ని గ్రామసభల్లో అత్యధిక ప్రాధాన్యం వీటికే లభించింది. చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పక్కా ఇళ్లు మంజూరు చేయాలంటూ అధిక మొత్తంలో విజ్ఞాపనలు అందాయి. ఊహించినట్టుగానే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో గ్రామసభలన్నీ జనంతో కళకళలాడుతున్నాయి. అధికారులు చెప్పింది శ్రద్ధగా విని తరువాత గ్రామసభలో సమస్యలు ఏకరువు పెడుతున్నారు. ఒకటికి రెండుసార్లు ఆచితూచి మరీ కొన్నింటిపై డిమాండ్ స్వరం పెంచారు. ఇటీవల ఎమ్మెల్యేలు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించిన నేపథ్యంలో అప్పట్లోనే స్వయంగా ఫిర్యాదులు, విజ్ఞాపనలు అందించారు. ఈ కారణంగా జన్మభూమి గ్రామసభలపై ఒత్తిడి తగ్గిందని అధికారులు అంచనాకు వచ్చారు. తాజాగా జన్మభూమి కార్యక్రమం జరుగుతున్న తీరును అంచనా వేశారు. రాష్ట్ర మంత్రులు పితాని సత్యనారాయణ, జవహర్, పైడికొండల మాణిక్యాలరావు, జిల్లా పరిషత్ చైర్మన్ బాపిరాజుతో సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గ్రామసభల్లో విరామం లేకుండా పాల్గొంటున్నారు. గ్రామసభలకు హాజరయ్యే వారికి నేరుగా సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. పార్టీ రహితంగానే సంక్షేమం, అభివృద్ధి మీ చెంతకే అంటూ చేస్తున్న ప్రకటన అందరినీ ఆకట్టుకుంటుంది. ఇప్పటిదాకా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా గ్రామసభల్లో వివరించడం ద్వారా మంత్రులు అనుకున్న లక్ష్యాల కంటే మించి ముందున్నారు.


ఆచంట మండలం పెదమల్లం గ్రామసభలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి పితాని

కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామసభలో అపశృతి చోటు చేసుకుంది. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారు ఒకరు గుండెపోటుతో మరణించారు. బుట్టాయిగూడెం మండలం రెడ్డిగణపవరంలో గ్రామసభను గిరిజనులు అడ్డుకున్నారు. మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామంలో ఎమ్మెల్యే మాధవనాయుడును కొంతసేపు రైతులు నిలువరించారు.

మన జిల్లానే బెస్ట్

జన్మభూమి నిర్వహణలో జిల్లా రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచింది. గ్రామసభలకు వస్తున్న జనం, నిర్వహిస్తున్న తీరు, మిగతా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రేటింగ్ నిర్వహించింది. దీని ప్రకారం జిల్లా ఏకంగా మిగతా జిల్లాల కంటే అధిక రేటింగ్ సాధించింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ బుధవారం వెల్లడించారు. జిల్లాలో జరుగుతున్న జన్మభూమిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంచుకున్న జన్మభూమిని అన్ని విధాలా సక్సెస్ చేయడానికి అందరూ భాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు. మండలాల వారీగా రేటింగ్ నిర్వహించినప్పుడు దెందులూరు రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని ఆక్రమించిందని కలెక్టర్ ప్రకటించారు. ఏ రోజుకారోజు గ్రామసభల సమాచారాన్ని పొందుపర్చాలని, సాంకేతిక లోపాలుఉన్నప్పటికి అధిగమించి డేటా అప్‌లోడ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు.

కొన్నిప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల్లో కళ్ళ పరీక్షలకు సరైన సేవలు అందడంలేదని గుర్తించామని చెప్పారు. ఈనెల 7న ఆదివారం ఉదయం ప్రతీ గ్రామంలో 5కె రన్ నిర్వహించాలని సూచించారు. ఇప్పటిదాకా జిల్లాలో 216 గ్రామాల్లో, తొమ్మిది మునిసిపాలిటీల్లో, 69 వార్డుల్లో గ్రామసభలు సజావుగా జరిగాయన్నారు.

సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగుల ఉద్యమం

- పెన్షన్ సాధన సమితి ఏర్పాటు
- ఉద్యమ బాట ప్రకటించిన నేతలు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 3 :
కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చేందుకు ఉద్యోగుల సాధన సమితి ఏర్పాటైంది. ఏలూరు ఎన్‌జీవో హోమ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమితి జిల్లా కన్వీనర్, ఏపీఎన్‌జీవోల సంఘ జిల్లా అధ్యక్షుడు ఆర్‌ఎస్ హరనాథ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుదారులను ప్రోత్సహించి ఉద్యోగుల పెన్షన్ డబ్బును షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టేందుకు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీమ్‌ను 2004లో అమలులోకి తెచ్చిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రతిపక్షాలైన టీడీపీ, బీజేపీ కూడా దీనికి మద్దతు పలికాయన్నారు. 30-35 సంవత్సరాలపాటు ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగిన ఉద్యోగులు భరోసా కోల్పోయారన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రవేశపెట్టే పథకాలను సక్రమంగా అమలు చేసేది ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇది కేంద్రప్రభుత్వ నిర్ణయమని, తానేమి చేయలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం సరికాదన్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దుచేయాలని ఆయా ప్రభుత్వాలు శాసనసభల్లో తీర్మానాలు చేసి కేంద్రప్రభుత్వానికి పంపించాయన్నారు. పాతపెన్షన్ విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల ఉద్యోగ సంఘాలు కలిసి పెన్షన్ సాధనసమితిగా ఏర్పడ్డాయన్నారు. దీనికి రాష్ట్ర కన్వీనర్‌గా ఏపిఎన్‌జివోల సంఘ అధ్యక్షుడు పి.అశోక్‌బాబు వ్యవహరిస్తున్నారని వివరించారు. సీపీఎస్ రద్దు కోసం ఈ నెల 9న పాత తాలూకా కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం అప్పటికే స్పందిచకపోతే ఫిబ్రవరి 10న కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తామన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా అన్ని జిల్లా తాలూకా కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, మేథావులు, అన్నిరాజకీయ పార్టీలు, ఉద్యోగసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మార్చినెలలో ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టామని వెల్లడించారు.


ఉద్యోగుల ఐక్యతను చాటుతున్న ఉద్యోగసంఘాల నాయకులు

కార్యవర్గం ఇదే..

పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా ఆర్‌ఎస్ హరనాథ్ వ్యవహరిస్తారు. సభ్యులుగా చోడగిరి శ్రీనివాసరావు, బి.గోపిమూర్తి, జి.కృష్ణ, బీఏ.సాల్మన్‌రాజు, డీవీ ఏవి ప్రసాద రాజు, పి.వెంకటేశ్వరరావు, ఆర్‌బి పెద్దిరాజు, వీవీవీ.సత్యనారాయణ, జి.శ్రీధర్‌రా జు, వి.వెంకటేశ్వరరావు, ఐవీఎస్‌ఎన్ రాజు ఉంటారు.

నేడు బ్రెయిలీ జయంతి

ఏలూరు రూరల్, జనవరి 3 :
బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలి జయంతి వేడుక గురువారం ఉదయం 10 గంటల నుంచి కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్టు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఎడి వి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దృష్టిలోపం కలిగిన వారంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

సంక్షిప్తంగా


ఎమ్మెల్యేను అడ్డుకున్న బాధిత రైతులు

జన్మభూమి సభను అడ్డుకున్న పేరుపాలెం రైతులు

మొగల్తూరు, జనవరి 3:
పేరుపాలెం సహకార సంఘంలో జరిగిన అవినీతి కారణంగా నిలువునా మునిపోయిన రైతులకు న్యాయం చేయాలని పేరుపాలెం నార్త్, సౌత్ గ్రామాల జన్మభూమి సభలను బుధవారం రైతులు అడ్డుకున్నారు. ఒక దశలో ఎమ్మెల్యే మాధవ నాయుడును అడ్డుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. రైతులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు.

పేరుపాలెం సంఘంపై 51వ విచారణను ఈ నెల 8 నాటికి పూర్తిచేస్తామని భీమవరం కోఆపరేటివ్ డీఆర్ సంకు మురళీ కృష్ణ రైతులకు భరోసా ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

డీవైఈవో ఖాళీల భర్తీకి మార్గం సుగమం

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 3:
ఖాళీగా ఉన్న ఉపవిద్యాశాఖాధికారుల పోస్టుల భర్తీకి మార్గంసుగమమైంది. పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసి)పై డివైఇవోలను జిల్లాల వారీగా నియమించేందుకు జిల్లాపరిషత్, గవర్నమెంట్ హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులు, ఎంఇవోల సీనియార్టీ జాబితాను ఈ నెల 8వ తేదీలోగా పంపాలని డిఇవోలను ఆదేశిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారని పిఆర్‌టియు రాష్ట్రసహ అధ్యక్షుడు పి.ఆంజనేయులు తెలిపారు. జిల్లాలో ఏలూరుమినహా మిగతా అన్ని డివిజన్లలో డివైఇవో పోస్టులను ఎఫ్ఏసి హోదాలో భర్తీ చేస్తారు.

14 నుంచి యువజనోత్సవాలు

ఏలూరు టూటౌన్, జనవరి 3:
డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి సంక్రాంతి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ నాయకులు సీహెచ్.భరత్ తెలిపారు. డీవైఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశంలో భరత్ మాట్లాడుతూ కోడిపందాలు, జూదక్రీడలకు వ్యతిరేకంగా ఆటలు, సాంస్కృతిక పోటీలు ప్రతీఏటా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం కూడా ఆటల పోటీలు నిర్వహించాలన్నారు. ఈ నెల 8 నుంచి 13 వరకు సీఆర్‌ఆర్ కళాశాల ఆవరణలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 9494575998, 8500702095లో సంప్రదించాలన్నారు. 12న ఆర్‌ఆర్‌పేటలోని కాశీవిశ్వేశ్వర కళ్యాణమండపంలో జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తామని, ఆసక్తిగల క్రీడాకారులు 8143561809, 9494575998లో సంప్రదించాలన్నారు. 13న షార్ట్‌ఫిల్మ్ కాంటెస్టును నిర్వహిస్తామన్నారు. పాల్గొనేవారు 8500702095లో సంప్రదించాలన్నారు.

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు


ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.కొంగ
2.CRANE
3.बगुला

రంగులు వేయండి



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి



లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు

చుక్కలు కలపండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
అరుగు

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి



కోడి పందేలపై ఉత్కంఠ

▸▸ వెంప నుంచి హైకోర్టులో నమోదైన వ్యాజ్యంపై నేడు విచారణ

▸▸ ప్రజాప్రతినిధుల మాటలపై హైకోర్టు వ్యాఖ్యలపై అందరిలోనూ చర్చ

▸▸ గతంలో సుప్రీం నుంచి అనుమతి తీసుకువచ్చి రఘురామకృష్ణంరాజు

(భీమవరం) : ఈ సంక్రాంతికి కోడిపందేల నిర్వహణ అంశంపై ఇప్పుడు అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఏటా మాదిరిగానే ఏదో విధంగా చివరి దశలో పందేల నిర్వహణకు అనుమతి వస్తుందిలే అని పందాల రాయుళ్ళు అంచనా వేస్తున్న నేపథ్యంలో హైకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు కలకలం రేపింది. భీమవరం మండలం వెంప గ్రామం నుంచి నమోదైన ఈ వ్యాజ్యంపై మంగళవారం విచారణ జరగ్గా గురువారం నాటికి వాయిదా పడింది. దీనిపై తీర్పు ఎలా ఉంటుందోననేది అందరిలోనూ ఆసక్తి నెలకొంది. పైగా వారం రోజుల కిందట ఆ గ్రామంలో ఉండి, భీమవరం శాసనసభ్యులు హాజరై సాంప్రదాయ పండుగ నిర్వహణకు సహకరిస్తామని చెప్పడం వరకు బాగానే ఉన్నా కోడిపందేల అంశంలో చట్టపరిధిలో నిర్వహించాలన్న పరోక్ష వ్యాఖ్యలను కూడా హైకోర్టు తప్పు పట్టినట్లు తెలుస్తోంది. దీనిపై రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి నుంచి మరోసారి పూర్తి వివరణ కావాలని ఆదేశించడంతో సర్వత్రా చర్చ రేగింది. ఇప్పటికే పుంజులను సిద్ధం చేసి బరిలో పోటీలకు సిద్ధపడిన పందేలరాయుళ్ళల్లోనూ మరింత ఉత్కంఠ చెలరేగుతోంది. నాలుగేళ్ళుగా కొందరు హైదరాబాద్, విశాఖ ప్రాంతాల నుంచి కోడిపందేల నిర్వహణపై న్యాయస్థానాల్లో వ్యాజ్యం వేస్తూ వచ్చారు. దీనితో 2015, 2016 సంవత్సరాల్లో కోడిపందేలపై వేసిన వ్యాజ్యాలపై బీజేపీ నాయకుడు, పారిశ్రామికవేత్త కనుమూరి రఘురామకృష్ణంరాజు సుప్రీంకోర్టులో సంక్రాంతి సంప్రదాయం వాదనను వినిపించి కత్తులు లేని కోడిపందేలు నిర్వహించడానికి అనుమతి తీసుకువచ్చారు. దీనితో రెండేళ్లుగా అనుకున్నదానికంటే ఒకరోజు అదనంగానే సంక్రాంతి పండుగ ఉత్సాహం, కోడిపందేల జోరు ఉత్సాహంగా ఉరకలెత్తింది. ఈ ఏడాది న్యాయస్థానంలో వ్యాజ్యం వేసినట్లు తెలియడంతో ఎక్కువ ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించే వెంప, శ్రీరాంపురం గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన సమావేశంలో అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ కేసులు సరి కాదంటూ పేర్కొన్నారు. రాబోయే పక్షం రోజుల్లో ఈ వ్యవహారంపైన అనుకూల వాతావరణం రావొచ్చన్న భావన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా సంక్రాంతి పండుగ వస్తుంటే దశాబ్ధి కాలంగా ఈ జిల్లాలో ముఖ్యంగా నరసాపురం డెల్టాలో కొంత ఉత్కంఠ పరిస్థితులు నెలకొంటున్నాయి. పక్షం రోజుల ముందు ఈ వాతావరణం క్రమంగా వేడెక్కుతూ భోగి రోజు నాటికి చల్లబడుతుంది. యదావిధిగానే పండుగ వాతావరణం కొనసాగుతుంది. కత్తులు లేని కోడిపందేల నిర్వహణ, తదుపరి కత్తులతో కొనసాగింపు వంటి విమర్శలు ఉన్నాయి. జూదాల వంటివి నిర్వహణ లేకుండా చర్యలు తీసుకుంటే సాంప్రదాయ కోడిపందేలకు ఆటంకం ఉండదన్న పోలీసుల వాదన వినిపిస్తోంది. మొత్తం మీద ఈ సంక్రాంతికి కోడిపందేల నిర్వహణ పరిస్థితులు ఎలా ఉంటాయో వేచిచూడాలి.

అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

ఆకివీడు, జనవరి 3 : రాష్ట్రంలో పలు చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను భీమవరం రూరల్ పోలీసులు పాలకోడేరు మండలం గొల్లలకోడేరులో అరెస్టు చేశారు. బుధవారం ఆకివీడు పోలీస్ స్టేషన్‌లో ఆకివీడు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆకివీడుకు చెందిన పులవర్తి లీలాసాయిగుప్త, బొల్లా అభిరామ్ అనే యువకులు గుంటూరు జిల్లా తాడేపల్లి, కృష్ణా జిల్లా విజయవాడ దగ్గరలోని సత్యనారాయణపురం, మాచవరం, వీరవల్లి, పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదపాడు, ఉండి, పాలకోడేరు గ్రామాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని రాత్రిళ్లు దొంగతనాలకు పాల్పడేవారు. దొంగిలించిన సొత్తుతో పాలకోడేరు మండలం గొల్లలకోడేరు వైపు వెళ్తున్నట్టు భీమవరం రూరల్ సీఐ ఎస్ఎస్వీ.నాగరాజుకు సమాచారం అందిందన్నారు.

దీంతో ఆకివీడు, పాలకోడేరు ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావులతో కలిసి మోటార్ సైకిల్ తనిఖీ చేయగా భారీగా బంగారం, 3 కేజీల వెండి, ల్యాప్‌టాప్ దొరికాయి. వెంటనే వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇరువురిని అరెస్టు చేసి, భీమవరం కోర్టుకు తరలించామని ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రైటర్ జయరాజు, ఐడీ కానిస్టేబుల్ ప్రకాశ్‌బాబు, రాజేష్, డీవీ.రమణ, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

పాలకొల్లు టౌన్, జనవరి 3: రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని రైల్వేగేటు సమీపంలో ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన మట్టా మణికంఠ అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. యువకుని వద్ద సూసైడ్‌నోట్ ఉందని, దానిలో తల్లిదండ్రులను తాను చేసిన పనికి క్షమించమని, తమ్ముడిని, బావ, అక్కలను, వారి కుమారుడిని జాగ్రత్తగా చూడాలని కోరుతూ రాసి ఉందన్నారు. గ్రామస్తుల సమాచారం ప్రకారం మణికంఠ ప్రేమ విషయం బయటకు పొక్కడంతో అమ్మాయి తల్లిదండ్రులు గొడవ చేశారని, మణికంఠ తల్లిదండ్రులు యువతి తరపు వారికి సొమ్ము ఇచ్చి రాజీ చేసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో మనస్థాపం చెందిన మణికంఠ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. రైల్వే ఎస్సై ప్రసాదరావు ఆధ్వర్యంలో కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంతా సహకారమే

▸▸ పాలక మండళ్ళ గడువు పెంపుకే మొగ్గు

▸▸ పండగ తరువాత కేబినెట్‌లోకి వచ్చే అవకాశం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : సహకార సంఘాల పాలక మండళ్ళ గడువును మరింత పొడిగించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు పండగ తరువాత జరిగే మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సహకార సంఘాల గడువు ముగియనున్నందున ఎన్నికలు పెడితే ఎలా ఉంటుంది, పొడిగిస్తే ఎలాంటి ఫలితాలు ఉంటాయనేదానిపై డీసీసీబీ చైర్మన్లు నేరుగా ప్రభుత్వానికి నివేదించారు. తాజాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడును కలిశారు. సాదకబాధకాలను వారి ముందు ఉంచారు. ఈ నెలలోనే పాలక మండళ్ళ గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇప్పటికే సహకార సంఘాలు తీవ్ర సందిగ్ధంలో పడ్డాయి. ఒకవేళ తమ సంఘాల పాలక మండళ్ళను రద్దు చేసిన పక్షంలో పరిస్థితి ఎలా ఉంటుందనేదానిపై తర్జనభర్జనలు పడుతున్నారు. ఇంకోవైపు రెండో పంటకు అవసరమైన రుణ సదుపాయాన్ని ఇప్పటికే కొంత మంజూరు చేయగా మరికొంత ఇవ్వాల్సి ఉంది. అలాగే రుణ వ్యవహారాల్లో కొన్నింటిని ఒక కొలిక్కి తేవాల్సి ఉంది. ఇలాంటి కీలక సమయంలోనే తమ భవిష్యత్ ఏమవుతుందనేదానిపై ప్రభుత్వ పెద్దలతో గడిచిన 15 రోజులుగా మంతనాలు సాగిస్తూనే వచ్చారు. అధికార పక్షానికి అత్యంత చేరువగా అధిక సంఘాలు అనుకూలంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం పెద్దగా ఆసక్తి ప్రదర్శించలేదు. చివరి నిమిషంలో ఏ నిర్ణయమైనా తీసుకునే అవకాశం ఉన్నందున ఈలోపే పరిస్థితిని చక్కదిద్దుకోవాలని భావించారు. అనుకున్నదే తడవుగా రంగంలోకి దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా డిసిసిబి చైర్మన్లు ఆర్థిక మంత్రి యనమలను తాజాగా కలిశారు. ప్రస్తుత సంఘాల పరిస్థితిపై పూసగుచ్చినట్టు విడమరిచి చెప్పారు. సాధ్యమైనంత మేర పాలక మండళ్ళను యధావిధిగా కొనసాగించేలా ఆమోద ముద్ర వేయాలని అభ్యర్థించారు. జిల్లాల వారీగా ఉన్న బలాబలాను లెక్కకట్టారు. జిల్లాల్లో అత్యధిక సహకార సంఘాలు తెలుగుదేశం అనుకూలంగానే ఉన్నట్టు ధృవపడింది. ఒకవేళ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే, అలాంటి చర్యలకు తాము సిద్ధంగా ఉన్నామని డిసిసిబి చైర్మన్లు ప్రకటిస్తూనే ప్రత్యామ్నాయం వైపు ఆలోచించాలని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇలా పాలక మండళ్ళ గడువు పొడిగించాలంటే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం అవసరం. ఒకవేళ వీలైతే ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిన తరువాత ఈ నెలలోనే సంక్రాంతి పండగ తరువాత జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామనే భరోసాను ఆయన నుంచి పొందారు. దీని ప్రకారం జిల్లాలోని 276 సహకార సంఘాలకు ఊపిరి రాబోతుంది. గత అనుభవాల దృష్ట్యా ఐదేళ్ళ వ్యవధిలోనే పాలక మండళ్ళను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించిన దాఖలాలు లేనేలేవు. పాత అనుభవం ప్రకారమే వీటిని పొడిగించేందుకు అవకాశాలు మెరుగయ్యాయి. దీనిపై సహకార సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా సంతృప్తిగానే ఉన్నట్టు తెలుతుంది. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండానే నాలుగేళ్ళపాటు పాత మండళ్ళ కాలాన్ని పొడిగిస్తూ వెళ్ళారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ హయాంలోనూ ఇదే జరిగింది. తాజాగా పొడిగింపు నిర్ణయానికే ప్రస్తుత ప్రభుత్వం మొగ్గుచూపుతుంది.

రొయ్యల్లో యాంటీబయోటిక్ సమస్య పరిష్కారానికి కృషి



జిల్లా అధ్యక్షుడు భీమాల శ్రీరామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్నాడ శ్రీను

▸▸ జిల్లా రొయ్యల ట్రేడర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు భీమాల శ్రీరామ్మూర్తి

భీమవరం, జనవరి 3 : రాష్ట్రంలోనే ఆక్వారంగంలో 70 శాతం పైగా వాటాతో ఉన్న మన జిల్లాలో రొయ్యసాగు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా రొయ్యల ట్రేడర్స్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడు భీమాల శ్రీరామ్మూర్తి అన్నారు. భీమవరంలో బుధవారం రాత్రి ఆక్వా ట్రేడర్స్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భీమాల శ్రీరామ్మూర్తి(భీమవరం), ప్రధాన కార్యదర్శిగా సరిపిడకల వెంకటేశ్వరరావు(పెన్నాడ శ్రీను) ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారుగా ఎన్నికైన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తోట భోగయ్య అధ్యక్షత వహించారు. శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ట్రేడర్లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. దీర్ఘకాలంగా కేవలం రూ.2 కమీషన్‌తో రైతులతో కలిసి ట్రేడర్లు వ్యాపారం చేసి ఎక్స్‌పోర్టర్లకు అమ్ముతున్నారని, ఎగుమతిదారులకు వెళ్ళే ధర ప్రకారం కమీషన్ చెల్లించాలన్న డిమాండ్ సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శి పెన్నాడ శ్రీను మాట్లాడుతూ ఏ సమస్య అయినా ఐక్యంగా ముందుకెళితే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. గౌరవాధ్యక్షుడు కటికల పళ్ళారావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఈ రంగంలో ఉన్నానని, ఈ సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సంఘ వ్యవస్థాపనకు కృషి చేసిన లక్ష్మణస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు లింగం నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.



నూతనంగా ఎన్నికైన జిల్లా రొయ్యల ట్రేడర్స్ అసోసియేషన్ కమిటీ

నూతన కమిటీ ఇదే..

జిల్లా ఆక్వాట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా భీమాల శ్రీరామ్మూర్తి, పెన్నాడ శ్రీను, గౌరవాధ్యక్షులుగా నడపన చంటి, మార్కాపురం సుబ్బరాజు, కటికల పల్లారావు, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, లింగం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా జి.పెద్దిరాజు, గౌరవ సలహాదారుగా తోట భోగయ్య, అస్లాం, కోశాధికారిగా పిచ్చయ్య, ఉపకోశాధికారిగా కొప్పర్తి లక్ష్మణస్వామి, కార్యవర్గ సభ్యులుగా ఎం.శ్రీనివాసరాజు, తిల్లపూడి శ్రీనివాసరావు, కె.ఏసురత్నం, ఎంఎస్ఆర్, సుంకర చంటి, పి.శివరామకృష్ణలు ఎన్నికయ్యారు.

ముస్లిం మనోభావాలను గౌరవిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ



నియామక పత్రాన్ని ఖాసీమ్‌కు అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసవర్మ

▸▸ బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసవర్మ

▸▸ బీజేపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా షేక్ ఖాసిమ్ నియామకం

భీమవరం, జనవరి 3 : ముస్లిం మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ వారి మనస్సులను గెలుచుకున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. బుధవారం బీజేపీ అనుబంధ సంఘంలో భాగంగా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్ష నియామక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా షేక్ ఖాసిమ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని శ్రీనివాసవర్మ చేతుల మీదుగా ఖాసిమ్ అందుకున్నారు. పార్టీ అధికార ప్రతినిధి పాక వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ చాలా ఏళ్ళుగా అన్ని పార్టీలు బీజేపీని ముస్లింల వ్యతిరేక పార్టీగా ప్రచారం చేస్తూ వచ్చారన్నారు. షేక్ ఖాసిమ్ మాట్లాడుతూ బీజేపీ పటిష్టత కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా 48 మండలాల్లోను నూతన కమిటీలు వేసినట్లు శ్రీనివాసవర్మ వివరించారు.

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

▸▸ ఎయిర్‌ఫీల్డ్‌లో 9 ఎకరాల భూమిని క్రీడావసరాలకు కేటాయించేలా చర్యలు ▸▸ జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3 : క్రీడాకారులు స్ఫూర్తికి నిదర్శనంగా నిలవాలని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు స్పష్టం చేశారు. స్థానిక ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ ఆవ రణలో గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని నిర్వహించే మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను బాపి రాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముని సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాపిరాజు మాట్లాడుతూ తాడేపల్లి గూడెంలోని ఎయిర్‌ఫీల్డ్‌లో ఇంత విశాల మైన ప్రాంతం ఉండటం ఇక్కడి ప్రజల అదృ ష్టమని ఇక్కడ పెద్ద ఆటస్థలం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభు త్వం తరపున తన వంతు సహ కారాన్ని అందిస్తానని స్పష్టం చేశారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలోని ఎయిర్‌ఫీల్డ్‌లోని 9 ఎకరాల్లో పార్కులు, క్రీడా మైదానం ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని, ఈ మేరకు ఆ భూమిని తీసుకునేందుకు కలెక్టర్‌తో మాట్లాడి తమకు ఇప్పించాలని ఈ మేరకు కౌన్సిల్‌లో ఈ స్థలానికి మునిసిపాటీకి కేటాయించేలా తీర్మానం చేసి పంపుతామని, దానికి జడ్పీ చైర్మన్ సహకరించాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్మన్ బ్యాటింగ్ చేయగా మునిసిపల్ చైర్మన్ బౌలింగ్ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, సి.హెచ్.మంగరాజు, ఎస్. కృష్ణ మోహన్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే.అనిల్‌కుమార్, బాకా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ ముళ్లపూడి బాపిరాజు



జన్మభూమి సంక్రాంతి సంబరాల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అందెల రవళి..

ఏలూరు కల్చరల్, జనవరి 3 : అందెల రవళిది పదములదా.. అంటూ గజ్జకట్టి కళాకారులు నృత్యం చేస్తుంటే కళాప్రియులు ఆనంద పరవశులయ్యారు. వైఎంహెచ్ఏ హాలులో జన్మభూమి, సంక్రాంతి సంబరాలు సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కళాప్రియులను రంజింపజేశాయి. బుధవారం కార్యక్రమాన్ని టీచర్స్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం నృత్య కళా చూడామణి నాగమణి బుద్దదేవ్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరింపచేశాయి. తొలుత గణపతి స్తుతి, తదుపరి శివ పార్వతుల లాస్యదండన నృత్యాలు, తిల్లానా.. తిల్లానా బాలరవళి తరంగం కీర్తనలతో రాగ, తాళ యుక్తంగా నర్తించి మైమరిపించారు. ప్రఖ్యాత మెజీషియన్ ఎస్.వెంకటేష్ మ్యాజిక్ షో ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భాస్కర నరసింహం, వైఎంహెచ్ఏ ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

» మాఊరు-జన్మభూమి కార్యక్రమం 9వ వార్డులో ఉదయం 9 గంటలకు హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్ వద్ద, 10వ వార్డులో శ్రీసాయిబాబా ఆలయం, సీహెచ్‌పాలెం బందరు పుంతలోను, 11వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో, 12వ వార్డులో 12గంటలకు మొగళ్ళపేట అంబేద్కర్‌నగర్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జరగనున్నాయి.

నేటి కార్యక్రమాలు

» త్యాగరాజ ఆరాధనోత్సవాలు : 4వ తేదీ గురువారం ఉదయం గం.8.30ని.లకు స్వామివారి పూజ, సాయంత్రం గం.6.30 ని.లకు పసుమర్తి రామలింగశాస్త్రి బృందం (హైదరాబాద్)చే కూచిపూడి నృత్యప్రదర్శన ఉంటాయి - భీమవరం

అదరహో..!



గోడలపై కొలువు దీరిన చిత్రాలు

కాదేదీ కళకనర్హం.. చెట్టూ.. పుట్టా.. మేడా.. గోడా.. అతని చిత్ర కళా ప్రదర్శనలకు గోడే కాన్వాస్ అయింది. పట్టణంలో గోడలపై వేసిన మహాత్మాగాంధీ, అబ్దుల్ కలాం వంటి చిత్రాలు అదరహో అనిపిస్తున్నాయి. ప్రభుత్వాసుపత్రికి వెళ్ళే రోడ్డులో ఈ మధ్యన మహాత్మాగాంధీ రోడ్డు , డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు వీధిగా పేర్లు పెట్టారు. ఆ వీధి పొడవునా పోలీస్ స్టేషన్, సబ్‌జైలు, తహసీల్దార్ కార్యాలయాల ఉన్నాయి. ఆ.. మార్గంలో గోడలపై ఆకట్టుకునేలా గౌతమబుద్ధుడు, డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు, నెమలి, సీతాకోకచిలుకలు పెయింటింగ్స్ ఆకట్టుకుంటున్నాయి. అటు వెళ్ళేవారు ఆ పెయింటింగ్స్ చూసి అహో అంటున్నారు. అవి వేసిన చిత్రకారుడిని అభినందిస్తున్నారు. మునిసిపాలిటీ ఈ చిత్రాలు వేయిస్తున్నది..

- భీమవరం ఎడ్యుకేషన్



ఆకట్టుకుంటున్న పెయింటింగ్స్





చిత్రకారులకు ఆదరణ ఏమీ తగ్గలేదు

మహేష్ , వేణు ఆర్ట్స్ చిత్రకారుడు



ఫ్లెక్సీలు వచ్చినా పెయింటింగ్స్ వేసే కళాకారులకు పని ఏమీ తగ్గలేదు. మక్కువ చూపేవారు గృహాలు, ఇలాంటి గోడలు, వారికి నచ్చిన చోట్ల పెయింటింగ్స్ వేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. పెయింటింగ్‌తో వేపిన చిత్రాలు ఎక్కువ కాలం మన్నుతాయి. ఎంతో శ్రద్ధతో వేస్తే గానీ ఆ మహనీయుల చిత్రాలను అచ్చు గుద్దినట్టు వేయలేం..

జూదాలకు దూరంగా ఉండండి

» **పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే శిక్ష తప్పదు**

» **రూరల్ ఎస్ఐ రామచంద్రరావు**

భీమవరంక్రైం, జనవరి 3 : భీమవరం మండలం, చుట్టుపక్కల ప్రాంతాల్లో కోడిపందేలు గాని, పేకాటలు, కోతాట, గుండాట, మద్యం అమ్మడం, సేవించడం, అశ్లీల నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని భీమవరం రూరల్ ఎస్ఐ సీహెచ్ఎస్ రామచంద్రరావు అన్నారు. మండలంలోని ఈలంపూడి గ్రామంలో బుధవారం కోడిపందేలు, జూదాలు నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఎటువంటి జూదాలు, కోడిపందేలు నిర్వహించకూడదనే అంశం ఉన్నందున వారి ఆజ్ఞలను అనుసరించి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారి పై, అలాగే పాల్గొన్న వారి పై, గతంలో పాల్గొన్న వారి పై కూడా రౌడీషీట్‌లు తెరబడుతుందని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలు ఏమైనా చోటు చేసుకున్నట్లయితే గ్రామస్తులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో ఏర్పాటు చేసిన కోడిపందేలు, జూదాల నిషేధం బ్యానర్లు

చట్టం X న్యాయం

ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్న న్యాయవాది, పోలీసులు

భీమవరంక్రైం, జనవరి 3 : భీమవరం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం సాయంత్రం హెల్మెట్ లేకుండా నడిపే వాహనదారులకు జరిమానాలు విధిస్తుండగా ఒక న్యాయవాది తమపై దౌర్జన్యం చేసి విధులకు ఆటంకం కలిగించారంటూ ట్రాఫిక్ కానిస్టేబుల్ నానిబాబు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఎస్ఐ వీరవెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ట్రాఫిక్ ఎస్ఐ నరేంద్ర, కానిస్టేబుల్ నానిబాబు, ట్రాఫిక్ స్టేషన్ రైటర్, మరో కానిస్టేబుల్ కలిసి హెల్మెట్ లేకుండా వెళ్ళే వాహనదారులను ఆపి జరిమానాలు విధిస్తున్నారు. పట్టణానికి చెందిన న్యాయవాది కుమారుడు బెంజిమెన్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పోలీసులు ఆపారు. దీంతో తన తండ్రి ఆంద్రూస్‌కు ఫోన్ చేయడంతో అక్కడకు చేరుకుని పోలీసులపై దౌర్జన్యం చేయడమే కాకుండా విధులకు ఆటంకం కలిగించడంతో నానిబాబు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే ట్రాఫిక్ కానిస్టేబుల్ నానిబాబు, ఎస్ఐ నరేంద్ర, మరో కానిస్టేబుల్ రావులు అంబేద్కర్ సెంటర్‌లో తన కుమారుడు వెళుతుండగా వాహనాన్ని ఆపి ఫైన్ కట్టాలన్నారని ఫైన్ కట్టేందుకు సిద్ధ పడగా పోలీసులు రూ.5వేలు లంచం అడిగారంటూ న్యాయవాది పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను పోలీస్‌స్టేషన్‌లో నిర్భంధించి బెదిరించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంద్రూస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరవెంకటేశ్వరరావు తెలిపారు.

సంప్రదాయం పేరుతో జూదాలా..!



నిరసన తెలియజేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

» **డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 3: సంస్కృతీ, సాంప్రదాయల పేరుతో జూదాలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలను ఖండిస్తూ డీవైఎఫ్ఐ, వెంప గ్రామప్రజల ఆధ్వర్యంలో భీమవరం తాలుకాఫీస్ రోడ్డులో నిరసన తెలియచేశారు. ఒక వర్గానికి చెందిన వ్యక్తుల మెప్పు పొందటం కోసం ఎమ్మెల్యేలు కూడా స్థాయి మరిచారని విమర్శించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అల్లూరి అరుణ్ మాట్లాడుతూ జూదాలకు స్వస్తి పలికి ప్రజాకళలను, క్రీడలను ప్రభుత్వం నిర్వహిస్తే యువతకు మంచి దారిని చూపినవారవుతారన్నారు. యువత చెడుమార్గాలకు మళ్ళకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే వుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను కోడిపందేలు, జూదక్రీడలు నిర్వహించకుండా పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీవైఎఫ్ఐ నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో యువకులు పాల్గొనాలని కోరారు. 10వ తేదీ మెంటేవారితోట వండర్ కిడ్స్ గ్రౌండ్ నందు దేహదారుఢ్య పోటీలు, 12,13,14తేదీల్లో జిల్లా స్థాయి వాలీబాల్, 15వ తేదీ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కోడి సత్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.



నిత్యాన్నదానానికి విరాళం

భీమవరం టౌన్, జనవరి 3: మావుళ్ళమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దాత రూ. 50 వేల 100 విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన సత్యనారాయణ, శ్యామల దంపతులు ఈ విరాళం అందించారు. దాతలకు దేవస్థానం తరపున శేష వస్త్రాన్ని ప్రసాదాన్ని అందజేశారు.

సంక్షిప్తంగా



కబడ్డీ ఆడిన ప్రత్యేకాధికారిణి

భీమవరం టౌన్, జనవరి 3: జన్మభూమి స్ఫూర్తిదాయక కార్యక్రమమని జన్మభూమి పట్టణ స్పెషలాఫీసర్ టి. సుధారాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పీఎస్ఎం బాలికల పాఠశాలల్లో విద్యార్థినులకు రంగవల్లులు, ఆటల పోటీలను నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిందని, అందులో భాగంగా పలు పాఠశాలల్లో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆటల పోటీల్లో భాగంగా సుధారాణి విద్యార్థినులతో కలసి కబడ్డీ ఆడారు. అనంతరం పోటీలు నిర్వహించి విజేతలన ఎంపిక చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నాగ నరసింహారావు, అసిస్టెంట్ కమిషనర్ కాళీబాబు చెరుకువాడ రంగసాయి, కోడే వెంకట్రావు, శ్రీదేవి, వారణాశి రాధాకృష్ణ, జిఎస్ఎన్ మూర్తి, సంధ్యారాణి మునిసిపల్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

భీమవరం అర్బన్, జనవరి 3: భీమవరంలో శ్రీ త్యాగరాజు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో 99వ త్యాగరాజు ఆరాధనోత్సవాలు త్యాగరాజ భవనంలో గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్టు త్యాగరాజు ఆరాధనోత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు, గమిని రాజు బుధవారం తెలిపారు. ఆరాధనోత్సవాల్లో నేడు భరతనాట్యం, 5న మద్రాసువారి కచేరీ, 6న స్వామి వారి గ్రామోత్సవం సంగీత కళాకారులతో నిర్వహిస్తామన్నారు. 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు త్యాగరాజ భవనంలోనూ 9వ తేదీ నుండి 11 వరకు ఎయస్ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించడానికి అని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం

భీమవరంటౌన్, జనవరి 3: మోటుపల్లి వారి వీధి ఐఎంఏ హాల్‌లో తమిళనాడు కో-ఆప్టెక్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఉపాధ్యాయురాలు శైలజా బేగం, కో-ఆప్టెక్స్ డిప్యూటీ డీఆర్ఎం రామారావు బుధవారం ప్రారంభించారు. 9వ తేది వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు.

వేలి ముద్రలు పడకున్నా రేషన్, పింఛన్

- ఎమ్మెల్యే అంజిబాబు
- 5 నుంచి 8 వార్డుల్లో జన్మభూమి

భీమవరం టౌన్, జనవరి 3: రేషన్ షాపుల్లో వేలిముద్రలు పడకపోయినా, ఐరిస్ పనిచేయకపోయినా రేషన్ ఇస్తారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా 5 నుంచి 8 వార్డుల్లో జరిగిన గ్రామ సభల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వార్డుల్లో రేషన్ ఇవ్వటంలేదని ఎక్కువగా ఫిర్యాదులు రావటంతో ఆయన పై విధంగా స్పందించారు. రేషన్ దుకాణాల్లో ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ మాత్రం ఇవ్వాలని అన్నారు. పింఛన్ కూడా వేలి ముద్రలు పడకపోయినా ఇస్తారని ప్రజలకు భరోసా ఇచ్చారు. అందువల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొత్త సాఫ్ట్‌వేర్ కారణంగా ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు తెలిపారు. సంబంధిత డీలర్‌కు జిరాక్స్ కాపీలు ఇస్తే రేషన్ ఇస్తారని అలా ఇవ్వాలని డీలర్లకు తెలియజేశామని తెలిపారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

సమస్యలు పరిష్కరిస్తాం: చినబాబు

వార్డుల్లో సమస్యలు అన్నీ ఒక్కసారే పరిష్కరించలేమని, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) అన్నారు. వార్డుల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఆయన స్పందించారు. ఎనిమిదో వార్డులో రోడ్డు పనులు ప్రారంభించ లేదనే విషయంపై ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో అమృత్ పథకంలో పైపులైన్‌లను వేశామని, ఆగస్టు నాటికి మంచినీరు అన్ని ప్రాంతాలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముందుగా 5వ వార్డులో జరిగిన గ్రామ సభలో కౌన్సిలర్ అల్లూరి నాగవల్లి, 6వ వార్డులో కౌన్సిలర్ రామకృష్ణ, 7వ వార్డులో ప్రభావతి, 8వ వార్డులో కౌన్సిలర్ బొక్కా సూర్యకుమారి తమ వార్డు సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు.

సమావేశాల్లో నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీధర్, పట్టణ ప్రత్యేకాధికారి టి సుధారాణి, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, మెంటే పార్థసారథి, తోట భోగయ్య, ఉప్పులూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



హైకోర్టు సెలవు దినాల కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఏఎల్ సభ్యులు

హైకోర్టు సెలవు దినాల కేలండర్ ఆవిష్కరణ

భీమవరం క్రైం, జనవరి 3: హైకోర్టు సెలవుదినాల కేలండర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. భీమవరం కోర్టుల సముదాయంలో బుధవారం ఐఏఎల్ ఆధ్వర్యంలో హైకోర్టు సెలవుదినాల కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పలువురు కక్షిదారులు కోర్టుల సెలవు దినాలు తెలీక దూర ప్రాంతాల నుంచి కోర్టులకు వచ్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని, అలాంటి వారికి ఈ కేలండర్ ఎంతో ఉపయోగమన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఐఏఎల్ తరుపున ఈ కేలండర్‌ను ఆవిష్కరించడం జరిగిందని చెప్పారు. సీనియర్ న్యాయవాదులు కామన రామకృష్ణ, పులిచర్ల సునీల్‌కుమార్, కామన నాగేశ్వరరావు, పొడుగు శ్రీనివాస్, విజయ్‌బాబు, ఐఏఎల్ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు.



మావుళ్ళమ్మను దర్శించుకున్న మైన్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్

మావుళ్లమ్మకు గనుల శాఖ పీఎస్ పూజలు

భీమవరంటౌన్, జనవరి 3: మావుళ్ళమ్మవారిని బుధవారం రాష్ట్ర గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి శ్రీధర్ దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. జన్మభూమి కార్యక్రమానికి నియోజకవర్గ స్పెషలాఫీసర్‌గా వచ్చిన ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా అశ్వత్థ గణపతికి పూజలు చేశారు. తదుపరి అమ్మవారిని దర్శించుకోగా ఆలయ ప్రధానార్చకుడు కొడమంచిలి సుబ్రహ్మణ్య శర్మ ఆయన కుటుంబ సభ్యుల పేరిట పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం తరుపున శేషవస్త్రాన్ని ప్రసాదాన్ని అందజేశారు. అలాగే హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామిని శ్రీధర్ దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంతేటి వెంకట్రాజు, కుక్కల బాల, తాడికొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిత్ర మండలి వితరణ

భీమవరం టౌన్, జనవరి 3: గ్రంధి శ్రీనివాస్ మిత్ర మండలి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఆపరేషన్ చేయించుకున్న మహిళకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకన్న బోణం దుర్గ అనే మహిళ ఆర్థిక పరిస్థితి బాగుండకపోవడంతో ఆమె పరిస్థితిని తెలుసుకున్న సభ్యులు స్పందించి 10 వేలను ఆసుపత్రిలో మండలి సభ్యులు నల్లం రాంబాబు, ఉండపల్లి రమేష్ నాయుడు, అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరిచర్ల సత్యనారాయణరాజు, కోయే తాతాజీ తదితరులు పాల్గొన్నారు. తమ మిత్రమండలి ఆధ్వర్యంలో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని సభ్యులు తెలిపారు.

వంతెన ఏర్పాటుకు విద్యార్థుల వినతి

భీమవరం టౌన్, జనవరి 3: ప్రతిరోజూ చినరంగనిపాలెంలోని పాఠశాలకు నెహ్రూ కాలనీ నుంచి జాతీయ రహదారి మీదుగా రావలసి వస్తోందని, అందువల్ల జీ అండ్ వీ కెనాల్‌పై పాఠశాల దగ్గరలో ఫుట్‌పాత్ వంతెన నిర్మించాలని పాఠశాల విద్యార్థులు మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు)కు వినతి పత్రం అందించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాల ఆవరణలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఛైర్మన్ చినబాబు మాట్లాడుతూ ఫుట్‌పాత్ వంతెన నిర్మాణంపై ఆలోచిస్తామని, మరుగుదొడ్ల నిర్మాణం పై తక్షణ చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారని, మధ్యాహ్న భోజనం ఎలా ఉంటోందని విద్యార్థులను ఆరా తీశారు. కౌన్సిలర్ సూర్యకుమారి తన వార్డులో ఒక యువకుడికి కిడ్నీ సమస్య ఉందని, దానికి చాలా ఖర్చవుతుందని, అందువల్ల ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని, మరో మహిళకు గుండెకు సంబంధించిన వైద్యం చేయించాలని కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేతో మాట్లాడి సీఎం సహాయ నిధినుంచి ఇప్పించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

యువత సమాజసేవలో పాల్గొనాలి

భీమవరం టౌన్, జనవరి 3: పెదపేటలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా లాంగ్ లీవ్ యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సరిపల్లి రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ యాళ్ళ వెంకటేశ్వరరావు కేకు కట్ చేశారు. ముఖ్యఅతిథిగా మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యుడు మైలాబత్తుల ఐజాక్ బాబు పాల్గొని మాట్లాడుతూ యువత సమాజ సేవలో పాల్గొనాలని, మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం వెంకటేశ్వరరావును, ఐజాక్‌బాబును సత్కరించారు. కార్యక్రమంలో బత్తుల సువర్ణరాజు, గుంటూరు జీవా, సరిపల్లి పండు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి నియోజకవర్గం

చింతలపూడి - కామవరపుకోట - లింగపాలెం

'ఇళ్ళ స్థలాలు ఇస్తామని మోసగిస్తున్నారు'

కామవరపుకోట, జనవరి 3 : ఇళ్ళ స్థలాలు ఇస్తామంటూ మాటలు చెప్పడమే కానీ చేతల్లో జరగడం లేదని బుధవారం నిర్వహించిన ఆడమిల్లి జన్మభూమి సభలో మహిళలు ప్రజాప్రతినిధులను నిలదీశారు. ఇళ్ళ స్థలాలు మంజూరయ్యాయని, వాటి కోసం డబ్బులు ఇవ్వమని కొంతమంది స్థానిక నాయకులు తమను అడిగారని ఎమ్మెల్యే పీతల సుజాత ఎదుట పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే సుజాత వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
చింతలపూడి : 98856 65001
కామవరపుకోట : 98662 37516
లింగపాలెం : 94413 89314

పత్రిక కోసం..
ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 20327

ప్రకటనల కోసం..
స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 2203, 90006 77496

మహిళలకు గుర్తింపునిచ్చిన ఘనత చంద్రబాబుదే

» మంత్రి కేఎస్ జవహర్

చింతలపూడి, జనవరి 03 : మహిళలకు పురుషులతో సమాన ప్రాధాన్యత ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 70 లక్షల వ్యయంతో నిర్మించే అదనపు భవనాల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు గుర్తింపు తెచ్చింది చంద్రబాబేనన్నారు. రాజకీయాలలో మహిళల ప్రాధాన్యం పెరిగిందన్నారు. రుణాలు, గృహాల పట్టాలు మహిళల పేరు మీదే ఇస్తున్నామన్నారు. అనంతరం సభా వేదిక వద్ద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఉదయ శంకరం మాట్లాడుతూ కళాశాలకు కోటి 40 లక్షలు రూపాయల నిధులు వచ్చాయని, ఇందులో 70 లక్షలు అదనపు భవనాలకు, 70 లక్షలు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గాంధీనగర్‌లోని పశుసంవర్ధకశాఖకు చెందిన ప్రాంతీయ కార్యాలయ భవనానికి మంత్రి జవహర్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజాత, వివిధశాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



ఆడమిల్లిలో గర్భిణులకు సీమంతం చేస్తున్న మంత్రి జవహర్, ఎమ్మెల్యే సుజాత

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కామవరపుకోట, జనవరి 3 : అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ అన్నారు. బుధవారం ఆడమిల్లిలో ఎమ్మెల్యే పీతల సుజాతతో కలిసి జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంతోపాటు దాదాపు 200 పథకాలతో ప్రజలకు సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే సుజాత మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, రైతు రథం పథకం ట్రాక్టర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతరావు, ఎంపీపీ ఎం.సుబ్బలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.ఆర్.ఆర్. రామకృష్ణంరాజు, తహసీల్దార్ నరసింహరాజు, ఎంపీడీవో మనోజ్, పాల్గొన్నారు.

ఆట స్థలాల అభివృద్ధి

కామవరపుకోట, జనవరి 3 : మానసిక, శారీరక, ఆరోగ్యం సమకూరితే మంచి విద్య సాధించవచ్చనే లక్ష్యంతో ఆట స్థలాల అభివృద్ధి పనులు చేపట్టినట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. ఆడమిల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం రూ.2.96 లక్షలతో నిర్మించిన ఆటస్థల ప్రాంగణాన్ని ఎమ్మెల్యే పీతల సుజాతతో కలిసి మంత్రి జవహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 319 పాఠశాలల్లో పది కోట్ల రూపాయలతో ఆట స్థలాల అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, కబడ్డీ, వాలీబాల్ కోర్టులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎం.సుబ్బలక్ష్మి, డీఎస్‌వో రామకృష్ణ, ఎంపీడీవో మనోజ్, తహసీల్దార్ నరసింహరాజు, టీడీపీ నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఎస్.ఆర్.ఆర్.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

వ్యాయామం తప్పనిసరి

చింతలపూడి, జనవరి 03 : శ్రీచైతన్య టెక్నోస్కూల్ ఆధ్వర్యంలో స్మార్ట్‌లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2కె వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వ్యాయామం చేయాలని, ప్రస్తుతం వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యాయామం తప్పనిసరి అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాలతో విద్యార్థులతో 2కె వాక్, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ఆరోగ్యసూత్రాలను తెలిపారు. డీన్ రామ్మోహన్, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు.



చంద్రన్నకానుకలు అందజేస్తున్న ఆర్‌డీవో చక్రధరరావు

చంద్రన్న కానుకలు పంపిణీ

చింతలపూడి, జనవరి 03 : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాను సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు ఆర్‌డీవో చక్రధరరావు అన్నారు. ఊటసముద్రం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతీ కుటుంబ సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు పెడుతుందన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రి లైవ్ ప్రోగ్రామ్ తర్వాత వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ మైకేల్ రాజు, సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉద్యోగులు

ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి

కామవరపుకోట, జనవరి 3 : తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పాతూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.నాగలక్ష్మిని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎపీ టీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ సంఘాలకు చెందిన నాయకులు ఎం.ఆనందరాజు, కె.గిరిబాబు, ఎం.నాగేశ్వరరావు, రాజా, టి.బలరాం, మోక్షానందం పాల్గొన్నారు.

చింతలపూడి, జనవరి 03 : పట్టణంలో సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మహిళామోర్చ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు బి.విజయలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు జ్యోతిరావుపూలే జీవితభాగస్వామి అయిన సావిత్రిబాయిపూలే మహిళల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మొగిలి లక్ష్మి, మండలశాఖ అధ్యక్షురాలు వై.రాజేశ్వరి, టి.మహాలక్ష్మి, ఎస్‌కె.రజియా, మండలంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

'అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి'

లింగపాలెం, జనవరి-3 : నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ప్రతీ కుటుంబంలో అర్హులైన వారందరికీ పింఛన్లను ప్రభుత్వం అందజేస్తోందని జడ్పీటీసీ గుత్తా సాయినత్యవర ప్రసాద్(పెదబాబు), ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు అన్నారు. లింగపాలెం, శింగగూడెం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 2019 సంవత్సరంలో అన్ని పంచాయతీల్లోని అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరం కలసి కృషి చేద్దామని అన్నారు. సమస్యలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టిందన్నారు. శింగగూడెంలో సుమారు రూ.3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం రేషన్ కార్డులను, చంద్రన్న స్కాలర్‌షిప్ బాండ్లను, చంద్రన్న కానుకలను, పింఛన్‌లను లబ్ధిదారులకు ఆర్‌డీవో చక్రధరరావు, డ్వామా పీడీ, మండల ప్రత్యేకాధికారి గణేష్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో మహిళలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. తహసీల్దార్ బి.సోమశేఖర్, ఎంపీడీవో కృష్ణకుమారి పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి'

చింతలపూడి, జనవరి 03 : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. చింతంపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే పెద్ద పండుగ అని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు.42 మందికి స్కాలర్‌షిప్‌లు, కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. 36 డ్వాక్రా గ్రూపులకు వచ్చిన ఇన్సెంటివ్‌ను అందజేశారు. మధ్యాహ్నం ముఖ్యమంత్రి లైవ్‌ప్రోగ్రామ్‌ను నిర్వహించి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ టి.రాధారాణి, సర్పంచ్ వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ ముత్తా రాజశేఖర్, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గురువారం గ్యాస్ సరఫరాచేసే ప్రాంతాలు. బోయిగూడెం, బట్టువారిగూడెం, నాగిరెడ్డిగూడెం, మారుతినగర్, నందమూరుకాలనీ, గాంధీనగర్, సమ్మిటవారిగూడెం, పాతచింతలపూడి, మోడల్‌కాలనీ, చార్లెస్‌నగర్, కామవరపుకోట, కొత్తూరు ఉన్నాయి.

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

దెందులూరు
నియోజకవర్గం
దెందులూరు - పెదపాడు - పెదవేగి

నేడు జన్మభూమి జరిగే గ్రామాలు ఇవే..

దెందులూరు, జనవరి 03 : మండలంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం గురువారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతుందని దెందులూరు ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సత్యకుమారి అన్నారు. గురువారం గంగన్నగూడెం, గాలాయిగూడెం, గోపన్నపాలెం, సోమవరప్పాడు, కొవ్వలి, దోసపాడు, తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నూతన పెన్షన్లు, రేషన్‌కార్డులతోపాటు ప్రజా సమస్యల పట్ల వనతిపత్రాలు సైతం జన్మభూమిలో స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సంక్షిప్తంగా

సీఆర్ఆర్ కళాశాలలో మూడు రోజుల వర్క్‌షాపు

వట్లూరు (పెదపాడు) : పెదపాడు మండలం వట్లూరు సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో వెబ్ డిజైనింగ్ విత్ బూత్ స్ట్రాప్ మరియు యాంగ్యులర్ - జె.ఎస్. అనే అంశంపై బీటెక్ ఐటీ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడు రోజుల వర్క్‌షాపు బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రైనో విజన్ సొల్యూషన్స్ టెక్నికల్ హెడ్ బి.విజయ్ మాట్లాడుతూ వెబ్ డిజైనింగ్‌లో విస్తృత ఉపాధి అవకాశాలున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 400 కోట్ల మంది ఇంటర్నెట్ విని యోగదారులు ఉండగా వీరిలో 90 కోట్ల మంది సమాచార బదిలీ నిమిత్తం వెబ్‌సైట్లను వినియోగించుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ తమ అవసరాలకు వెబ్‌సైట్లను ఆశ్రయించక తప్పదని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జి.సాంబశివరావు మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా ఐటీ విద్యార్థులు తగిన నైపుణ్యాలను కలిగి ఉండాలని, దీనికి వర్క్‌షాపులు ఉపయోగపడతాయన్నారు. ఐటీ విభాగాధిపతి డాక్టరు ఎస్.కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 70 కోట్ల వ్యాపార విభాగపు వెబ్‌సైట్లున్నాయని, ఈ రంగంలో ప్రావీణ్యం గల వారికి విస్తృత ఉద్యోగ అవకాశాలున్నాయన్నారు. ఈ వర్క్‌షాపులో హెచ్‌టీఎంఎల్5, సీఎస్ఎస్, జావా, స్క్రిప్టు తదితర అంశాలపై శిక్షణ ఇస్తారని చెప్పారు.

ఆలయానికి విరాళం

పెదవేగి, జనవరి 3 : పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మ వారి ఆలయ పునర్నిర్మాణానికి పెరికీడుకు చెందిన భక్తుడు సింగవరపు సత్యభాస్కర గణేష్‌బాబు రూ.10,116 విరాళం అందించారు. అలాగే తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌కు చెందిన పులికంటి నీరజ హరికృష్ణ రూ.6,011 విరాళం అందించారు. బుధవారం ఉదయం శ్రీరాట్నాలమ్మ వారిని దర్శించుకున్న భక్తులు ఆలయ పునర్నిర్మాణానికి విరాళాన్ని అందించారు. ఆలయ చైర్మన్ రాయల విజయ వెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణ్‌కుమార్‌లు దాతలను అభినందించారు.

నేడు కొత్తూరులో ఉచిత వైద్యశిబిరం

కొత్తూరు (పెదపాడు) : పెదపాడు మండలం కొత్తూరులో కామినేని ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ ముదుగూరు సూర్యనారాయణ తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత రక్తపోటు పరీక్షలతో పాటుగా ఈ.సి.జి., ఎకో పరీక్షలను నిర్వహిస్తామన్నారు. షుగరు పరీక్షలను కూడా చేయించుకోవచ్చన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి వైద్య శిబిరం జరుగుతుందని, ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూర్యనారాయణ కోరారు.

కోడిపందాలపై కఠిన చర్యలు

» ప్రజల్లోనూ చైతన్యం రావాలి.. రూరల్ సీఐ వెంకటేశ్వరరావు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ వెంకటేశ్వరరావు

పెదవేగి, జనవరి 3 : కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.., ప్రజలుకూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఏలూరు రూరల్ సీఐ కె.వెంకటేశ్వరరావు అన్నారు. సంక్రాంతి పండుగ, సంప్రదాయాలంటూ గ్రామాల్లో కోడిపందాలు వేస్తుంటారని, దీనికి అనుబంధంగా పేకాట వంటివి కూడా నిర్వహిస్తుంటారని, వాటివల్ల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటాయని ఆయన చెప్పారు. కోడిపందాల నిర్వహణను అడ్డుకోవడానికి అనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకురావాలనే ఆలోచనతో పెదవేగి మండలం లక్ష్మీపురం, కవ్వగుంట గ్రామాల్లో బుధవారం సాయంత్రం పెదవేగి ఎస్సై వి.కాంతిప్రియ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు విచ్చేసిన సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆనందం అనేది కుటుంబంతో కలిసి పండుగ జరుపుకున్నప్పుడే ఉంటుందన్నారు. అంతేకాని సంప్రదాయం, సంస్కృతి అంటూ కోడి పందాలు, జూదాలతో ఆర్థికంగా, మానసికంగా నలిగిపోవడం తగదన్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి, కుటుంబంతో ఆనందంగా గడపాలని. కాదని ఎవ్వరైనా పందాలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్ట ప్రకారం శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు కృషి



ప్రయోగశాలలో నూతన ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

వట్లూరు (పెదపాడు) : విద్యార్థులలో పాఠశాల స్థాయి నుంచే సృజనాత్మకతను పెంపొందించేందుకు, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ ఎంతగానో తోడ్పడుతుందని వట్లూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి తెలిపారు. భారత ప్రభుత్వం 2017లో ప్రవేశపెట్టిన నీతి ఆయోగ్ అటల్ టింకరింగ్ ప్రయోగశాల కార్యక్రమాన్ని వట్లూరు కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి మాట్లాడుతూ 6 నుంచి 12వ తరగతి వరకు చదువులో నాణ్యత, విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే లక్ష్యంతో నీతి ఆయోగ్ అటల్ టింకరింగ్ మిషన్‌ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థుల చదువులో నాణ్యత, విద్యార్థులలో నైపుణ్యం పెంపు లక్ష్యంగా ఈ ప్రయోగశాలలో కార్యక్రమాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రయోగశాల ఏర్పాటుకు వట్లూరు గురుకుల పాఠశాలకు ఎంపికైందన్నారు. ఎంపికైన పాఠశాలకు మొదటి ఏడాది రూ. 12 లక్షలు నిధులు విడుదలవుతాయని, దీనిద్వారా 3డీ ప్రింటర్లు, రోబోటిక్స్, సెన్సర్ టెక్నాలజీ కిట్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇవి విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయన్నారు.

జూదం, కోడిపందాల నిర్వహణకు అనుమతుల్లేవు

పెదపాడు, జనవరి 3 : ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో కోడిపందాలు, పేకాటల నిర్వహణకు ఎవ్వరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ఆదేశాలను లెక్క చేయకుండా ఎవరైనా కోడిపందాలు, జూదం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెదపాడు తహసీల్దారు జీజేఎస్ కుమార్, ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పెదపాడు బస్టాండ్ సెంటర్‌లో గ్రామ ప్రజలకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తున్నట్లయితే ఆ సమాచారాన్ని తెలియజేయాలని, వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు.

దివ్యాంగుల నడుమ ఎమ్మెల్యే ప్రభాకర్ జన్మదిన వేడుకలు



మేదినరావుపాలెంలో వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న చిత్రం

అప్పనవీడు (పెదపాడు) జనవరి 3 : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు పెదపాడు మండలం అప్పనవీడులోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల మధ్య బుధవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే చింతమనేని అభయాంజనేయస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, వీరపనేని రాజా, రావి ఆంజనేయప్రసాద్, మట్టా శ్రీనివాసరావు తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆశాజ్యోతి మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, వారి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్నానని, నాయకులు, కార్యకర్తల నడుమ పుట్టినరోజు వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.

వృద్ధులకు చీరల పంపిణీ

దెందులూరు, జనవరి 03 : ఎమ్మెల్యే ప్రభాకర్ నేతృత్వంలో నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మేదినరావు పాలెం గ్రామానికి చెందిన బాదంపూడి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ రమేష్‌బాబు 35 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లను అందజేశారు. కొవ్వలిలో గ్రామ టీడీపీ అధ్య క్షుడు కసుకుర్తి రామకృష్ణ, పేపర్‌రాజు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి చింతమనేనికి శుభాకాంక్షలు తెలిపారు. దీంతోపాటు కొవ్వలిలోని 100 మంది పేదలకు ప్రతినెల ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం చొప్పున ప్రతినెల పేదలకు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు.



బ్రాహ్మణ కార్పొరేషన్ చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ చింతమనేని

బ్రాహ్మణులు అన్నిరంగాల్లోనూ అభివృద్ధిని అందుకోవాలి

» ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి, జనవరి 3 : బ్రాహ్మణులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా మంజూరైన నాలుగు గ్రూపు రుణాల చెక్కులను ఎమ్మెల్యే ప్రభాకర్ లబ్ధిదారులకు బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగిలిన సామాజిక వర్గాలకు దీటుగా బ్రాహ్మణ సామాజికవర్గం కూడా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రుణాలను అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, బ్రాహ్మణ కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్, జిల్లా కో ఆర్డినేటర్ శర్మ, అర్చక సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆంజనేయకృష్ణ భట్టర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



దెందులూరు విజయనగేష్ కళాశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దెందులూరు, జనవరి 03 : విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తూ వారికి అర్థమయ్యేలా టీచర్లు విద్యను బోధించాలని మొదటిసారిగా ఆచరణలో చూపిన ఘనత దివంగత సావిత్రి బాయిపూలేకు దక్కుతుందని దెందులూరు విజయనగేష్ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం విజయనగేష్ కళాశాలలో సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి ఉపాధ్యాయులంతా సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ ులర్పించారు. దెందులూరులోని పలు పాఠశాలల్లో ఎంఈవో సింహాద్రి సత్యనారాయణ సావిత్రిబా యిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గోపాలపురం నియోజకవర్గం

గోపాలపురం - దేవరపల్లి - ద్వారకా తిరుమల - నల్లజర్ల

సావిత్రిబాయిపూలే సేవలు అభినందనీయం

ద్వారకాతిరుమల, జనవరి 3 : స్త్రీ విద్య అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి అభినందనీయమని మండల యూటీఎఫ్ అధ్యక్షుడు దేవానందరావు అన్నారు. ద్వారకాతిరుమల ఎంపీయూపీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవానందరావు మాట్లాడుతూ ప్రతీ మహిళ విద్యనభ్యసించేలా సావిత్రిబాయి పూలే కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు సీహెచ్.జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



ధర్నా చేస్తున్న కార్మికులు

'వేతనాలు చెల్లించాలి'

ద్వారకాతిరుమల, జనవరి 3 : తమకు ఇవ్వాల్సిన జీతాలను వెంటనే చెల్లించాలని తిమ్మాపురం సౌత్ స్టార్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు బొబ్బా కిషోర్, గొలుసు నాగేశ్వరరావు, బొప్పన కిరణ్, అక్కిన శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తమకు రావాల్సిన జీతాల తోపాటు ఇంక్రిమెంటు, బోనస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతాలు ఇవ్వాలని తమ పక్షాన నిలబడిన ఉద్యోగిని తీసివేయడం అమానుషమని, వెంటనే విధుల్లోకి ఆయనను తీసుకోవాలని కోరారు



పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

వైభవంగా స్వామి ఊరేగింపు

ద్వారకాతిరుమల, జనవరి 3 : వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా స్వామి, అమ్మవార్లు తొళక్కం వాహనంపై గ్రామ పురవీధుల్లో తిరుగాడుతూ భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరింపచేసి తొళక్కం వాహనంపై ఆశీనులు గావింపచేసి ప్రత్యేక పూజలు చేసి హారతులు ఇచ్చారు. అనంతరం తొళక్కం వాహనంపై గ్రామ పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

'మానవత' సాయం

ద్వారకాతిరుమల, జనవరి 3 : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అన్నారు. జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన లింగాల కుమారి తాటాకిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. బుధవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు వేల రూపాయలు, 25 కేజీల బియ్యం అందజేశారు. అదే గ్రామానికి చెందిన బుర్రకాయల శేషమ్మ కుమార్తె ఆల పాంజ షుగర్ వ్యాధితో బాధపడుతోంది. ఆమెకు 2 వేల 500 రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.

కార్మికుల హక్కుల కోసం కొత్త చట్టాల అమలు

▸▸ మంత్రి పితాని సత్యనారాయణ

దేవరపల్లి, జనవరి 3 : కార్మిక హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి కొత్త చట్టాలు రూపొందించాయని వాటిని అమలు చేస్తున్నామని కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. బుధవారం సాయంత్రం దుద్దుకూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, లేబర్ డిపార్ట్‌మెంట్, ఇతర అధికారుల వేధింపులు కార్మికులకు లేకుండా ఉండేందుకు గాను కొత్త చట్టాలు ఉపయోగపడతాయన్నారు. గౌరీపట్నం ప్రాంతంలోని క్వారీ కార్మికుల గురించి తమ వద్ద పూర్తి సమాచారం లేనందున ఈఎస్ఐ ఆసుపత్రినిర్మించలేకపోతున్నామన్నారు. చట్టాలు సక్రమంగా అమలు జరిగేందుకు ఎన్‌ఫోర్స్ మెంట్‌ను ఏర్పాటు చేసి అందరికీ న్యాయం చేస్తామన్నారు. కార్మికుల మాన, ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉండటం వలన ఎప్పటికప్పుడు చట్టాలను మారుస్తున్నామని, అసంఘటిత రంగాల సంక్షేమం కోసం చంద్రన్నబీమాను ప్రవేశపెట్టామన్నారు. 18 నుంచి 70 సంవత్సరాల లోపు కార్మికులు మరణిస్తే రూ.5లక్షలను తక్షణం ఇస్తున్నామన్నారు. సహజమరణానికి కూడా సొమ్ము చెల్లిస్తున్నామని అయితే సహజమరణం విషయంలో కొన్ని అవకతవకలు జరిగి నకిలీ ధృవపత్రాలను సృష్టించి సొమ్ములు తీసుకుంటున్న విషయాలు తమ దృష్టికి రావడం వలన వారికి కూడా పోస్టుమార్టం చేయాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సహజంగా మరణించిన 7400 మందికి రూ.2లక్షల చొప్పున బీమాను పంపిణీ చేశామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనరసింహరావు, మండల దేశం పార్టీ అధ్యక్షుడు కొయ్యలమూడి చినబాబు, సర్పంచ్ సౌధామని తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ

వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తున్నాం

▸▸ మంత్రి కేఎస్ జవహర్

నల్లజర్ల : రాష్ట్రంలో వ్యవసాయన్ని లాభాసాటిగా మార్చేందుకు ప్రభుత్వ అనేక సంస్కరణలు చేపడుతోందని ఎక్సైజ్ శాఖ మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలు బుధవారం నల్లజర్ల,అనంతపల్లిలో ఎంపీపీ జమ్ముల సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జవహర్, జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా రైతులకు సబ్సీడీపై టాక్టర్లు, ఇతర యంత్ర సామగ్రి అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గృహం లేని వారికి లక్షా 50వేలు రుణం ప్రభుత్వం అంద జేస్తోందన్నారు. త్వరలో ఇళ్ళస్థలాలకు భూసేకరణ చేసి ఇల్లు లేని వారికి పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల నుంచి పెళ్లి కానుకగా ఎస్సీలకు రూ.40వేలు,బీసీలకు రూ.35వేలు, మైనార్టీ క్రైస్తవులకు రూ.50వేలు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్,తహసీల్దార్, పి.పద్మావతి,నల్లజర్ల సర్పంచ్ యలమాటి శ్రీనివాసరావు,స్మార్ట్ విలేజ్ భాగస్వామి కండెపు వెంకటరత్నం,ఏవో సోమశేఖర్,అనంతపల్లి ఉపసర్పంచ్ మద్దిపాటి నరసింహరావు,ఆత్మచైర్మన్ గన్నమని కృష్ణమోహన్, డైరెక్టర్ బోమ్మిరెడ్డి గాంధీ,నల్లజర్ల మాజీ సర్పంచ్ మల్లిపూడి కృష్ణరావు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు అందజేస్తున్న మంత్రి జవహర్

ఉపకార వేతనాల అందజేత

గోపాలపురం, జనవరి 3 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో నమోదైన ప్రతీ ఫిర్యాదుకు తక్షణ పరిష్కారం లభిస్తుందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం జగన్నాధపురంలో సర్పంచ్ కొఠారు నాగరత్నం అధ్యక్షతన ఎంపీడీవో కెఆర్ఎస్.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమిలో 8 మందికి రేషన్ కార్డులు, 33 మందికి పింఛన్లు, 87 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. అధికారులకు 37 ఫిర్యాదులు అందాయి. కరగపాడు గ్రామంలో సర్పంచ్ తేలే వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈవోపీఆర్‌డీ జీవీ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమిలో ముగ్గురికి రేషన్‌కార్డులు, 11 మందికి పింఛన్‌లు, 17 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. చెరుకమిల్లి గ్రామంలో సర్పంచ్ ఉండవల్లి కాశీఅన్నపూర్ణ అధ్యక్షతన తహసీల్దార్ ఎన్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హు లైన వారికి రేషన్‌కార్డులు, పెన్షన్‌లు అందజేశారు.

భోజనం ప్లేట్ల అందజేత

నల్లజర్ల : నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన వసంతాడ మరియమ్మ తాను పని చేసిన ప్రభుత్వ హైస్కూల్‌ను అభివృద్ధి చేసేందుకు తమ వంతు సాయంగా భోజన పేట్లు అందించి పలువురి మన్ననలు పొందారు. బుధవారం పోతవరం హైస్కూల్ విద్యార్థులకు 200 బోజన పేట్లు, స్టాండ్స్, వంటకు కావలసిన సామగ్రిని టీడీపీ మండలాధ్యక్షుడు ఏలేటీ సత్యనారాయణ,పీహెచ్‌సీ అభివృద్ధి కమీటీ చైర్మన్ రావూరి వెంకటరమణ చేతుల మీదుగా హెచ్‌ఎం.యోహాన్‌కు అందజేశారు. అదే విధంగా ప్రకాశరావుపాలెం హైస్కూల్ విద్యార్థుల కోసం రూ.10వేలతో డిజిటల్ స్క్రీన్ కొనుగోలు చేసి అందజేశానని మరియమ్మ తెలిపారు.

కోడిపందాలపై దాడి

నల్లజర్ల : నల్లజర్లలో కోడిపందాలు నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేసి అరెస్ట్ చేసినట్టు ఎస్.ఐ సీహెచ్ చంద్రశేఖర్ తెలిపారు.గురువారం రాత్రి కోడి పందాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం రావడంతో ఎస్.ఐ తన సిబ్బందితో దాడి చేసి 13 మందిని అరెస్టు చేసి ఆరు కోడి పుంజులు, రూ.21300నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుదే

▸▸ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

▸▸ వాడవాడలా జన్మభూమిత

దేవరపల్లి, జనవరి 3 : సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి-మాఊరు కార్యక్రమని గోపాలపురం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సంగాయిగూడెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు పెద్దకొడుకులా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదుకుంటున్నారన్నారు. ఒక్క రూపాయి ఆదాయ వనరు లేకుండా రాష్ట్రాన్ని విడదీసినా సంక్షేమ కార్యక్రమాల అమలులో తమ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనర్సింహరావు, ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, ఇమ్మణ్ణి సూరిబాబు, కరుటూరి శ్రీనివాసు, కుసులూరి శ్రీనివాసు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు

ప్రజలకు జవాబుదారీతనం

ద్వారకాతిరుమల, జనవరి 3 :ప్రజలకు జవాబుదారీతనంగా ఉండడం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అన్నారు. మండలంలో జి.కొత్తపల్లి, దొరసానిపాడు, కొమ్మర గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అందరికీ సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నవారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని అన్నారు. జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే వేదిక జన్మభూమి-మాఊరు కార్యక్రమమని అన్నారు. సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకే వచ్చారని అన్నారు. దొరసానిపాడు గ్రామంలో బంజరుభూమిలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రజలు వినతులు అందజేశారు.

అన్నదాన పథకానికి రూ.50వేలు విరాళం



జంగారెడ్డిగూడెం, జనవరి 3 : గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి అన్నదాన పథకానికి ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామానికి చెందిన వడ్లమూడి వెంకటరత్నం, నాగమణి దంపతులు రూ.50 వేల విరాళాన్ని ఆలయ ఈవో పెన్మెత్స విశ్వనాథరాజు చేతుల మీదుగా దేవస్థానంకు బుధవారం అందజేశారు. చైర్మన్ రంగరాజు, ఈవో పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నేడు స్వచ్ఛ సర్వేక్షణ్..

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : పట్టణంలోని గంగానమ్మ గుడి సెంటర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నగర పంచాయతీ కమిషనర్ కొండలరావు తెలిపారు. దీనిలో భాగంగా 500 మంది విద్యార్థులు, పట్టణ ప్రజలతో బహిరంగ సభ, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు.

7 నుంచి ఛండీహోమం

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : రాజులకాలనీలోని శ్రీదత్త వెంకయ్యస్వామి ఆశ్రమంలో ఈనెల 7, 8, 9వ తేదీల్లో ఛండీ హోమ సహిత విశేష హోమాలు, కోటి వత్తుల దీపోత్సవం నిర్వహిస్తామని ఆశ్రమ నిర్వాహకుడు డాక్టర్ టి.కేశవరావు తెలిపారు. మైసూరు దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీదత్త విజయానంద తీర్థస్వామీజీ ఆశీస్సులతో ఆశ్రమంలో ప్రతీ నెల అష్టమి నాడు చండీ హోమం నిర్వహిస్తున్నామన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులు ప్రగళ్లపాటి వెంకట్రామయ్య 9490755166, కేశవరావు 9346833444, నాగసూరి బాలు 9866816941 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పోలియో నిధి సేకరణ

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : పోలియో రహిత సమాజం కోసం రోటరీ చేస్తున్న కృషిలో సామాజిక బాధ్యతగా తమ భాగస్వామ్యం ఎంతో సంతృప్తిని ఇస్తుందని స్థానిక శ్రీవేంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ సింగిరెడ్డి సత్యనారాయణ అన్నారు. బుధవారం స్కూల్‌లో పోలియో నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు రోటరీ విశేష సేవలు అందిస్తుందన్నారు. పోలియో నిధిగా సేకరించిన రూ.7వేల నగదును రోటరీ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్లు గర్రె శ్రీధర్, కానూరి నాగేశ్వరరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కెఎల్ఎన్ ధనకుమార్ పాల్గొన్నారు.

వేధింపుల కేసు నమోదు

జంగారెడ్డిగూడెం టౌన్, జనవరి 3 : విద్యార్థినిని వేధించిన వ్యక్తిపై జంగారెడ్డిగూడెం పట్టణంలో కేసు నమోదైంది. ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం ఓ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న ఒక విద్యార్థినిని కోడూరి రవితేజ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడని విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

సినిమాలు

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	హలో
సౌభాగ్య	ఆక్సిజన్
,, స్క్రీన్-2	కేరాఫ్ సూర్య
శ్రీ పద్మ	ఇఈ
శ్రీ రాజరాజేశ్వరి	ఎంసీఏ

మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే

» జయంతి వేడుకల్లో పలువురు వక్తలు

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులను సత్కరించి, సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆధునిక భారతదేశంలో మొదటి తరం స్త్రీవాది సావిత్రిబాయిపూలే అని, దేశ సాంఘిక సంస్కరణ ఉద్యమంలో ఆమె పాత్ర అద్భుతమని టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త దాసరి శ్యామ్‌సుందరశేషు అన్నారు. మండలంలోని శ్రీనివాసపురం గ్రామ రైజర్స్ యూత్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ సేవారత్న అవార్డు గ్రహీత ఆకుమర్తి రామారావు మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుపై శ్రద్ధ వహించి మంచి లక్ష్యాలను సాధించాలన్నారు. సంఘ సంస్కర్త, జ్యోతిరావుపూలే అవార్డు గ్రహీత డీకేడీ.సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావుపూలే, ఎన్టీఆర్ విగ్రహాలను స్కూల్‌లో ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

● శ్రీనివాసపురం ఎంపీపీ పాఠశాల హెచ్ఎం పంగం శ్రీనివాసరావు నేటి మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శమన్నారు. అనంతరం ఆమె చరిత్రను విద్యార్థులకు వివరించారు.

● **మైసన్నగూడెం జన్మభూమిలో..**

స్త్రీలు విద్యావంతులైతేనే కుటుంబం అభివృద్ధి సాధ్యమని తద్వారా గ్రామం, రాష్ట్రం, దేశం జ్ఞానవంతమైన సమాజం ఏర్పడి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. మండలంలోని మైసన్నగూడెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ముందుగా సావిత్రిబాయి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని కరుటూరి అరుణ కుమారిని సత్కరించారు.కార్యక్రమంలో సర్పంచ్ కుర్రు భవాని, ఎంపీటీసీ మద్దుగిరాజా రాణి, ఉప సర్పంచ్ పులపాకుల సత్యనారాయణ, హెచ్ఎం నాగమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం..



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం టౌన్, జనవరి 3 : ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. బుధవారం మండలంలోని శ్రీనివాసపురం, అక్కంపేట గ్రామాల్లో తహసీల్దార్ జీవీవీ.సత్యనారాయణ, మైసన్నగూడెం, పట్టెన్నపాలెం గ్రామాల్లో ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్‌లు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, రైతు, డ్వాక్రా రుణ మాఫీ పత్రాలను అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన పలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, దాసరి శేషు,సర్పంచ్‌లు కుర్రు దుర్గాభవాణి, గంధం గోపాలకృష్ణ, పోల్నాటి వాణీ కిరణ్మయి, పసుపులేటి మోహనవాణి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ పరిధిలో.. 5, 6, 7, 8 వార్డుల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి పాల్గొని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నూతనంగా మంజూరైన కొత్త పింఛన్‌లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ముప్పిడి వీరాంజనేయులు, చాబత్తుల మరియ, కోలా కామేశ్వరి, లొట్టి రాజేశ్వరి, జన్మభూమి ప్రత్యేక అధికారి అమ్మాజి, కమిషనర్ కెవి.కొండలరావు, టీపీవో లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల ధర్నా

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం జంగారెడ్డిగూడెం డివిజన్ విద్యుత్ శాఖా కార్యాలయం ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ విద్యుత్ సంస్థలలోకి విలీనం చేసుకుని డిపార్ట్‌మెంటే నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడి వినతిపత్రాన్ని డీఈ రవికుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ జేఏసీ చైర్మన్ మధుబాబు, కన్వీనర్ రమణమూర్తి, హారతి, చంద్రశేఖర్, బి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కృపామణికి ఉత్తమ మహిళా ఉపాధ్యాయ పురస్కారం

కుక్కునూరు, జనవరి 3 : కుక్కునూరు కేజీబీవీ ప్రత్యేక అధికారిణిగా పని చేస్తున్న జె.కృపామణి ఉత్తమ మహిళ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. రూ.10వేల నగదు, ట్యాబ్, బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ క్రమంలో కృపామణిని మండలంలో ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అభినందించారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

కుక్కునూరు, జనవరి 3 : గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం హేమంత్ డిమాండ్ చేశారు. బుధవారం కుక్కునూరులో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో సరైన వసతి, సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను ఆంధ్రలో కలిపిన అనంతరం విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చదువులకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్ యాసిన్, చినరాజు, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమిలో గిరిజన సంఘాల నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్

సమస్యల తక్షణ పరిష్కారం కోసమే గ్రామసభ

వేలేరుపాడు, జనవరి 3 : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి నిర్దేశించిన వేదికే జన్మభూమి అని తహసీల్దార్ రవికుమార్ అన్నారు. గ్రామ సభలను బహిష్కరిస్తే సమస్యలు పరిష్కారం కావని ఆయన అన్నారు. బుధవారం కటుకూరిలో ఏర్పాటు చేసిన జన్మభూమి గ్రామసభను అడ్డుకునేందుకు చూసిన గిరిజన సంఘాల నాయకులను ఉద్దేశించి పై విధంగా వ్యాఖ్యానించారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై గిరిజన సంఘాలు ఆందోళనలు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే మంగళవారం కొయిదా గ్రామంలో గ్రామసభను బహిష్కరించారు. బుధవారం కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించగా తహసీల్దార్ సర్దిచెప్పారు. చివరకు గిరిజన సంఘాల నాయకులు, వైసీపీకి చెందిన కటుకూరి సర్పంచ్ ధనలక్ష్మి కూడా గ్రామసభ నుంచి వెళ్ళిపోయారు. అనంతరం గ్రామసభను నిర్వహించిన అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ముగ్గుల పోటీ, కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, ఈవోఆర్‌డీ శ్రీహరి, ఎస్ఐ మధువెంటరాజ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రేపు నన్నయలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబ్ మేళా

జంగారెడ్డిగూడెం, జనవరి 3 : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సారధ్యంలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, వికాస సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనందశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రియదర్శినీ కళాశాలలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా 30కార్పొరేట్ సంస్థలను రప్పించి శుక్రవారం రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కారెం శివాజీ ప్రత్యేక శ్రద్ధ వహించడంతో 2వేల మంది ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఈ మేళా జరుగుతుందన్నారు. పదో తరగతి నుంచి పీజీ చేసిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులందరూ ఈ జాబ్‌మేళాకు అర్హులన్నారు. కార్యక్రమంలో కాటం డేవిడ్, ఐజి, తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో దరఖాస్తుల వెల్లువ

కుక్కునూరు, జనవరి 3 : కుక్కునూరు మండలంలో అమరవరం, తొండిపాక గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. ప్రధానంగా రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్‌ల కోసం దాదాపుగా 500 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీపీఐ నాయకులు వెంకటాచారి, కొన్నే లక్ష్మయ్య పోలవరం పరిహారం అన్ని గ్రామాలకు వర్తింపజేయాలని కొత్తగా మరుగుదొడ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పోలవరం పరిహారం జాబితాలో స్థానికంగా ఉంటున్నప్పటికీ తమ పేర్లు గల్లంతయ్యాయని పలువురు వాపోయారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో పాల్గొన్నారు.

కొవ్వూరు నియోజకవర్గం

కొవ్వూరు రూరల్ - తాళ్లపూడి - చాగల్లు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

చాగల్లు, జనవరి 3: మండలంలోని బ్రాహ్మణగూడెం గ్రామం రామలింగేశ్వర భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంఘ సభ్యుల చేతులమీదుగా 100 మందికి పైగా వృద్ధులకు వీటిని అందజేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో భవన నిర్మాణ కార్మికులు దుప్పట్లు పంపిణీ చేసినట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు గద్దే గోవింద్, జే రామకృష్ణ చెప్పారు. అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నేడు కలవలపల్లి, చిక్కాలలో జన్మభూమి మాఊరు

చాగల్లు, జనవరి 3: మండలంలోని కలవలపల్లి, చిక్కాల గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో కే పురుషోత్తమరావు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జరిగే గ్రామసభల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

ఆపన్నులకు మానవత ఆర్థికసాయం

ప్రక్కిలంక(తాళ్ళపూడి): ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యంగా మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ పనిచేస్తున్నదని అదృక్షులు సీహెచ్ ఆంజనేయులు అన్నారు. ప్రక్కిలంక గ్రామానికి చెందిన కూలీ కోన నానారాయణరావు ఇటీవల మృతిచెందాడు. మృతుడి అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందజేయాలని మానవతా సంస్థ శాశ్వత దాత పచ్చిపులుసు బాబ్జి కోరిక మేరకు సంస్థ ఆర్దిసాయం అందజేయడానికి ముందుకు వచ్చింది. బుధవారం మృతుడు భార్య అప్పాయమ్మకు ఆర్థిక సాయంగా రూ 3వేలు నగదును సంస్థ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో బాబ్జి, రీజనల్ డైరక్టరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరు ఆర్టీసీ సమాచారం

- ❖ హైదరాబాద్ (బిహెచ్ఈఎల్) (సూపర్ లగ్జరీ) రాత్రి 9.50
- ❖ ఇచ్చాపురం (అల్ట్రా డీలక్స్) ఉదయం 8.00
- ❖ విజయవాడ (ఎక్స్‌ప్రెస్) (వయా పోలవరం, జంగారెడ్డిగూడెం) మధ్యాహ్నం 2.30
- ❖ భద్రాచలం (ఎక్స్‌ప్రెస్) ఉ.6.20

ఆర్టీసీ ఎంక్వయిరీ : 08813-231514

ఉచిత వైద్య సేవ

కొవ్వూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అనంతరం 4గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 9గంటల వరకు డ్యూటీ డాక్టర్ వైద్య సేవలందిస్తారు. ప్రతీ రోజూ కనీసం 250 మంది రోగులు వైద్య సేవలు పొందుతారు. ఆసుపత్రిలో సేవల సమాచారం కోసం 08813-231450 నెంబర్‌లో సంప్రదించాలి.

జన్మభూమిని విజయవంతం చేయాలి

▸▸ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కేఎస్ జవహర్

తాళ్ళపూడి, జనవరి 3 : కొవ్వూరు నియోజకవర్గంలో జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో తొలిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఎక్సైజ్ శాఖా మంత్రి కేఎస్ జవహర్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయచౌదరి ఆనందం వ్యక్తం చేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలనకు జిల్లా కలెక్టరు భాస్కర్ బుధవారం తాళ్ళపూడి వచ్చిన సందర్భంగా ఆయన రాకకు ముందు తాళ్ళపూడి ఏటిగట్టు సమీపంలో ఇటీవల ఏర్పాటు చేసిన వినాయక గార్డెన్స్ లే అవుట్ ప్రదేశాన్ని, గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు వారంతా ఇరు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం గార్డెన్స్ లే అవుట్ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. కలెక్టరు చేరుకున్న అనంతరం రెండు ప్రదేశాలను కలెక్టరు కు చూపించారు. రెండు ప్రదేశాలను చూసిన కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు. ఏజేసీకి ప్రణాళికను ముందస్తుగా కలెక్టరు వివరించారు. ఏర్పాట్లు సక్రమంగా నిర్వర్తించాలని ఆయనకు సూచించారు. అనంతరం మంత్రి, చౌదరి మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గంలో నిర్వహించే జన్మభూమి మా ఊరు కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొనడానికి విశేష కృషిచేశామన్నారు. ఈనెల 8న ముందుగా పోలవరం చేరుకుంటారన్నారు. అనంతరం తాళ్ళపూడిలో జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని మాట్లాడతారన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను డిజిటల్ సిస్టమ్ ద్వారా ప్రారంభించే అవకాశం ఉందన్నారు.



ముఖ్యమంత్రి పర్యటనను ఏర్పాట్లపై డీఎస్పీతో మాట్లాడుతున్న మంత్రి జవహర్

గట్టి బందోబస్తు చేపట్టాలి

●ముఖ్యమంత్రి పర్యటలనకు గట్టిబందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీ వెంకటేశ్వరరావును మంత్రి జవహర్ ఆదేశించారు. విఐపీల రాకపోకలకు రెండు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏటిగట్టు నుంచి అదనపు ర్యాంపును ఏర్పాటు చేసి వచ్చేపోయే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యయలం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ప్రజలు, అభిమానులు, డ్వాక్రామహిళల వాహనాలను పార్కింగ్‌కు కేటాయించాలన్నారు. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి కార్యక్రమాలన్ని విజయవంతం చేయాలని సూచించారు.

నాయకులు సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న జన్మభూమి కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి చౌదరి పిలుపునిచ్చారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్ళపూడిలో జన్మభూమి కార్యక్రమానికి తొలిసారిగా వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అందరూ ఘనస్వాగతం పలకాలన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సుమారు పదివేలకు పైగా ప్రజలు హాజరవుతారన్నారు. అందుకు తగిన విధంగా హెలీప్యాడ్‌ను, స్టాల్స్‌ను, వాహనాలకు పార్కింగ్‌కు ప్రదేశాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. గోపాలపురం, పోలవరం, తాళ్ళపూడి, కొవ్వూరు, చాగల్లు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు వచ్చేలా స్థానిక నేతలు సహకరించాలన్నారు. ప్రజలనుద్దేంచి సీఎం బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తారన్నారు.



పోచవరం జన్మభూమిలో ముగ్గులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారిణి గౌసియాబేగమ్

పంచాయతీ కార్యాలయాలు కిటకిట

పోచవరం(తాళ్ళపూడి) : జన్మభూమి మా ఊరు కార్యక్రమాలతో పంచాయతీ కార్యాలయాలు కిటకిటలాడాయి. మండలపరిధిలో 11 పంచాయతీలలోనూ జన్మభూమి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముందగా ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించిన అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముగ్గుల పోటీలు, వ్యాసరచనల పోటీలు ఆటల పోటీలు ఉపాధ్యాయులు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ ప్రకారం బుధవారం పోచవరం పంచాయతీ సమీపంలో సర్పంచ్ కొండేపాటి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథా ప్రత్యేకాధికారిణి గౌసియాబేగమ్ పాల్గొన్నారు. పేదలకు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరించారు. త్వరలో చంద్రన్న సంక్రాతి వేడుక కానుకలు అందజేస్తామన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ముగ్గుల పోటీలను తిలకించారు. అనంతరం కొత్తగా మంజూరైన 36 పింఛన్లు, 3 రేషన్ కార్డుల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.చంద్రన్న బీమా పథకంలో బాధిత కుటుంబసభ్యులకు రూ30 వేలు, అదే పథకంలో డ్వాక్రా మహిళల కుటుంబసభ్యులలో 33 మంది విద్యార్థులకు రూ 39 వేలు మంజూరు పత్రాలను అందజేశారు. రెవెన్యూ శాఖ, మండలపరిషత్ అభివృద్ధి శాఖకు పింఛన్లు, రేషన్‌కార్డులు కోరుతూ వందల సంఖ్యలో వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, ఎంపీటీసీ శీలబోయిన కృష్ణ, సొసైటీ అధ్యక్షుడు దుగ్గిరాల శ్రీనివాస్, చలపాటి ప్రకాష్, ఎంపీడీవో జీ జ్యోతిర్మయి, గృహనిర్మాణశాఖ ఈఈ ఈ పేరయ్య, డీఈఈ ఎన్ఎస్ ప్రకాశరావు, ఏఈ రామారావు, ఐసీడీఎస్ సీడీపీఓ రాజశేఖర్, ఏవో రత్నప్రభ, సూపరువైజర్లు ఆవారోహిణి, గరగ రేవతి, వైద్యులు చంద్రశేఖర్, డీటీ స్వరాజ్యం, ఏఎస్ఓ వెంకట్, వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ ముప్పవరం గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో కే పురుషోత్తమరావు

ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయంసమృద్ధిని సాధించాలి

చాగల్లు, జనవరి 3: ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని, స్వయంసమృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు ఎంపీడీవో కే పురుషోత్తమరావు అన్నారు. బుధవారం మండలంలోని ఊనగట్ల, ఎస్ ముప్పరవం గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. వీటిని ఆసరా చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. తహసీల్దార్ ఎం. మెరికమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వరలక్ష్మి, సర్పంచ్‌లు మెరిపో ఫణీంద్ర, రేలంగి సత్యవతి, ఎంపీటీసీలు గన్నమని పార్థసారథి, డి వెంకటరావు, కారింకి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఏపుగంటి సూరిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు కోడూరి ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు నందిగం హరినాథ్, గారపాటి కృష్ణ, రేలంగి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆరోగ్యమే ఆనందం

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం ఆనందం అనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్సు ద్వారా సభికులనుద్దేశించి మాట్లాడారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

సంక్షిప్తంగా



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కొవ్వూరు రూరల్: పండుగ పేరుతో కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కె. విజయకుమార్, పట్టణ ఎస్సై ఎస్ఎస్ఎస్ పవన్‌కుమార్‌హెచ్చరించారు. మండలంలోని ఆరికి రేవుల గ్రామంలో సర్పంచ్ చావా పాపారావు అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు, పేకాట, గుండాట వంటి జూదా క్రీడలు గ్రామాల్లో నిర్వహించకుండా ప్రజలు సహకరించాలన్నారు.

ఏబీఎన్ కళాశాలలో రక్తదాన శిబిరం

కొవ్వూరు: రక్తదానం చేయడం ద్వారా దాతతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్షించవచ్చని ఏబీఎన్ మరియు పీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు అన్నారు. ఈ నెల 4వ తేదీన కళాశాలలో ప్రభుత్వ వైద్యవిధాన పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, ఔత్సాహికవంతులు స్వచ్ఛందంగా పాల్గొన్ని రక్తదానం చేయవచ్చాన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
కొవ్వూరు : 94900 86600
తాళ్లపూడి : 94410 87274
చాగల్లు : 94404 15499

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 22296

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11543

నేతలు విభేదాలు వీడి.. మంత్రికి అండగా ఉండాలి

» టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాకర్ల బ్రహ్మాజీ పిలుపు

కొవ్వూరు టౌన్, జనవరి 3: కొవ్వూరు నియోజకవర్గ టీడీపీలో వర్గవిభేదాలు లేవని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాకర్ల బ్రహ్మాజీ అన్నారు. బుధవారం కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మూడు మండలాలు, పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొంతమంది నాయకులు మంత్రి జవహర్‌పై సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతూ పార్టీకి తీవ్ర నష్టం కలుగ చేస్తున్నారన్నారు. సమస్యలు ఉన్నట్లయితే సామరస్యంగా పరిష్కరించుకోవాలని రోడ్డెక్కడం తగదన్నారు. ఏఎంసీ చైర్మన్ వేగి చిన్నా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా ఉందని గుర్తు చేశారు. పెండ్యాల అచ్చిబాబు ఆధ్వర్యంలో నాయకులంతా కలిసికట్టుగా మంత్రి జవహర్‌కు మద్దతు పలకాలన్నారు. వైస్ చైర్మన్ దుద్దుపూడి రాజారమేష్ మాట్లాడుతూ దళిత మంత్రిపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎక్కడో కర్నూలులో ఉన్నవారికి నియోజకవర్గ అభివృద్ధి కనిపించదన్నారు. నిజమైన టీడీపీ కార్యకర్తలైతే నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతూ ప్రజాభిమానాన్ని చూరగొన్న మంత్రికి మద్దతిచ్చి అండగా నిలవాలన్నారు. వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పొట్రు శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో మంత్రిపై విమర్శలు సిగ్గుచేటన్నారు. ఇల్లూరు బాబ్జి మాట్లాడుతూ తాళ్లపూడి మండల నాయకులమని కొంతమంది మంత్రిపై బురద జల్లుతున్నా రన్నారు. ఇకనైనా తమ పద్ధతి మార్చుకోనట్లయితే వారిపై, వెనుక ఉండి నడిపిస్తున్నవారిపై క్రమశిక్షణచర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పొట్రు సిద్దు, వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, యనమదల సుబ్రహ్మణ్యం, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మద్దుకూరి రవిప్రసాద్, మురుకొండ రమేష్, రాయపాటి సుబ్బారావు, వరిగేటి కాంతారాజు, బొడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జవహర్‌కు మద్దతు పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



కొవ్వూరులో నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీస్ కార్యకర్తలు

ఎమ్మార్పీఎస్ నేతల నిరసన

కొవ్వూరు టౌన్: మంత్రి జవహర్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీస్ అధ్యక్షుడు బి. సంజయ్ అన్నారు. బుధవారం జవహర్ నివాసం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ 13 జిల్లాల మాదిగలకు పెద్దదిక్కుగా ఉంటూ అన్నివర్గాల వారికి అందుబాటులో ఉంటున్న మంత్రిపై అవాస్తవ ఆరోపణలు మానుకోవాలన్నారు. ఆరోపణలు ఇంతటితో ఆపకుంటే రాష్ట్రంలోని మాదగలంతా ఏకతాటిపైకి వచ్చి ఆయనకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా యువసేన అధ్యక్షుడు ఉప్పలపాటి నెపోలియన్, సిర్రా శ్రీనివాస్, బుంగా సునీల్‌దత్, లంకా శ్యామ్, కొడమంచిలి సూరి, మందపల్లి సురేష్, జొన్నకూటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరంలో విద్యార్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రత్యేకాధికారి రేఖారాణి

జన్మభూమి స్ఫూర్తితో అభివృద్ధి

కొవ్వూరు రూరల్, జనవరి 3: భవిష్యత్తు తరాలు గొప్పగా చెప్పుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి అన్నారు. బుధవారం మండలంలోని ధర్మవరంలో ఎంపీడీవో ఎ. రాము అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వి. రేఖారాణి ముఖ్య అతిథిగా పాల్గొని సభను నడిపించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీదూరి రాణి, ఉప సర్పంచ్ కలగర గంగారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పెనకనమెట్ట గ్రామంలో తహసీల్దార్ కె. విజయకుమార్ అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మెద వియ్యపురాజు, ఉప సర్పంచ్ ముత్యాల రాంబాబు, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఈవోఆర్డీ కె. జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరు పట్టణంలో జన్మభూమి సభలో సంక్షేమ పథకాలను అందిస్తున్న నియోజకవర్గ పరిశీలకులు రాయపాటి రంగారావు, చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జన్మభూమి

కొవ్వూరు టౌన్, జనవరి 3: ప్రజల సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమని నియోజకవర్గ పరిశీలకులు రాయపాటి రంగారావు అన్నారు. బుధవారం పట్టణంలోని 4, 5, 6 వార్డులలో చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అధ్యక్షతన జన్మభూమి సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాధారాణి మాట్లాడుతూ గత జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులను, వాటి పరిష్కారానికి తీసుకొన్న చర్యలను వివరించారు. స్థానికుల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వార్డు సభ్యులు బొంతా శ్యామ్, పెనుమాక జయరాజులు స్థానిక సమస్యలను వివరించారు. కమిషనర్ టి. నాగేంద్రకుమార్, మాట్లాడుతూ స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మ భూమి సభలను నిర్వహిస్తోందన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లు, స్కాలర్‌షిప్‌లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ దుద్దుపూడి రాజారమేష్, కౌన్సిలర్లు పాతాళ చంద్రకళ, కమిడి పోశమ్మ, కంఠమణి విజయలక్ష్మి, మారిశెట్టి రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జవహర్‌పై పూర్తిస్థాయి విచారణ జరపాలి

» వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త కొయ్యే మోషేన్‌రాజు

కొవ్వూరు టౌన్, జనవరి 3: ప్రశాంతంగా ఉండే కొవ్వూరును హత్యారాజకీయాలకు అడ్డాగా మారుస్తున్నారని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొవ్వూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్రమశిక్షణ కలిగిన పార్టీ టీడీపీ అని కార్యకర్తలకు భద్రత ఉందంటూ పదేపదే చెబుతారని, దానికి విరుద్ధంగా కొవ్వూరులో టీడీపీ నాయకులు హత్యలు చేయించే స్థాయికి ఎదిగారన్నారు. ఇసుక, మట్టి, మద్యం అన్నింటినీ దోచుకుంటున్నారన్నారు. టీడీపీ కౌన్సిలర్ పాకా గోపాలకృష్ణ హత్య నుంచి మొన్న జరిగిన గంధం బుజ్జిబాబు హత్యలే నిదర్శనమన్నారు. సాక్షాత్తూ మంత్రి జవహర్ తమ పార్టీ కార్యకర్తలపై దౌర్జన్యం చేశారని పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టి ర్యాలీ నిర్వహించడం బాధాకరమన్నారు. రాజ్యాంగం, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నేత మోషేన్‌రాజు

నేడు జన్మభూమి - మా ఊరు సభలు

నిడదవోలు, జనవరి 3 : పట్టణంలో 4వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుంచి 5,6 వార్డులకు టక్కరిబాబాపేట ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 8వ వార్డు రొంగల అమ్మిరాజు మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 9వ వార్డు అమ్మ హాస్పటల్ వీధిలో జన్మభూమి మాఊరు సభలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ కోరారు.

ప్రజల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

నిడదవోలు, జనవరి 3 : ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఒక బాధ్యతగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణ మూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డు శాంతినగర్ కిరాణా మర్చంట్స్ వద్ద, 7వ వార్డు విద్యానగర్ పార్కు వద్ద, 17వ వార్డు మున్సిపల్ కార్యాలయం వద్ద జన్మభూమి మా ఊరు సభలు నిర్వహించారు. సభలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమం పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే పెద్ద పండుగ అని అన్నారు. ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మోహన్‌రావు, వైస్ చైర్మన్ పి.సాయిబాబా, కౌన్సిలర్స్ పువ్వల రతీదేవి, నందిగం సుబ్బారాయుడు, భాస్కర్ల రాజారామ్‌మోహన్‌రాయ్, కారింకి నాగేశ్వర రావు, కమిషనర్ జి.కృష్ణమోహన్, పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

నిడదవోలు రూరల్ - జనవరి 3 : ప్రజా సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజల వద్దకు చేర్చేందుకే జన్మభూమి మాఊరు సభలు నిర్వహిస్తున్నామని పర్యవేక్షణాధికారి, మహిళ, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కమిషనర్ అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కాటకోటేశ్వరం, తిమ్మ రాజుపాలెం, అట్లపాడు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి మాఊరు గ్రామ సభలను బుధ వారం నిర్వహించారు. తిమ్మరాజుపాలెం గ్రామసభలో పాల్గొన్న అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మెరుగైన సేవలు అందిం చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రేషన్‌కార్డులు, గృహ రుణాలు, ఇళ్ళ స్థలాలు, పింఛన్లు తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్, వెం కట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు పోలి మాటి వీరాస్వామి, మరపట్ల శ్రీరామమూర్తి, ఎంపీటీసీలు పాటంశెట్టి ప్రభావతి, వైఎస్ ఎంపీపీ యాళ్ళ రాఘవులు, కార్యదర్శులు ఎస్‌కె ఖాసీంసాహెబ్, ఎం.పెద్దిరాజు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

సంక్షిప్తంగా

గర్భిణులకు సీమంతాలు

తిమ్మరాజుపాలెం(నిడదవోలు రూరల్) జనవరి 3 : పండంటి బిడ్డకు జన్మనిచ్చి తల్లీ బిడ్డ క్షేమంగా ఉండాలని మహిళ, శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కమిషనర్ అరుణ్‌కుమార్ అన్నారు. తిమ్మరాజుపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులకు బుధవారం మాత, శిశు అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో సీమంతం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించుకోవడం ద్వారా ఆర్థిక లాభం కలుగుతుందన్నారు. తల్లీబిడ్డల ఆరోగ్యానికి అంగన్‌వాడీలు చేస్తున్న కృషిని అభి నందించారు. కార్యక్రమంలో సీడీపీవో కోరాడ సత్యవతి, సూపర్‌వైజర్ లక్ష్మి, వైఎస్ ఎంపీపీ పాల్గొన్నారు.

వేదింపుల కేసు నమోదు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) జనవరి 3 : భర్త, అత్త మామలు వేదిస్తున్నారని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడదవోలు మండలం కోరుమామిడికి చెందిన వంగా సాయి మణిదీపకు తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన వంగా సురేష్‌కుమార్ రెడ్డికి 2016లో వివాహమైంది. రెండు నెలలు సజావుగా సాగిన అనంతరం భర్త సురేష్‌కుమార్‌రెడ్డి తనను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నాడని, అతనికి అత్త పార్వతి, మామ సత్తిరెడ్డి కూడా సహకరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. ఎస్.ఐ డి. రవికుమార్ ధర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడి

శెట్టిపేట (నిడదవోలు రూరల్) జనవరి 3 : పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. నిడదవోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిడదవోలు మండలం శెట్టిపేటలోని నంగాలమ్మ గుడివద్ద పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1060 స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేశామని ఎస్సై జి.సతీష్ తెలిపారు.

పరిశుభ్రతతో దంతక్షయం దూరం

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) జనవరి 3 : నిత్యం దంతాలను శుభ్రప రుచుకోవడంతో నోటి దుర్వాసన నివారించ వచ్చని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కూచిపూడి వీర వెంకట రామారావు అన్నారు. తిమ్మరాజుపాలెంలో నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో విష్ణు డెంటల్ కళాశాల వైద్యులచే ఉచిత దంత వైద్య శిబిరం నిర్వ హించారు.



కోరేగావ్‌లో దళిత యువకుడి హత్యను నిరసిస్తూ ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా

నిడదవోలు, జనవరి 3 : మహారాష్ట్రలో కోరేగావ్ పోరాటం జరిగి రెండు వందల సంవత్సరాల పూర్తయిన సందర్భంగా నిర్వ హించిన ర్యాలీలో దళిత యువకుడిని హత్య చేయడం అమానుషమైన చర్యని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జువ్వల రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని చర్చిపేట యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. జువ్వల రాంబాబు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్ర స్తుతం దళితులపై జరుగుతున్న దాడులను అరికటలేకపోయిందన్నారు. కార్యక్రమంలో అంబటి వెంకటరమణ, జి.దానియేలు, గండి శ్రీనివాసరావు, యు. శ్రీను, సిహెచ్ డొనాల్డ్, అక్కాబత్తుల శివసత్యా నందం, ఎ.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దళితసేన ఆధ్వర్యంలో

రాష్ట్ర దళితసేన ఆధ్వర్యంలో నిడదవోలు మండల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం పట్టణంలోని బుద్ధభవన్‌లో సమావేశం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు అంబటి భాస్కరరావు మాట్లాడుతూ కోరేగావ్ పోరాటం జరిగి రెండు వందల సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో వ్యతిరేక వర్గం జరిపిన దాడులలో దళిత యువకుడు మరణించాడన్నారు. ఇది చాలా దారుణమైన సంఘటన అని అన్నారు. దేశంలో దళితులపైనా, మైనార్టీలపైనా దాడులు రోజు రోజుకి పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీమ్ షరీఫ్, బి.నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్ అజీజ్, నక్కా నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

తివమ్మరాజుపాలెం(నిడదవోలు రూరల్) జనవరి 3 : తిమ్మరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ ఆధ్వర్యంలో రోటేరియన్ బండి వేణుగోపాలకృష్ణ ఆర్థిక సహకారంతో గురువారం ఉదయం 10 గంటలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షుడు కూచిపూడి వీరవెంకట రామారావు తెలిపారు.

ఉత్తమక్లబ్‌గా నిడదవోలు లయన్స్‌క్లబ్

నిడదవోలు, జనవరి 3 : పట్టణంలోని లయన్స్‌క్లబ్‌కు ఉత్తమక్లబ్ అవార్డు వరించిందని క్లబ్ అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇటీవల తణుకులో నిర్వహించిన లయన్స్ జోన్ సోషల్ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.వి.కిషోర్‌కుమార్ నిడదవోలు క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు పరి శీలించి అవార్డును అందజేశారన్నారు. కార్య క్రమంలో జోన్ చైర్‌పర్సన్ ఎమ్.నాగజ్యోతి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వంకా రవీంద్రనాద్, రీజనల్ చైర్‌పర్సన్ ఆర్.ప్రవీణ్‌చాంద్, ఎమ్. విమల్ కుమార్‌జైన్, బండి మల్లికార్జునరావు, కార్యదర్శి ఎస్.యు ముజీబ్, (మున్నా) కెఎస్ఎస్.రాము, రొంగల చెల్లారావు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాద విష సంస్కృతిలో కొట్టుకుపోకండి

ఐఎఫ్‌టీయూ నాయకులు

నిడదవోలు, జనవరి 3 : కార్మికులంతా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా నిలబడి పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎమ్.ధనరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని గణపతి సెంటర్‌లో ఉన్న ఆదర్శ ప్లాట్‌ఫామ్ రిక్షా యూనియన్ సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. సమావేశానికి యూ నియన్ అధ్యక్షుడు పిచ్చా సూర్యకిరణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న ఐఎఫ్ టీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ మద్యం అమ్మకాల లాభాల మత్తులో ములుగుతున్న పాలక వర్గాలు వారి లాభాల కోసం నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల మనోభావాలను రెచ్చ గొడుతున్నాయన్నారు. సామ్రాజ్యవాద విష సంస్కృతికి ప్రజలను ఆర్థికంగా బలి చేస్తున్నాయన్నారు. కార్మికవర్గం చైతన్యవంతమై వ్యసనాలకు దూరంగా ఉండి సామ్రాజ్యవాద విష సంస్కృతిని తరిమి కొట్టాలన్నారు. కార్య క్రమంలో లంకాడ గణపతి కోనేటి మల్లేషు, బంకపల్లి నాగేశ్వరరావు, అచ్చియ్య, నంగాలు, అబ్బులు, అబ్రహామ్, జగదీష్ పాల్గొన్నారు.

నేడు రావిమెట్ల , గోపవరం, సూరాపురంలో గ్రామ సభలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) జనవరి 3 : మండలంలోని రావిమెట్ల, గోపవరం, సూరాపురం గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే జన్మభూమి- మా ఊరు గ్రామ సభల్లో అధికారులు పాల్గొని ప్ర జల నుంచి వినతులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. శుక్రవారం కంసాలిపాలెం, విజ్జేశ్వరం, ఉనకరమిల్లి గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

నిడదవోలు, జనవరి 3 : దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యే మునీంద్ర అన్నారు. బుధ వారం పట్టణంలోని అంబేద్కర్ గ్రంథాలయంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బయ్యే మునీంద్ర మాట్లాడుతూ 1848 సంవత్సరంలోనే ఎన్నో పాఠశాలలు స్థాపించి ఎంతో మందికి విద్యను అందించిన ఘనత సావిత్రి బాయిపూలేకు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో నక్కా వెంకటేశ్వర్లు, అంబటి పుల్లారావు, మద్దాల శ్రీను, తాళాబత్తుల సురేష్, నక్కా సురేష్, మనోహర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ మాట్లాడుతూ పూలే దంపతులు అందరికి ఆదర్శమని వారు చేసిన సేవలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీడీ గంగా. దరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.లక్ష్మి, జువ్వల రాంబాబు, జి.రాజు, కె.ప్రదీప్, శ్రీనివాస్, కరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



సావిత్రిబాయిపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నరసాపురం నియోజకవర్గం

ఘనంగా ధనుర్మాసం పూజలు

మొగల్తూరు,జనవరి3 : మండలంలోని పలు దేవాలయాల్లో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు.బుధవారం 19వ ప్రవచనాన్ని పురస్కరించుకుని రంగనాయక స్వామికి దీపోత్సవం జరిగింది. రాజగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు సేకరించారు.



సంక్షిప్తంగా

బోదెల్లో నీటి మట్టం పెంచాలి

నరసాపురం రూరల్, జనవరి 3 : శివారు ప్రాంత భూములకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.మండలంలోని చిట్టవరం, గొంది శివారు వ్యవసాయ భూములకు సబ్‌ఛానల్స్ ద్వారా సక్రమంగా నీరందడం లేదన్నారు.దీని వల్ల ఇంకా దమ్ము చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించి ఛానల్స్ నీటి లెవల్స్‌ను పెంచాలని రైతులు గంగిశెట్టి, నాగేశ్వరరావు, శ్రీనువాస్, రామారావులు కోరారు.

రూ.5లక్షలతో స్లూయిజ్ తలుపులు

నరసాపురం, జనవరి 3 : మండలంలోని బియ్యపుతిప్ప ఈస్ట్‌కొక్కిలేరు స్లూయిజ్ తలుపులకు ప్రభుత్వం రూ.1.5లక్షలు, లక్ష్మణేశ్వరం గ్రామంలోని ముస్కేపాలెం స్లూయిజ్ తలుపులకు రూ.3.5 లక్షలు మంజూరైనట్టు ఏటిగట్టుల శాఖ ఏఈ సుబ్బారావు చెప్పారు. ఇప్పటికే ముస్కేపాలెం పనులు ప్రారంభమయ్యాయన్నారు. త్వరలో ఈస్ట్‌కొక్కిలేరు తలుపుల పనులు కూడా చేపడతామన్నారు.ఈపనులు పూర్తయితే సముద్రం ఆటుపోటులకు పంట పొలాలకు ముంపు ఉండదన్నారు.

పసలదీవిలో వైసీపీ సమావేశం

నరసాపురం రూరల్, జనవరి 3 : పసలదీవిలో బుధవారం వైసీపీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ నెల 9,10 తేదీల్లో మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చేపట్టే గడపగడపకు వైసీపీ, రచ్చబండ, పల్లే నిద్ర తదితర అంశాలపై నాయకులు చర్చించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు దొంగ మురళీ కృష్ణ, సర్పంచ్ కొట్టు వెంకట్రావు, వర్మ, పెద్దిరాజు, ఏడుకొండలు, రంగారావు, గుబ్బల రాధాకృష్ణ, కడలి రాంబాబు, పి.త్రిమూర్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

నరసాపురం రూరల్, జనవరి 3 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మండలంలోని సీతారాంపురంలో బుధవారం బీజీబీఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. సర్పంచ్ అయ్యప్ప నాయుడు అధ్యక్షత జరిగిన సభలో విద్యార్థులు పారిశుధ్యం, సంపూర్ణ ఆరోగ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమ్మాజీ, ఎంపీటీసీ డి.రత్నప్రసాద్ ఏఎన్ఎం బి.రేఖా నాయుడు, బి.కుసుమ కుమారి, జన్మభూమి కోఆర్డినేటర్ పి ఝాన్సీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై ఐస్‌ప్లాంట్‌లు

నరసాపురం టౌన్, జనవరి 4 : తీర ప్రాంత మత్స్యకారులకు 50 సబ్సిడీపై ఐస్‌ప్లాంట్‌ను అందిస్తున్నట్టు మత్స్య శాఖ ఏడీఈ రమణకుమార్ తెలిపారు. ఐస్ ప్లాంట్ రెండు టన్నుల సామర్థ్యం కలిగి ఉంటాయన్నారు.మత్స్యసంపద నిల్వ చేసుకునేందుకు ఈ ప్లాంట్లు ఎంతగానో ఉపయోగపడాయన్నారు. మత్స్యకారులు దరఖాస్తు చేసుకుంటే సబ్సిడీపై యూనిట్‌ను మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

శాశ్వత పరిష్కారం చూపండి..

- నరసాపురం స్టీమర్ రోడ్డు ప్రయాణికులకు తప్పని పాట్లు
- బ్యాంకు వల్ల ట్రాఫిక్ నిలిచిపోతోందని ఆవేదన

నరసాపురం, జనవరి 3 : నరసాపురం స్టీమర్ రోడ్డులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. బ్యాంకు వద్ద పార్కింగ్ స్థలం లేకపోవడంతో బ్యాంకుకు వస్తున్న ఖాతాదారులు రోడ్డుపైనే వాహనాలు నిలుపుదల చేస్తున్నారు.ఈకారణంగా ప్రధాన రోడ్డుపై తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయి.నిత్యం బ్యాంకు వద్దకు వందలాది మంది ఖాతాదారులు వస్తుంటారు. నెల మొదటి వారం రద్దీ మరి ఎక్కువగా ఉంటోంది. మెయిన్ బ్రాంచ్ కావడంతో తీర ప్రాంతం నుంచి వచ్చే ఖాతాదారుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటోంది. అయితే ఈ బ్యాంకు వద్ద సరైన పార్కింగ్ లేదు.. వెనుకభాగంలో పేరుకు మాత్రమే పార్కింగ్ ఉంది.అది బ్యాంకు ఉద్యోగులకే సరిపోదు. ఇటు పార్కింగ్‌ను చూపిస్తూ ఎటువంటి బోర్డు ఉండదు. దీంతో చాలా మందికి పార్కింగ్ ఉందన్న విషయం తెలియదు. ఈ కారణంగా బ్యాంకు వచ్చే ఖాతాదారులంతా రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. కార్లపై బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు కూడా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో కార్లు, ఆటోలు, లారీలు బ్యాంకు సమయంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే కష్టంగా ఉంటోంది. బ్యాంకు ఖాతాదారులు పార్కింగ్ చేసిన వాహనాలు అడ్డువచ్చి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. దీంతో అత్యవసర సమయాల్లో ఈ మార్గం గుండా వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్టీమర్ రోడ్డు కావడంతో ఇటు తూర్పు గోదావరి నుంచి రేవు దాటి వచ్చే ప్రయాణికుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటోంది. వీరంతా ఈ మార్గం ద్వారానే వెళ్తారు. గతంలో ఈ సమస్యపై అనేక ఫిర్యాదులు రావడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. రోడ్డుపై పార్కింగ్ చేసే వాహనదారులకు పెనాల్టీలు విధించేవారు. అయితే మళ్లీ సమస్య మొదటికొచ్చింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బ్యాంకు ఖాతాదారులు, వాహనదారులు కోరుతున్నారు.



బ్యాంకు వద్ద నిలిచిపోయిన ట్రాఫిక్

వ్యాపారాలకు ఇబ్బందిగా ఉంది

ప్రకాశ్, మెడికల్ దుకాణం



బ్యాంకు వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేయడం వల్ల వ్యాపారాలు చేసుకునేందుకు ఇబ్బందిగా ఉంటోంది.పలుమార్లు వాహనదారులకు విన్నవించినా సమస్య మాత్రం పరిష్కరం కావడం లేదు.. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. లేదంటే మా వ్యాపారాలకు ఇబ్బందిగా ఉంటోంది..

నో పార్కింగ్ బోర్డులు పెడతాం

చంద్రశేఖర్, పట్టణ ఎస్ఐ



స్టీమర్ రోడ్డులో బ్యాంకు వద్ద ఎటువంటి వాహనాలు పెట్టకుండా నో పార్కింగ్ బోర్డులు పెడతాం. గతంలో పోలీస్ సిబ్బందిని నియమించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చూశాం. ఇటు బ్యాంకు అధికారులు కూడా రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలుపుదల చేయకుండా చర్యలు తీసుకోవాలి. బ్యాంకు స్థలంలో పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలి..

బండి ముత్యాలమ్మ హుండీ ఆదాయం రూ.15 లక్షలు

మొగల్తూరు, జనవరి 3 : తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 19 రోజుల కాలానికి గాను రూ.15లక్షల 17వేల 525 నగదు, 20 గ్రాముల బంగారం, 286 గ్రాముల వెండి ఆభరణాలు వచ్చినట్టు ఆలయ ఈవో నల్లూరి సతీష్ కుమార్ తెలిపారు. ఈ లెక్కింపులో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ దాసరి అమ్మాజీ బాబి, ఉత్సవ కమిటీ చైర్మన్ బొక్కా వెంకట్రావు, ట్రస్ట్ బోర్డు, ఉత్సవ కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు కొపనాతి పల్లయ్య, తిరుమాని తాతయ్య, మాజీ చైర్మన్‌లు దాసరి చిట్టిబాబు, కేకేఎస్, కడలి మధుసూదనరావు, దేవాదాయశాఖ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం



సంక్రాంతి సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే

మొగల్తూరు, జనవరి 3 : అభివృద్ధి, సంక్షేమం,సంతృప్తే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలిపారు. బుధవారం పేరుపాలెం సౌత్ గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరే రాష్ట్రంలోనూ లేని విధంగా రైతాంగ రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమం, సంతృప్తే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. పేరుపాలెం సౌత్‌లో గడచిన మూడేళ్లలో 69 శాశ్వత పనులను రూ.16.91 కోట్లు వెచ్చించి పూర్తి చేశామన్నారు. పేరుపాలెం సాగరతీరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులను ఆయన వివరించారు. రానున్న మరి కొద్ది రోజుల్లో రూ.109 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టెందుకు ప్రతిపాదనలు రూపొందించామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మేళం బన్ను, కవురు ముత్యాలరావు, జడ్పీటీసీ గబ్బల నాగరాజు, ఎంపిపి కత్తిమండ ముత్యాలరావు, వైఎస్ ఎంపీపీ అంద్రాజు రామన్న, మండల ప్రత్యేకాధికారి సంకు మురళీ కృష్ణ, తహసీల్దార్ శ్రీపాద హరినాథ్, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐ పల్లికొండ డేవిడ్ రాజు పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నా,పెద్దా

సావిత్రి భాయి పోరాటాలు చిరస్మరణీయం

మొగల్తూరు, జనవరి 3 : సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిభాయి పూలే 184వ జయంతిని మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలపల్లి గ్రామంలో ఆరోగ్య వర్షిణి సంస్థ, మొగల్తూరు యూటీఎఫ్ కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సావిత్రి భాయి జీవిత విశేషాలు, కులవ్యవస్థ, అస్పృశ్యత, మహిళల జీవిత హక్కులు, పితృస్వామిక వ్యతిరేక విధానాలపై ఆమె చేసిన పోరాటాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయురాళ్లను ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకురాలు ఎస్.సుమంగళి, ప్రధానోపాధ్యాయురాలు బాల నాగమణి, నాగిడి రాంబాబు, ఉపాధ్యాయురాళ్లు ఉషామాధవి, ఎం.శ్రీదేవి, ఏ.సుజాత, పి.కృష్ణకుమార్, ముత్యాలపల్లికి చెందిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా పంట బోదె పూడిక పనులు

మొగల్తూరు, జనవరి 3 : సాగు నీటి ఇబ్బందులను అధిగమించేందుకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు. దాళ్వా పంట మొదట్లోనే నీటి కష్టాలు రావడంతో స్వచ్ఛందంగా పనులు చేపట్టి పొలాలకు నీరందేలా చర్యలు చేపట్టారు.. మొగల్తూరు పంచాయతీ పరిధిలో 45 డీపీ చానల్ బోదె పూడుకుపోవడంతో నీరు నిలిచిపోయింది. అసలే డెల్టా తీరం కావడంతో రెండవ పంటకు నీటి ఎద్దడి తప్పదు..అలా అని దాళ్వాసాగు చేయకుంటే పొలాలు చవుడు బారిన పడే ప్రమాదముంది..ఎలాగైనా పొలాలకు నీరు తెచ్చుకోవాలని బుధవారం ఎక్స్‌కవేటర్ తీసుకొచ్చి సొంత డబ్బుతో పూడిక తీయించుకున్నారు.. ప్రతి ఎకరాకు సాగునీరందేలా చర్యలు తీసుకున్నారు..



పంట బోదె పనులు జరుగుతున్న దృశ్యం

నేటి జన్మభూమి గ్రామసభలు

నరసాపురం టౌన్, జనవరి 3 : పట్టణంలోని 9,10,11,12,14 వార్డుల్లో గురువారం జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రమణ తెలిపారు. ఎమ్మెల్యే మాధవనాయుడు, చైర్‌పర్సన్ రత్నమాల ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఆయా వార్డుల ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. అలాగే మండలంలోని సీతారాంపురం, నార్త్, రాజు గారి తోట, మల్లవరం లంక గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు. సభలకు ఎమ్మెల్యే మాధవ నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. గ్రామస్తులు హాజరుకావాలని ఆయన కోరారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

» ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం టౌన్, జనవరి 3 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. బుధవారం పట్టణంలోని 4, 6 వార్డుల్లో నిర్వహించిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు తొలగించాలన్న ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు మాత్రం నిలుపుదల చేయకుండా అందరికీ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివన్నారు. జన్మభూమి సభలకు అన్నిశాఖల అధికారులు విధిగా హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.



డ్వాక్రా మహిళలకు రూ.1.05 కోట్ల చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు, చైర్‌పర్సన్ రత్నమాల

త్వరలో గంటాలమ్మ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు

గంటాలమ్మ భూముల విషయంలో కొన్ని న్యాయపరమైన సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. వాటిపై ఇప్పటికే సబ్‌కలెక్టర్ అధికారులతో చర్చించినట్లు చెప్పారు. సమస్యలు తొలగిన వెంటనే గంటాలమ్మ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో రూ.10లక్షలతో కమ్యూనిటీ హాల్, పిర్ల భవనంకు రూ.4.50 లక్షలు మంజూరు చేసి త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. చైర్‌పర్సన్ రత్నమాల మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు తండ్రిలా పనిచేస్తున్నారన్నారు. చంద్రన్న బీమా, పింఛన్లు వంటి సంక్షేమ పథకాలను నూరుశాతం అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సభలో టైలర్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. గర్భిణులకు సీమంతాలు చేశారు. డ్వాక్రా గ్రూప్‌లకు రూ.1.05 కోట్ల రుణాల చెక్కును అందించారు. కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పొత్తూరి రామరాజు, వీసీ పొన్నాల నాగబాబు, ప్రత్యేకాధికారి వెంకట్రావు, కౌన్సిలర్లు పతివాడ పద్మ, ఆరేటి వేణు, శ్రీదేవి, సుల్తానా, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మ, పతివాడ మార్కండేయులు, జక్కం శ్రీమన్నారాయణ, అంబటి ప్రకాష్, కాగిత వెంకటేశ్వరరావు, భూపతి బాబ్జీ, ఎండీ మౌలాలీ, కోరాడ పాపారావు, బుల్లెట్ రాజు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

10 టన్నుల జింక్ సిద్ధం

నరసాపురం టౌన్, జనవరి 3 : పట్టణ, మండలంలోని రైతులకు ఉచితంగా జింక్‌ను అందించనున్నట్లు ఏవో గంగాధర్ తెలిపారు. ప్రస్తుతం కార్యాలయంలో 10 టన్నుల జింక్ అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు జింక్ కావాలని 150 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. పట్టాదార్ పుస్తకం, ఆధార్ కార్డులను కార్యాలయంలో సమర్పిస్తే రైతులకు ఉచితంగా జింక్ బ్యాగ్‌లను అందిస్తామని ఏవో తెలిపారు.

సబ్సిడీపై బరకాలు

నరసాపురం టౌన్, జనవరి 3 : సబ్‌డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలు సాగుచేసే ఎస్సీ రైతులకు సబ్సిడీపై బరకాలను అందిస్తున్నట్లు ఆ శాఖ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. మొత్తం డివిజన్‌కు 150 బరకాలు వచ్చాయన్నారు. ఇప్పటికే 100 బరకాలను రైతులకు అందించామన్నారు. కావాల్సిన రైతులు రూ.2,500 చెల్లించి బరకాలను పొందాలన్నారు.

కొత్తగా 7 మెరైన్ బోట్లు

నరసాపురం టౌన్, జనవరి 3 : సముద్రంపై వేట సాగించే మత్స్యకారులకు ప్రభుత్వం కొత్తగా 7 మెరైన్ బోటులను మంజూరు చేసినట్లు మత్స్యశాఖ అధికారి డాక్టర్ ఏడుకొండలు తెలిపారు. వీటిని సబ్సిడీపై అందిస్తామన్నారు. బోటు విలువ రూ.5లక్షలు ఉంటుందన్నారు. సబ్సిడీ రూపంలో రూ.2.50లక్షలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. కావాల్సినవారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

52 అంగన్‌వాడీలకు భవనాలు మంజూరు

నరసాపురం టౌన్, జనవరి 3 : డివిజన్ పరిధిలో కొత్తగా 52 అంగన్‌వాడీలకు భవనాలు మంజూరైనట్లు ఐసీడీసీ ప్రాజెక్టు అధికారిణి ఇందిర చెప్పారు. ఇప్పటికే కొన్ని భవనాలను నిర్మించినట్లు తెలిపారు. డివిజన్‌లో మొత్తం 278 అంగన్‌వాడీలు ఉండగా వీటిలో 36 సొంత భవనాలు, 161 అద్దె భవనాలు, మరో 81 ఇళ్లు, కమ్యూనిటీ హాళ్ల వద్ద కొనసాగుతున్నాయన్నారు. మార్చి నెలాఖరు నాటికి అన్ని భవన నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

అన్నసమారాధన

నరసాపురం టౌన్, జనవరి 3 : స్థానిక రాజగోపాలస్వామి ఆలయంలో బుధవారం అన్నదాన కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధనకు సుమారు 300 మంది భక్తులు విచ్చేసి స్వామి వారి ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముద్రగళ్ళ బాబు, లీలాప్రసాద్, అదినారాయణ, రంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ పనులు ప్రారంభం

నరసాపురం టౌన్, జనవరి 3 : స్థానిక యర్రమిల్లి కాంప్లెక్స్ పనులను ఎట్టకేలకు అధికారులు ప్రారంభించారు. ఏడాది క్రితం శిథిలావస్థకు చేరిందని కాంప్లెక్స్‌ను తొలగించారు. భవనం డిజైన్, నిధుల కొరతతో పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుతం రూ.50 లక్షలతో ఎనిమిది దుకాణాలను నిర్మిస్తున్నారు.

స్వర్ణాంధ్ర విద్యార్థుల ప్రతిభ

నరసాపురం రూరల్, జనవరి 3 : ఇటీవల వైఎన్ కళాశాలలో జరిగిన విద్యుత్ పరిరక్షణ, పొదుపు వారోత్సవాల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నవ్య పద్మిని, మైఖేల్, దుర్గా భుజంగరావు, మౌనిక వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విద్యార్థులను బుధవారం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.రమేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ కీర్తకుమార్, కోశాధికారి కేవీ స్వామి, డైరెక్టర్ ఎ.శ్రీహరి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.శ్రీనువాస కుమార్, డాక్టర్ టి.మధు అభినందించారు.

పంచాయతీల పర్యవేక్షణ

నరసాపురం టౌన్, జనవరి 3 : సబ్‌డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలు ఆయా పంచాయతీల పర్యవేక్షణలో ఉంటాయని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఇందిర తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందించే ఆహార పదార్థాలు, కేంద్రాల నిర్వహణపై ఎప్పటికప్పుడు పంచాయతీ సభ్యులకు, నోటీస్ బోర్డుల్లో నమోదు చేస్తున్నామన్నారు. దీనివల్ల పారదర్శకత ఏర్పడుతుందన్నారు.

ఆరోగ్యంపై ర్యాలీ

నరసాపురం రూరల్, జనవరి 3 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అధ్వర్యంలో బుధవారం లిఖితపూడి, సరిపల్లి, దర్భరేవు, పీఎం లంక, పెదలంక గ్రామాల్లో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వరావు, కోఆర్డినేటర్ ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

నరసాపురం టౌన్, జనవరి 3 : మండలంలోని ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుతున్న 800 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలె అందిస్తున్నట్లు ఐకేపీ మేనేజన్ సీహెచ్ రాజేష్ తెలిపారు. ఒక్కొక్క విద్యార్థికి రూ. 1,200 చొప్పున ఇస్తామన్నారు. జన్మభూమి సభల్లో విద్యార్థులకు మంజూరు పత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు.

దళితవాడల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నరసాపురం రూరల్, జనవరి 3 : దళితవాడల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మాధవనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని సరిపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సబ్‌ప్లాన్ నిధులు రూ.25 కోట్లతో సరిపల్లి, మల్లవరంలంక, మల్లవరం, కొప్పర్రు, లిఖితపూడి గ్రామాల్లో సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. అదనంగా రూ.15 కోట్లతో అన్ని ప్రాంతాల్లో తాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి పరుస్తామన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహిస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్, పింఛన్లు, గృహాలు అందిస్తామన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులందించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాతాడి కనకరాజు, సర్పంచ్ కేదాసు రామకాసుమణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పటేల్‌నాయుడు, ఎంపీడీవో కన్నమనాయుడు, టీడీపీ నాయకులు వాతాడి ఉమా, కేదాసు యేగేంద్ర, సోడదాశి శ్రీధర్, మోసుగంటి శేఖర్, రేవు ప్రభుదాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ వాతాడి కనకరాజు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నరసాపురం రూరల్, జనవరి 3 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని ఎంపీపీ వాతాడి కనకరాజు అన్నారు. బుధవారం మండలంలోని కె.బేతపూడి, కొప్పర్రు గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని.. అభివృద్ధి, సంక్షేమం వివరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా జన్మభూమిని నిర్వహిస్తుందన్నారు. అనంతరం అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి, ఎంఈవో పుష్పరాజ్యం, సర్పంచ్‌లు జి.లక్ష్మిఫణి, కె.సుందరమ్మ, ఎంపీడీవో కన్నమనాయుడు, ఏవో గంగాధర్, ఎంపీటీసీలు పోతుమూడి రామలక్ష్మి, డి.రత్నప్రసాద్, సొసైటీ అధ్యక్షులు పోలిశెట్టి బాబా, పోతుమూడి ముసలయ్య, బుల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కబడ్డీ పోటీలు

నరసాపురం రూరల్, జనవరి 3 : జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం వైఎస్‌పాలెంలో స్కూల్ విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీలను సర్పంచ్ కూనపరెడ్డి రంగారావు ప్రారంభించి కాసేపు విద్యార్థులతో కలసి ఆడారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఎ.సత్యనారాయణ, లక్కు వీరస్వామి, పీఈటీ వరప్రసాద్, గ్రామస్తులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌స్టాండ్ ఏర్పాటు

నరసాపురం టౌన్, జనవరి 3 : పట్టణంలోని అల్లూరి కాంప్లెక్స్ అండర్ గ్రౌండ్‌లో కొత్తగా సైకిల్ స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. నిర్ణీత ధరలకే వాహనాల పార్కింగ్ సదుపాయాన్ని ఇందులో కల్పించారు. దీనివల్ల వాహనదారులకు పార్కింగ్ సమస్య తప్పింది. ఇప్పటి వరకు పార్కింగ్ లేకపోవడంతో దుకాణాల వద్దే సైకిళ్లు, ద్విచక్రవాహనాలు నిలుపుదల చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడేది.

బస్టాండ్‌లో ముంపు నివారణ పనులు ప్రారంభం

నరసాపురం టౌన్, జనవరి 3 : చిన్నపాటి వర్షానికే నీట మునుగుతున్న ఆర్టీసీ బస్టాండ్‌లో అధికారులు ఎట్టకేలకు నివారణ చర్యలు చేపట్టారు. బస్టాండ్ ప్రాంగణాన్ని ఎత్తు చేసే పనులకు శ్రీకారం చూట్టారు. ఈ కారణంగా బస్టాండ్‌లోని కొన్ని ప్లాట్‌ఫారాలను మూసివేశారు. సుమారు రూ.30 లక్షలతో పనులు చేపడుతున్నారు.

సీపీఎం ధర్నా

నరసాపురం రూరల్, జనవరి 3 : రేషన్ షాపుల్ని షాపింగ్ మాల్స్‌గా మార్చడాన్ని నిరసిస్తూ సీపీఎం అధ్వర్యంలో బుధవారం ఎల్‌బిచర్లలో ధర్నా నిర్వహించారు. నాయకులు జి.రామ్మోహన్‌రావు, సూర్యనారాయణ, పి.సత్యనారాయణ, జి.సత్యనారాయణ, బాబూరావు, రెడ్డి నాయుడు పాల్గొన్నారు.

రైతు బజారులో ధరలు

కిలోల్లో	రూ.
టమాట	14-00
వంకాయలు	30-00
బెండ	40-00
పచ్చిమిర్చి	32-00
కాకరకాయ	32-00
బీరకాయలు	38-00
క్యారెట్	50-00
బంగాళదుంప	15-00
ఉల్లి	25-40
చిక్కుడు	36-00
బీట్‌రూట్	32-00

రేపు మంత్రి లోకేష్ నియోజకవర్గంలో పర్యటన

పాలకొల్లు టౌన్, జనవరి 3: పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 5వ తేదీన నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే రామానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి లోకేష్ మధ్యాహ్నం ఒంటి గంటకు పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్‌కు చేరుకుంటారని, అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం యలమంచిలి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం పాలకొల్లు మండలంలో జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

సంక్షిప్తంగా



పరిహారం పంపిణీ

పాలకొల్లు రూరల్, జనవరి 3: ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బీమా పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ప్రీమియంలు క్రమం తప్పకుండా చెల్లించాలని దగ్గులూరు ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ పి. రాజేష్ కోరారు. మండలంలోని దగ్గులూరులో మూడు నెలలు క్రితం గుండుబోయిన సోమరాజు అనే కూలీ కరెంట్ షాకుతో మృతి చెందాడు. సోమరాజు ప్రధాన మంత్రి సురక్ష బీమా పథకంలో ఉన్నందున బీమా పరిహారం రూ. 2 లక్షలు మృతుని భార్య రాధాకుమారి పేరిట జమచేశారు. జమచేసిన బ్యాంక్ పాస్ బుక్‌ను బుధవారం రాధా కుమారికి అందజేశారు. మాజీ ఎంపీపీ అవతారం రాజు, జీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ పెన్షన్ల వితరణ

పాలకొల్లు అర్బన్, జనవరి 3: స్థానిక రంగమన్నారుపేటలోని గాయత్రి పెయింట్స్ షాపు వద్ద 25 మంది వృద్ధ పెయింటర్లకు రూ. 200 లు చొప్పన నెలవారీ పెన్షన్లను బుధవారం అందజేశారు. పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె జయ ప్రకాశ్ నారాయణ (జేపీ) లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు మెహతాజీ గుప్త ఈ పెన్షన్లు అందించారు. లయన్స్ సభ్యులు మల్లికార్జున రావు, వెంకటేశ్ వడయార్, ఆశపు సత్యనారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	హలో
శ్రీనివాస	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	టూ కంట్రీస్
శ్రీనివాసా డిజిటల్	10 (టెన్)
రంజని	సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
అడబాల 1	ఎంసీఏ
అడబాల 2	మళ్లీ రావా..
మారుతి	ఒక్క క్షణం

ఏడాది పొడవునా తాగునీటి వెతలే..

- రక్షిత మంచినీటి పథకాలున్నా ఫలితం సున్నా
- కలుషిత నీటితో నేరేడుమిల్లి గ్రామస్థుల వెతలు

యలమంచిలి, జనవరి 2: మండలంలోని నేరేడుమిల్లి గ్రామంలో ఏ కాలమైనా తాగునీటి ఎద్దడేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాహం తీర్చని రక్షిత మంచినీటి పథకాలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. తాగునీటి చెరువు ఆక్వా చెరువు నీటితో కలుషితమైందని, తాగునీటి కోసం పాలకొల్లు పట్టణం వచ్చి మినరల్ వాటర్ కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. చెరువు నీరు ఆక్వా చెరువుల నీటితో కలుషితం కాకుండా చూడాలని గతంలో ఎంతోమంది అధికారుల్ని కోరామని, జన్మభూమి కార్యక్రమాల్లో వినతి పత్రాలు


కలుషితమైన నేరేడుమిల్లి తాగునీటి చెరువు

ఇచ్చామని, అయినా అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి నోచుకోలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే వేసవిలో తాగునీటికి ఇంకెన్ని ఇబ్బందులు ఎదుర్కొంటామోనని గ్రామస్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి చెరువు ఉంది, రక్షిత మంచినీటి పథకం ఉన్నా తాగేందుకు చుక్కనీరు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి చెరువు నీరు కాలుష్యానికి గురి కాకుండా కాపాడి, రక్షిత మంచినీటి పథకాలు సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుని నీటి కొరతను తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వేసవిలోనైనా బాగుపడేనా

వేసవిలో త్రాగునీటికి మరింత ఇబ్బందిగా ఉంటోంది. రాబోయే వేసవిలో అయినా తాగునీరు అందేలా శాశ్వత పరిష్కారం చేస్తే ఇబ్బందులు తీరుతాయి.

-గుంటూరి నాగేశ్వరరావు, నేరేడుమిల్లి


స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్సీ అంగర, సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్

పాలకొల్లు రూరల్, జనవరి 3: ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. బుధవారం తిల్లపూడి, గవరపేట, అరట్లకట్ట గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. గవరపేట గ్రామ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలకు కోట్లాది రూపాయిలు కేటాయించి సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా అర్హులైనవారికి 46 లక్షల మందికి పింఛన్లు, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 6 లక్షల మందికి ఇళ్లు మంజూరు చేశారన్నారు. సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. జన్మభూమి సభలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ హెల్త్ సెంటర్‌ను, వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమం లో ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి, సర్పంచ్‌లు మళ్లా వెంకటరమణ, కత్తిమండ వీరయ్య, చింతపల్లి లక్ష్మి, టీడీపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడి విజయభాస్కర్, పాముల రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళులు


నివాళులర్పిస్తున్న దృశ్యం

యలమంచిలి, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. శిరగాలపల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయినులను సత్కరించారు. హెచ్‌ఎం సీతారామయ్య, అధ్యక్షులు క్రాంతికుమార్, కుడుపూడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు పోరాడాలి

- ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్నబాబు

యలమంచిలి, జనవరి 3: ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు మాదిగలు పోరాడాలని ఎమ్మార్పీఎస్ యలమంచిలి మండల ఇన్‌చార్జి పసుపులేటి చిన్నబాబు కోరారు. సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉపవాస దీక్షలకు మద్దతుగా బుధవారం సమితి మండల నాయకులు చిన్నబాబు ఆధ్వర్యంలో 3వ రోజు ఉపవాస దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ ప్రస్తుత శీతాకాల పార్లమెంట్ సమావేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్ష కమిటీని ఢిల్లీకి తీసుకువెళ్ళాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ ఉపవాస దీక్షలు చేపట్టడం జరిగిందని, దీనికి మద్దతుగా మండలంలోని మాదిగలంతా దీక్షకు మద్దతు పలకాలని కోరారు. అధికార పార్టీ ఎస్సీ వర్గీకరణకు చర్యలు చేపట్టకపోతే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. యలమంచిలి సమితి నాయకులు పాల్గొన్నారు.


సీమంతాలు చేస్తున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాజు తదితరులు

పథకాలు అందించేందుకే జన్మభూమి

- టీడీపీ ప్రధాన కార్యదర్శి జయరాజు

యలమంచిలి, జనవరి 3: సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలనే ఉద్దేశ్యంతోనే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు చేపడుతున్నట్టు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కిరిగడ్డ జయరాజు అన్నారు. బుధవారం అడవిపాలెంలో ఏర్పాటుచేసిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో రాష్ట్రం ఉన్నప్పటికీ ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపని ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎంపీపీ బొప్పన సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలన్నారు. జడ్పీటీసీ బోణం నాని, పింఛన్లు 5 రెట్లు పెంచడం, బడుగువర్గాలకు సంక్షేమ ఫలాలు తప్పక అందాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోడి అశోక్ కుమార్, ఎంపీటీసీ విస్సా సరస్వతి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీతల శ్రీనివాస్, మాతా రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. జయరాజు చేతులమీదుగా రైతు రుణమాఫీ బాండ్లను రైతులకు అందజేశారు. వడ్డిలంకలో సర్పంచ్ కడలి గోపాలరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.



అధికారికి సత్కారం

పాలకొల్లు అర్బన్, జనవరి 1: స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పక్టర్‌గా పని చేస్తున్న వీవీఎస్ఎన్ రాజును టెలికం జిల్లా జనరల్ మేనేజర్ కెఎస్ వరప్రసాద్ ఘనంగా సత్కరించారు. రెవెన్యూ బకాయిలు వసూలు చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసినందున ఈ సత్కారం జరిగింది.

పేదలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యం..

- సాగునీటి ఎద్దడి రానివ్వం
- ఎమ్మెల్యే రామానాయుడు



పొలంబాటలో కాలువ నీటి మట్టాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామానాయుడు

పాలకొల్లు టౌన్, జనవరి 3: ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించడమే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. బుధవారం స్థానిక 29వ వార్డులో కౌన్సిలర్ చందక ఉమాశైలజ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యడ్ల తాతాజీ మాట్లాడుతూ 2900 మందికి 69 ఎకరాల భూమి సరిపోతుందంటూ అప్పటి ప్రభుత్వం భూసేకరణ జరిపిందని, ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నాయకులు జి+1 సరికాదంటూ ధర్నాలు చేశారని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక జి+3 అంటూ ఏకంగా నలుగురికి కేటాయించడం సబబా అని ప్రశ్నించారు. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తులు అన్నింటికి ఒక్కొక్కరికి ఒక్కో ఇల్లు చొప్పున ఇవ్వాలంటే మరో 100 ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని, టీడీపీకి చిత్తశుద్ధి ఉంటే 100 ఎకరాలు సేకరించి విడివిడిగా గృహాలు పంపిణీ చేయాలని సవాల్ విసిరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకను వార్డు ప్రజలకు ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా స్థానిక 3, 4 వార్డుల్లో ఆయా కౌన్సిలర్ల అధ్యక్షతన సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ గాంధీ భగవాన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి, వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, మున్సిపల్ కమిషనర్ ఎ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సాగునీరిస్తాం..

పాలకొల్లు రూరల్, జనవరి 3: దాళ్వాలో రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. పొలంబాటలో భాగంగా మండలంలోని వడ్లవానిపాలెం, చింతపర్రు, భగ్గేశ్వరం గ్రామాల మీదుగా పంట కాలువలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునికీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో ముందస్తు సాగుకు రైతులను సిద్ధం చేశామని అన్నారు. అయితే శివారు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవమేనని వారికి కూడా ఏ విధంగా నీరు అందించాలో అధికారులతో చర్చిస్తున్నామన్నారు. గతంలో నీటి ఎద్దడి తలెత్తినా సమస్య పరిష్కరించామన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఉన్న శివారు భూములకు నీరందేలా ఇప్పటికే జిల్లా కలెక్టరుతో మాట్లాడటం జరిగిందని, ఇరిగేషన్ అధికారుతో చర్చించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట లంకలకోడేరు ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ సాయిరాజు, డీసీ చైర్మన్ ఉంగరాల నరసింహారావు తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా



అమ్మవారి జడలో దశావతారాలు

పాలకొల్లు అర్బన్, జనవరి 3: స్థానిక అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం ఆలయంలో స్వామి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆండాళ్ళమ్మ అమ్మవారి జడలో దశావతారాలతో కూడిన చిత్రాలను ప్రత్యేకంగా ఆలంకరించారు. తిరుప్పావై ప్రవచనాన్ని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు అనుమతి పొందిన మాజేటి సూర్యభవాని వినిపించారు. ఈ సందర్భంగా ఉదయం రేపాక సుధారాణి వీణాగానం వినిపించారు. అర్చకులు పూలపల్లి కృష్ణమాచార్యులు పాశుర విన్నపం వినిపించారు. కార్యక్రమాల్లో ప్రధానార్చకులు కేవీ శ్రీనివాసాచార్యులు, ఆలయ పాలక మండలి చైర్మన్ ఎం. శేషకిరణ్ గుప్త, ట్రస్టీలు, ఈవో జీ రామపెద్దింట్లరావు, ఉత్సవ కమిటీ సభ్యులు మాజేటి రాంబాబు, మామిడి వెంకటేశ్వరరావు, ఎన్వి కోటేశ్వరరావు, ఆర్ఎన్‌వీఆర్ ప్రవీణ్ భాను, యతీంద్ర, భక్తులు పాల్గొన్నారు.



యాప్‌పై అవగాహన కల్పిస్తున్న పట్టణ సీఐ బీ కృష్ణకుమార్

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌తో చోరీలకు చెక్

- పట్టణ సీఐ కృష్ణకుమార్
- విద్యార్థులకు అవగాహన

పాలకొల్లు అర్బన్, జనవరి 3: ఇంటికి తాళం వేసి దూర ప్రాంతానికి వెళ్ళవలసి వస్తే ఎన్ని రోజులు ఊరు వెళ్ళేది ముందుగా పోలీసులకు తెలియచేయడం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చునని పట్టణ సీఐ బి. కృష్ణకుమార్ తెలిపారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) ఏ విధంగా పనిచేస్తుంది అన్న అంశంపై స్థానిక ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ కేవీ కృష్ణ వర్మ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. సీఐ కృష్ణకుమార్ ముఖ్యవక్తగా మాట్లాడుతూ గ్రామాంతరం వెళ్ళవలసి వస్తే ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్న అనంతరం ఎప్పుడు వెళ్ళేది, వచ్చేదీ తేదీలు, సమయంతో యాప్‌లో అప్‌లోడ్ చేస్తే అది ఎస్పీ కార్యాలయానికి చేరుతుందని, అక్కడ నుంచి తమకు సమాచారం వస్తుందని, ఆ మేరకు తమ సిబ్బంది ఆ గృహానికి వెళ్ళి ఒక సీసీ కెమెరాను అమర్చడంతో పాటు ఎస్పీ కార్యాలయానికి అనుసంధానం అయ్యే విధంగా సాంకేతిక పరికరాలు అమర్చడం జరుగుతుందని, దీంతో గృహ యజమానులు తిరిగి ఇంటికి వచ్చేలోపుగా ఏవరైనా ఆఇంటిలో ప్రవేశించిన, ఏ విధమైన కదలికలు ఏర్పడినా తక్షణం ఎస్పీ కార్యాలయానికి సమాచారం అందుతుందన్నారు. సమాచారం తెలిసిన క్షణాల్లోనూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందుతుందని, దీంతో 10 నిముషాల లోపు ఆ గృహానికి పోలీసు సిబ్బంది వెళ్ళి దొంగలను పట్టుకుంటారని సీఐ బి కృష్ణకుమార్ వివరించారు.

మరో ముఖ్యఅతిథి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధిస్తామన్నారు పాలకొల్లు రూరల్ సీఐ కె రజనీకుమార్ మాట్లాడుతూ కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా విద్యార్థులు ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. కళాశాల పాలకవర్గ చైర్మన్ కొప్పు సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు మాటూరి నారాయణ మూర్తి, దర్శి శ్రీనివాసరావు గుప్త, రేపూరి సూర్యనారాయణ, పాలకొల్లు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె రజనీకుమార్ పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళులు

పాలకొల్లు, జనవరి 3: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాహిత్య అకాడమి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లోని సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెట్టెల రాజేష్, వెంకటేష్ వడయార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజానికి దూరంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీ కులాలను ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు వారికి విద్యనందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ బాబాజీ, ఉప్పలపాటి శ్రీనివాస్, వడ్డరపు శ్రీను, కోలాటి పెద్దిరాజు, డాక్టర్ వైనామగిరి, ఎం. చంద్రకళ, వర్ధనపు వాసు, దొమ్మేటి శ్రీనివాస్, వంజరపు శ్రీనివాస్, రాజా నారాయణ, పాసర్ల మహీందర్, ముద్దాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

256 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు

పాలకొల్లు, జనవరి 3: స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండు యూనిట్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రెండో రోజు లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే నిమ్మల ప్రారంభించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 256 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 26 మందికి ఆపరేషన్లు అవసరమవుతాయని, 30 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందించడంతో పాటు ఆపరేషన్లు అవసరమైన వారికి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దేవత రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీవీ రాధారమణ గుప్త, జీ జనార్ధన గుప్త, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు పీ రాజుబాబు, డాక్టర్ కె. రామనారాయణ, సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఫోన్ నెంబర్లు
పాలకొల్లు : 99854 11548,
పాలకొల్లు అర్బన్ : 97053 46813,
పాలకొల్లు టౌన్ : 99663 74187,
పాలకొల్లు రూరల్: 92485 25459,
యలమంచిలి: 94915 55894

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 22116

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 95509 54902

పోలవరం
నియోజకవర్గం

పోలవరం - కొయ్యలగూడెం - బుట్టాయిగూడెం - జీలుగుమిల్లి - టి.నరసాపురం

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

కొయ్యలగూడెం, జనవరి 3 : మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు సూచించారు. బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతిని కొయ్యలగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గొలిశెట్టి గంగాభవాని, చవల శేషారత్నం, కారంకి గణేష్, చిటికెన నాగార్జున, సుబ్బారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

గిరిజనుడి మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత..

బుట్టాయగూడెం, జనవరి 3 : మెత్తప్పకోట ట్రాక్టర్ ప్రమాదంలో గిరిజనుడి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏపీ గిరిజన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పోలోజు నాగేశ్వరరావు, తెల్లం రామకృష్ణ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పోలవరం మండలం మెత్తప్పకోటకు చెందిన గిరిజనులు మంగళవారం పోలవరంలో జరిగే సంతకు వెళ్లి తిరిగి వస్తుండగా అడవిలో ట్రాక్టరు తిరగబడి గిరిజనుడు మరణించగా.. పలువురు గాయపడినట్లు తెలిపారు. ప్రమాదానికి అధ్వాన్న రోడ్లే కారణమన్నారు. రోడ్ల దుస్థితిపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోలేదన్నారు. బాధిత గిరిజనుడి కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, గాయపడిన వారికి ప్రభుత్వమే పూర్తిగా వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు.

పాస్టర్స్ కార్యవర్గం ఎన్నిక

బుట్టాయగూడెం, జనవరి 3 : బుట్టాయగూడెం మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన ఎన్నికలో గౌరవాధ్యక్షుడిగా సీహెచ్ అలెగ్జాండర్, సలహాదారులుగా ఎం.జోసఫ్, కె.జార్జిముల్లర్, అధ్యక్ష, కార్యదర్శులుగా టి.పాల్, కె.డానియేలు, ఉపాధ్యక్షుడిగా పి.దావీదు, సహాయ కార్యదర్శిగా ఎస్.ఇస్సాక్, కోశాధికారిగా కె.పీటర్, కన్వీనర్‌గా ఎస్కే పాల్, మరో నలుగురు సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పాత్రికేయుడు తిలక్‌కు ఎమ్మెల్యే పరామర్శ

కొయ్యలగూడెం, జనవరి 3 : ఇటీవల పితృవియోగం పొందిన సీనియర్ పాత్రికేయుడు కేబీజీ తిలక్‌ను ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. ఆయన స్వగ్రామం గవరవరం వెళ్లి తండ్రి కంభంమెట్టు లక్ష్మణరావు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు హరిబాబు ఉన్నారు.

ట్రాక్టర్ తిరగబడి..

పోలవరం, జనవరి 3 : పోలవరం ఏజెన్సీలో ట్రాక్టర్ తిరగబడి ఓ వ్యక్తి మృతి చెందగా పలువురు తీవ్ర గాయాలపాలైన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. పోలవరం మండలం మెత్తప్పకోట గ్రామానికి వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి తిరగబడింది. ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న కొవ్వాసి రామయ్య (42) అక్కడకక్కడే మరణించగా ఆరుగురు గాయపడ్డారు. గాయపడిన వారిని పోలవరం వైద్యశాలకు తరలించగా వైద్యాధికారి మురళీకృష్ణ చికిత్స అందిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఎస్సై శ్రీహరిరావు తెలిపారు.

వచ్చేనెలాఖరుకు అందరికీ ఇళ్లు, స్థలాలు

» ఎమ్మెల్యే శ్రీనివాసరావు

బుట్టాయగూడెం, జనవరి 3 : వచ్చేనెలాఖరులోగా అర్హులైన గిరిజనులందరికీ ఎన్టీఆర్ గృహ పథకంలో ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు చెప్పారు. అలాగే ఇళ్ల స్థలాలను కూడా అందజేస్తామన్నారు. బుధవారం మండలంలోని రెడ్డిగణపవరం, అంతర్వేదిగూడెం పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు కోర్స బాలకృష్ణ, పూసం ముక్కమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో 1/70 చట్టం కారణంగా గిరిజనేతర పేదలకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల జారీని నిలుపుదల చేశారని, విజ్ఞప్తులు, ఒత్తిడులు వస్తున్నందున ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారన్నారు. జీలుగుమిల్లి-పోలవరం వరకు డబుల్ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. జన్మభూమి మొదటిరోజు సంక్షేమంపై చర్చ జరగ్గా బుధవారం ఆరోగ్యంపై చర్చించాలని ప్రభుత్వ ఆదేశించినట్లు చెప్పారు. ఏజెన్సీలో గిరిజనులకు మెరుగైన వైద్యం కోసం కొత్త ఆసుపత్రులు, వైద్యాధికారులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించడం వల్ల మరణాలు అదుపులో ఉన్నాయన్నారు. 70 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం వల్ల ఊరు, భూములు కోల్పోతున్న బెడదనూరు గిరిజనులు కోరిన చోట కాలనీలు, భూములు ఇస్తామని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాతి కానుకలు పంపిణీచేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. స్పెషలాఫీసర్ సి.మోహనరావు, ఎంపీడీవో ఎస్‌వీఎస్ ప్రసాద్, తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, ఈవోపీఆర్‌డీ జ్యోతి, హౌసింగ్ డీఈ రత్నరాజు, వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరరావు, ఎంపీటీసీలు అందుగుల ఫ్రాన్సిస్, వెట్టి పెంటమ్మ, టీడీపీ మండలాధ్యక్షుడు మొగపర్తి సొంబాబు, నాయకులు పాల్గొన్నారు. డివిజనల్ స్పెషలాఫీసర్ రాఘవయ్య రెడ్డిగణపవరం, అంతర్వేదిగూడెం గ్రామసభలను పరిశీలించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.


రెడ్డిగణపవరం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు

జన్మభూమి సభలను అడ్డుకున్న ఆదివాసీలు

బుట్టాయగూడెం, జనవరి 3 : బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడాన్ని నిరసిస్తూ ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళనలు రెండో రోజు కూడా కొనసాగాయి. రెడ్డిగణపవరం, అంతర్వేదిగూడెం పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి గ్రామసభలను ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు సమక్షంలోనే ఆదివాసీలు అడ్డుకున్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నా మిన్నకుండిపోయిన ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ఆందోళన బాట పట్టాలని ఐక్యవేదిక చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చితే గొడవలు తప్పవని తాను అనాడే ముఖ్యమంత్రికి చెప్పినట్లు తెలిపారు. అవసరమైతే ఆదివాసీ నాయకులను సీఎం వద్దకు తీసుకెళ్లి మాట్లాడిస్తానన్నారు. గ్రామసభల నుంచి ప్రజలను ఆదివాసీలు పంపించేసినా ఉన్న కొద్దిమందితోనే అధికారులు సభలను నడిపించారు.


మర్రిగూడెం గ్రామసభలో నిరసన తెలుపుతున్న ఆదివాసీలు

మక్కినవారిగూడెం, మర్రిగూడెం పంచాయతీల్లో..

టి.నరసాపురం, జనవరి 3 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని మక్కినవారిగూడెం, మర్రిగూడెం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. మర్రిగూడెం గ్రామసభలో బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు కాకి మధు ఆధ్వర్యంలో ఆదివాసీలు నిరసన తెలిపారు. మక్కినవారిగూడెంలో సీపీఐ సీనియర్ నాయకులు ఆకుల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకటచలపతిరావు అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంచినీటి కోసం రూ.150 లక్షల నిధులతో బోరు వేయనున్నట్టు అధికారులు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, మండల ప్రత్యేకాధికారి బీఎం కుమార్, సొసైటీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ, బొంతు సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు పిన్నమనేని మధు, మండల ఉపాధ్యక్షులు అద్దంకి జగ్గారావు, సర్పంచ్‌లు అనురాధ, చిట్టెమ్మ, ఉప సర్పంచ్ గోపీకృష్ణ, ఆలపాటి పాపారావు, పాటిరాజు తదితరులు పాల్గొన్నారు.


రాచన్నగూడెంలో మహిళకు పింఛన్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మడు, తహసీల్దారు రాజశేఖరావు

సమస్యల్ని పట్టించుకోండి..

రాచన్నగూడెం సభలో గ్రామస్తులు

జీలుగుమిల్లి, జనవరి 3 : ప్రజా సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. బుధవారం రాచన్నగూడెంలో జన్మభూమి గ్రామసభ సర్పంచ్ మడకం లక్ష్మడు అధ్యక్షతన జరిగింది. గ్రామంలో తాగునీరు, ఐసీడీఎస్ భవనం సమస్యలను పరిష్కరించటం లేదన్నారు. స్థానిక సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందజేశారు. తహసీల్దారు ఎం.రాజశేఖరావు సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. 16 మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. 32 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈవోపీఆర్‌డీ ఎ.కొండలరావు, ఎంపీటీసీ జి.వెంకట్రావు ఎఎస్‌వో ఆకుల వీరేంద్రనాధ్, ఏఈవో పి.బాలాజీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పి.రాజవరంలో..

పి.రాజవరంలో మండల ప్రత్యేకాధికారి షాజానాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పలువురు దళితులు తమకు ఇంటి స్థలం మంజూరు చేసి ఎంజాయ్‌మెంట్ పత్రాలు ఇప్పించాలని వినతి పత్రాలు అందజేశారు. గిరిజన గ్రామాల్లో గిరిజనేతరులకు ఎంజాయ్‌మెంట్ పత్రాలు మంజూరు చేయడం కుదరదని ప్రత్యేకాధికారి చెప్పటంతో ఒక దశలో దళితులు ఆందోళనకు దిగారు. అనంతరం సమస్యను జిల్లా అధికారులకు తెలియజేస్తామని ప్రత్యేకాధికారి చెప్పడంతో వారు శాంతించారు. 14 మందికి రేషన్‌కార్డులు మంజూరు చేశారు. ఇద్దరు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటి శ్రీరామూర్తి, తెదేపా నాయకులు జాస్తి సత్యనారాయణ, కలగర శ్రీను, గూడపాటి పుల్లయ్య పాల్గొన్నారు.

కుక్కల దాడిలో వ్యక్తికి గాయాలు

బుట్టాయగూడెం, జనవరి 3 : సంతపాకల వద్ద కుక్కలు దాడిచేయడంతో బుట్టాయగూడెంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన కనికెళ్ళ లాజర్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. భోజనం కోసం ఇంటి నుంచి బుట్టాయగూడెం సెంటరుకు వెళుతుండగా సంతపాకల వద్ద కుక్కలు దాడిచేశాయని, కుక్కలదాడిలో కాలుపైన తీవ్ర గాయమైనట్లు బాధితుడు తెలిపాడు. గాయపడిన లాజరును స్థానిక సీహెచ్‌సీకి తరలించగా ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తరచూ మనుషులపై దాడిచేస్తున్న కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

పథకాలపై అవగాహన కల్పించాలి

కొయ్యలగూడెం, జనవరి 3 : ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని జన్మభూమి పోలవరం నియోజకవర్గ స్పెషలాఫీసర్ పి.సుబ్బరాఘవయ్య అధికారులు, అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని సరిపల్లి, వేదాంతపురం గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో పథకాలు పేదల సంక్షేమం కోసం ప్రవేశపెడుతోందని.. ప్రజల్లో వాటిపై అవగాహన లేక వారికి చేరడం లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకం అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. జన్మభూమిలో వచ్చిన ప్రతి వినతిపత్రంపైనా ప్రభుత్వం స్పందిస్తుందని తెలిపారు. ఆర్డీవో మోహన్‌కుమార్‌తో కలసి పలు సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పీవైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినపర్తి చందన, ముత్యాల తాతారావు, సరిపల్లి సర్పంచ్ మద్దాల నాగమణి, ఉప సర్పంచ్ అబ్బు శ్రీను, ఎంపీటీసీ పేర్రాజు పాల్గొన్నారు.

ఇటుకలకోటలో జన్మభూమి బహిష్కరణ

పోలవరం, జనవరి 3 : గత ఏడాది వరద బాధితులకు ఆర్థికసాయం అందించలేదని బుధవారం పోలవరం మండలం ఇటుకలకోట గ్రామంలో స్థానికులు జన్మభూమి గ్రామసభను బహిష్కరించారు. అలాగే వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతామంటూ అసెంబ్లీలో ప్రభుత్వ చేసిన తీర్మానానికి నిరసనగా గ్రామసభలను బహిష్కరిస్తున్నామన్నారు. నిరసన వ్యక్తంచేసిన వారిలో తెల్లం సూర్యచంద్రం, తామా బాలరాజు, రామలక్ష్మి, లక్ష్మి ఉన్నారు.

తణుకు
నియోజకవర్గం

ఖబడ్దార్.. పందెంరాయుళ్ళు!

అత్తిలి :సంక్రాంతి దగ్గర పడుతుంది.. కోడిపందాల సీజన్ వచ్చేసింది. ఒక పక్క బరులు సిద్ధం చేస్తుంటే.. మరో పక్క పోలీసులు ఫ్లెక్సీలతో హడా వుడి సృష్టిస్తున్నారు. కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. బుధవారం అత్తిలిలో వెలిసిన ఈ ఫ్లెక్సీయే నిదర్శనం.



సంక్షిప్తంగా



పందాలు నిర్వహిస్తే చర్యలే

ఇరగవరం, జనవరి 3 : కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఇరగవరం మండలంలో సంక్రాంతి పండుగపురస్కరించుకుని కోడిపందాలు నిరోధించడానికి మండలంలో జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు.ఈ కమిటీలో తహసీల్దార్, ఎస్‌ఐ, ఇద్దరు కానిస్టేబుళ్ళు, ఒక సామాజిక కార్యకర్త, ఒక ఫొటోగ్రాఫర్ ఉంటారని తెలిపారు. అయితంపూడిలో బుధ వారం కోడిపందాలు నిర్వహించే బరి వద్ద చర్చించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.మమ్మి, ఆర్‌ఐ సాయిబాబా, సర్పంచ్ జితేంద్ర పాల్గొన్నారు.



డిగ్రీ విద్యార్థినికి అభినందన

తణుకు,.జనవరి 3 : తాడేపల్లి గూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో జన్‌ఫ్యాక్ట్ క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించారు.దీనిలో భాగంగా శశి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి డి.స్వాతి ఎంపికైనట్టు శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి గోపాలకృష్ణ బుధవారం తెలిపారు.విద్యార్థిని వైస్ చైర్మన్ రవి కుమార్, డైరెక్టర్ బి.సుప్రియ తదితరులు అభినందించారు.



తీరనున్న తాగునీటి ఎద్దడి

తణుకు,.జనవరి 3 :సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించాలని మునిసిపల్ శాఖ పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ సుధాకర్ అధికారులను ఆదేశించారు.అజ్జరం పంపు హౌస్ సమీపంలో బుధవారం 60.6 ఎకరాల భూమినిపరిశీలించారు.మునిసిపల్ చైర్మన్ వెంకన్నబాబు మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం ద్వారా తాగు నీటి సమస్య తీరుతుందన్నారు. కార్యక్ర మంలో కమిషనర్ జి.సాంబశివ రావు, డీఈఈ చంద్రశేఖర్,ఏఈలు ఈశ్వరరెడ్డి, సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఆదిలోనే ఆపద.. మరి చివరికెలా!

దాళ్వా రైతు దిక్కుతోచనిస్థితిలో పడ్డాడు.. అధికారులు ముందస్తు సాగు.. ముందస్తు సాగు అంటూ ఉంటే ముందస్తు సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు.. తీరా చూస్తే నీటి ఎద్దడితో అలమటిస్తున్నారు.. సాగుకు ఎందుకు ఉపక్రమించాంరా దేవుడా అంటూ తలలు పట్టు కుంటున్నారు.. నీటి ఎద్దడి మరింత పెరిగితే నిండా మునిగిపోతాం అంటూ ఆందోళన చెందుతున్నారు. గట్టెక్కించే ప్రయత్నం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు..

» అన్నదాతకు సాగులో కన్నీళ్లు » శివారుకు సాగునీరందక తీరని ఇక్కట్లు

తణుకు, జనవరి 3 : దాళ్వాకు పూర్తిస్థాయిలో నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం దమ్ము పనులు మాత్రమే జరుగుతున్నాయి. కాలువ పక్కన ఉన్న రైతులకు మాత్రమే నీరందుతుంది. శివారు భూములకు నీరందక ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి.అత్తిలి మండలంలోని శివారు భూములకు నీరందక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారు.అయితే వంతులవారీ విధానం ప్రారంభంకావడంతో అయినా నీరొస్తుందని రైతులు ఆశించిన సందర్భాలు ఉన్నాయి. అయితే సీలేరు నుంచి జలాలు వస్తే తప్ప నీరందే పరిస్థితి కనిపించడం లేదు. ప్రతీ ఏడాది సార్వా కన్నా దాళ్వా పైనే రైతులు ఎక్కువ ఆశలు పెట్టుకుంటారు.అయితే ఆదిలోనే నీరందకపోవడం వల్ల రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పూర్తిస్థాయిలో నీరందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


చెత్తతో నిండి ఉన్న అత్తిలి పంట కాలువ


చంద్రన్న బీమా స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి


చంద్రన్న కానుక అందజేస్తున్న జడ్పీటీసీ చుక్కా సాయిబాబు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

జన్మభూమి మా ఊరు సభలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

అత్తిలి, జనవరి 3 : అత్తిలి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి, బల్లిపాడులో బుధవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి.. సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు.ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.కొత్తగా మంజూరైన వారికి రేషన్, పింఛన్లు అందజేశారు.గర్భిణులకు సీమంతాలు చేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదేనని జేసీ కోటేశ్వరరావు అన్నారు. చంద్రన్న బీమా పథకంలో ఆధార్ అనుసందానం చేయని వారుంటే వెంటనే చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పేద మధ్య తరగతి ప్రజలకు చంద్రన్న బీమా అండగా ఉంటుందన్నారు. డీసీసీబీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల కల్పన, ఎంపీపీ కేతా సత్యనారాయణ, వైస్‌ఎంపీపీ తాళ్ళూరి సరస్వతి, జెడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి, ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిసాల భీమరాజు, డీసీ చైర్మన్ నల్లూరి చిన్ని, ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జి ఎంపీటీసీలు పోలిశెట్టి వెంకటపార్వతి, ఎం పీడీవో విజయరాజు, ప్రత్యేకాధికారి ఎస్.వెంకటేశ్వరరావు,దాసరి పార్వతి, నాయకులు పోలిశెట్టి చంటి,ఆదినారాయణ, తహసీల్దార్ బి.కనకరాజు పాల్గొన్నారు.

ఇరగవరంలో...

ఇరగవరం : రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి సీఎం చంద్రబాబు అభివృద్ధిలో ముందుకు తీసుకెళు తున్నట్టు జడ్పీటీసీ చుక్కా సాయిబాబా అన్నారు.ఇరగవరం మండలం అర్జునుడు పాలెం, కొత్తపాడు, ఏలేటిపాడు, పేకేరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, గృహాలతో పాటు ఉచిత విద్య, ఆరోగ్యం వంటి సదుపాయాలను కల్పిస్తుందన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోటిరెడ్డి, బి.లక్ష్మి, యు.శ్యామల, కునుకు నాగకృష్ణ,మండల టీడీపీ అధ్యక్షుడు వేండ్ర నాగరాజేశ్వరావు, తహసీల్దార్ జి.మమ్మి, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి ధనుంజయరావు, ఎంఈవో శ్రీనివాస్, డీటీ శాస్త్రి ,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

'పితాని వ్యాఖ్యలు తగవు'

తణుకు,.జనవరి 3 : జన్మభూమి సభలో మంత్రి పితాని సత్యనారాయణ బీజేపీ విమర్శి టంచడం తగదని అసెంబ్లీ కన్వీనర్ మల్లిన రాధాకృష్ణ అన్నారు.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర విభజన చేసే సమ యంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మీరు అప్పడేం చేశారని ప్రశ్నించారు. నియోజక వర్గంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చాలా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రకటన విడుదల చేసినవారిలో చుండూరి శేషాద్రి శాస్త్రి, పెన్మెత్స సోమసుందరరాజు, ముత్యాల రమా సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సావిత్రి బాయి పూలేకు నివాళి

తణుకు,.జనవరి 3 : పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్రపతిరోడ్డులోని ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొక్కా భాస్కరరావు, చేశెట్టి నాని, దిర్శిపో రామకృష్ణ, కడలి రామారావు, పంపన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 వేలు అందజేత

ఇరగవరం, జనవరి 3 : యర్రాయిచెర్వు గ్రామానికి చెందిన తాపీమేస్త్రి కడలి వెంకటేశ్వర్లు (54) చంద్రన్న బీమా సాయం అందజేశారు.ఈయన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో చంద్రన్న బీమాలో భాగంగా రూ.30 వేలు మంజూరయ్యాయి. మట్టి ఖర్చుల కింద ఏలూరు నుంచి వచ్చిన డ్వాక్రా అధికారులు సర్పంచ్ జుత్తిగ వెంకటేశ్వరరావు రూ.5 వేలు మృతుడి భార్య భవానీకి అందజేశారు.


అత్తిలి బస్టాండ్ సెంటర్‌లో కోడి పందాల నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

కోడి పందాలు వేస్తే ఊరుకోం : ఎస్‌ఐ

అత్తిలి, జనవరి 3 : సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ వీరభద్రరావు హెచ్చరించారు. అత్తిలి బస్‌స్టాండ్ సెంటర్‌లో కోడిపందాలపై హైకోర్టు ఆదేశాలను తెలియజేస్తూ పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బుధవారం రాత్రి ఎస్‌ఐ ఆవిష్కరించి మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఎవరైనా కోడిపందాలు నిర్వహించినా, ఆడినా, పందెంపుంజులు అమ్మినా చట్టరిత్యానేరమన్నారు. కోడిపందాలు అడేందుకు బరి తయారు చేసినా, స్థలం ఇచ్చి ప్రోత్సహించినా స్థల యజమానులపై చర్యలు తప్పవన్నారు. పేకాట, గుండాట, ఇతర జూతక్రీడలు నిర్వహించినా, ఆడినా నేరమన్నారు. సంక్రాంతికి యువత జూదక్రీడలకు దూరంగా ఉండి సంప్రదాయ క్రీడలు కబడ్డీ , వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు దారిచూపిన దేవత

తణుకు, జనవరి 3 : మహిళలకు దారిచూపిన దేవత సావిత్రి బాయి పూలే అని బుధవారం చైర్మన్ వెంకన్నబాబు అన్నారు.రాష్ట్రపతి రోడ్డులోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళాభ్యున్నతికి ఎంతో పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకట రత్నం, మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, జడ్పీటీసీ ఆత్మకూరి బులిదొరరాజు, తాతపూడి మారుతీరావు, చింతలపూడి సన్యాసిరావు, ఎలుబూడి నరసన్న, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
తణుకు : 98495 92075,
తణుకు అర్బన్ : 99662 28917,
అత్తిలి : 98489 64821
ఇరగవరం : 96528 89592

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11558

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11145



గ్యాస్ సమాచారం

- సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 3 తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 5న డెలివరీ ఇస్తారు. ఫోన్: 222144, 222534
- దుర్గా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గతనెల 1,2 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 4న డెలివరీ ఇస్తారు. ఫోన్: 224330
- సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గత నెల 1,2 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 4న డెలివరీ ఇస్తారు. ఫోన్: 229776.
- శ్రీ లలితాదేవీ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 3న గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 4న డెలివరీ ఇస్తారు. ఫోన్ నెంబర్: 223469,8333019066

- తణుకు

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	2 కంట్రీస్
మినీ లక్ష్మి	ఒక్క క్షణం
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగిణి
శ్రీచిత్ర	ఇదీ
వెంకటేశ్వర	హలో
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	జవాన్

అత్తిలి :

వెంకట్రామ	రాజా ది గ్రేట్
కనకదుర్గ	మళ్లీ రావా

తీరనున్న పేదింటి కల

- కొండాలమ్మ పుంతరోడ్డులో 9.6 ఎకరాల భూ సేకరణ
- 2920 మందికి ఇళ్లు
- త్వరలోనే పనులు ప్రారంభం


అర్బన్ హౌసింగ్‌కు సిద్ధమైన స్థలం

తణుకు,జనవరి 3 : పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ళ సమస్య తీరనుంది.ఈ మేరకు భూసేకరణ కూడా పూర్తి చేశారు. 9 ఎకరాల 6 సెంట్ల భూమిని మునిసిపల్ అధికారులకు రెవెన్యూ అధికారులు అందజేశారు. పట్టణంలోని కొండాలమ్మ పుంత రోడ్డులో ఇళ్ళ నిర్మించనున్నారు. అర్బన్‌హౌసింగ్ పథకంలో భాగంగా 2920 మందికి ఇళ్ళ నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పట్టణంలో ఎంతో కాలంగా ఇళ్ళు లేక చాలా మంది లబ్ధిదారులు ఆవేదన వెలిబుచ్చుతూ కాలం గడుపుతున్నారు. సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కాలంలో మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ తణుకు విచ్చేసినపుడు అందుబాటులో ఉన్న భూమి వివరాలు, లబ్ధిదారుల వివరాలు అందజేశారు. దీంతో కొండాలమ్మ పుంత రోడ్డులోని భూమిని సేకరించారు. దీనిలో అర్హులైన పేదలకు ఇళ్ళు నిర్మించాలనే కృతనిశ్చయంతో పాలకవర్గం ఉంది. లబ్ధిదారులు ఎక్కువగా ఉండడం వల్ల జీ+4 కింద అపార్ట్‌మెంట్ల మాదిరిగా నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భూమిని టిడ్‌కోకు అప్పగించడం జరిగింది. త్వరలోనే పనులు కూడా ప్రారంభించనున్నారు. దీంతో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమవుతుందని లబ్ధిదారుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరిస్తాం

జన్మభూమి - మా ఊరు సభలో మునిసిపల్ చైర్మన్ వెంకన్న బాబు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ సాంబశివరావు

తణుకు,జనవరి 3 : సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు పేర్కొన్నారు. పట్టణంలోని 1,2,3,4 వార్డుల్లో బుధవారం జరిగిన జన్మభూమి మా ఊరు సభల్లో ఆయన మాట్లాడారు. పట్టణంలో రూ. 4 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్తగా రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పథకంలో 30 మందికి రుణసహాయం అందజేసినట్టు తెలిపారు.సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. ఒకటవ వార్డు పాఠశాలల్లో రూ.2 లక్షలతో భోజన భవనం, పౌష్టికా హారంతో పాటు మోడరన్ బెంచీలు పాఠశాలకు సమకూరుస్తామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి డ్వాక్రా రుణాలు అందజేస్తున్నారన్నారు.ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి వార్డు అభివృద్ధికి కౌన్సిల్ ఎంతో కృషిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎం. పార్థ సారథి, వైస్ చైర్మన్ మంత్రిరావు వెంకట రత్నం, మాజీ చైర్మన్ దొమ్మేటి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ,ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ, కౌన్సి లర్లు కలగర వెంకటకృష్ణ, పల్లపరావు, టి.మారుతీరావు, ఆర్వో చంద్రశేఖర్, తహసీల్దార్ సత్యవతి, డీఈ చంద్రశేఖర్,టీపీవో రూప్సీరాణి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని

కార్మికుల ధర్నా

తణుకు : మున్సిపల్‌కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు.దీనిలో భాగంగా సీఐటీయూ నాయకులు గార రంగారావు మాట్లాడుతూ 2017 డిసెంబర్ 18 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమ్మె పోరాటం ఫలితంగా ప్రభుత్వ చర్చల్లో ప్రధానంగా 279 జీవోలో ఉన్న ప్రమాదాన్ని వెన్నక్కి కొట్టి తమ ఉపాధికి, వేతనాలకు, హక్కులకు ప్రభుత్వ గ్యారంటీని కార్మికులు సాధించుకున్నారన్నారు. వేతనాలకు సంబంధించి 279 జీవోలో కార్మిక చట్టాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుతం ఆ హామీ అమలు కావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో ప్రకారం రూ.12 వేలు వేతనాలు ఇవ్వాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కమిషనర్ సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు, మందులియ్య, కృష్ణబాబు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి

తణుకు, జనవరి 3 : మహిళలకు విద్య ఎంత అవసరమో సావిత్రి బాయి పూలే గుర్తించి మహిళల చదువును ప్రోత్సహించారని బీసీ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు ఆకుల కిరణ్ అన్నారు. సావిత్రి బాయి పూలే విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎస్సీవీఎం డిగ్రీ కళాశాలలోనూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు.చివటం, కె.సావరం గ్రామాల్లో మహిళలకు విద్యపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు టేకు రాజు, వానపల్లి త్రినాథ్, నెర టూరి పురుషోత్తం, గుత్తుల రంగారావు, తామరాపు సత్యనారాయణ, వాతాడ వెంకటేశ్వరరావు, బట్టు నాగేశ్వరరావు, బలగం అప్పారావు,కుడుపూడి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జి. చంద్రశేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారి బి.రవికుమార్, ఆర్.జాలబాబు, డీఆర్సీ కోఆర్డినేటర్ ఎన్ఐడీ ప్రసాద్, సి.రాజకుమార్,నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ద్వారకానగర్‌వాసుల వినతి

తణుకు, జనవరి 3 : పట్టణ పరిధిలోని ద్వారకానగర్ లేఅవుట్‌లో ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు బాధిత స్థల కొనుగోలుదారులు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు విన్నవించారు. వేల్పూరులోని ఎమ్మెల్యే రాధాకృష్ణ క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి సమస్యను విన్నవించారు. 2010 సంవత్సరంలో ద్వారకానగర్‌లో వేసిన లేఅవుట్‌లో స్థలాలు కొనుగోలు చేశామని తెలిపారు.లేఅవుట్ వేసిన నిర్వాహకులు డవలప్‌మెంట్ ఫీజులు చెల్లించలేదన్న కారణంతో మునిసిపల్ అధికారులు అనుమతులివ్వడం లేదన్నారు. దీంతో స్థలం ఉన్నా ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు.ఇకనైనా మా ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇప్పించాలని కోరారు. అదే విధంగా మునిసిపల్ చైర్మన్ వెంకన్నబాబును కలిసి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రాంబాబు, నెక్కంటి పకీరు,శ్రీనివాస్, వి.రామమోహన్, సూర్యం పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆరిమిల్లికి వినతిపత్రం ఇస్తున్న బాధితులు

తాడేపల్లిగూడెం
నియోజకవర్గం

తాడేపల్లిగూడెం - రూరల్ - అగ్రికల్చరల్ - పెంటపాడు

కోడిపందాలు వద్దు...

తాడేపల్లిగూడెం క్రైం, జనవరి 3 : కోడిపందాలు మాని కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలు ఆడుకుని సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని ఎస్‌ఐ బాదం శ్రీనివాస్ యువతకు పిలుపునిచ్చారు. పడాలలో కోడిపందాల నిర్వహణపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంప్రదాయం పేరుతో కోడిపందాలు నిర్వహించడం వల్ల వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని దీనిని మాని ఇతర క్రీడలు ఆడాలన్నారు.

సంక్షిప్తంగా



ఉపాధ్యాయినిలను సత్కరిస్తున్న ఎంపీపీ గన్నమని దొరబాబు

సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

తాడేపల్లిగూడెంరూరల్, జనవరి 3 : సావిత్రిబాయిపూలే జీవితాన్ని నేటి తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ గన్నమని దొరబాబు సూచించారు. మండల పరిషత్‌కార్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మండలంలోని ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయినులను ఆయన సత్కరించారు. ప్రాథమిక స్థాయిలోని కె.కౌసల్యదేవి (కుంచనపల్లి), వై.విజలయక్ష్మి (బంగారుగూడెం), పి.వరలక్ష్మి (కొత్తూరు), పీవీఎస్ శారద (మోదుగగుంట), ఎం.స్వర్ణలత (వీఆర్‌గూడెం), జీజేవీ కుమారి (మశీదుపేట), టి.సుశీల (ఈవీఎం పాఠశాల), వీఎంకే దయామణి (ఎస్‌పీఎస్‌ఆర్ ఎయిడెడ్ స్కూల్), ఉన్నత పాఠశాల స్థాయిలో పీఎస్ పద్మజ (దండగర్ర), జి.ఆదిలక్ష్మి (కొమ్ముగూడెం), టి.నాగమణి (మారంపల్లి), డి.అచ్యుతకుమారి (మోదుగగుంట), ఐ.విజయలక్ష్మి (పెదతాడేపల్లి), జె.సుజాత (తాడేపల్లిగూడెం), వీవీ నాగమణి (ఈవీఎం పాఠశాల), యు.శైలజ (సుబ్బారావుపేట)లను సత్కరించారు. ఎంఈవో వి.హనుమ, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి

పెంటపాడు , జనవరి 3 : దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు అన్నారు. బుధవారం పెంటపాడు డీఆర్ గోయెంకా డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయిపూలే జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్యాంబాబు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ఎన్‌సీసీ అధికారి, తెలుగు అధ్యాపకులు జె.విశ్వనాథ్‌కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఎన్‌సీసీ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ చిట్టిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మండల తెలుగు మహిళ ఆధ్వర్యంలో..

మండల తెలుగు మహిళ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే జయంతిని పెంటపాడు లోని డీసీసీబీ డైరక్టర్ దాసరి అప్పన్న నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు.

మాధవరంలో ఆర్మీ శిక్షణా కేంద్రం

▸▸ **మంత్రి మాణిక్యాలరావు**

తాడేపల్లిగూడెంరూరల్, జనవరి 3 : రిటైర్డ్ ఆర్మీ ప్రాంతంగా గుర్తింపు పొందిన మాధవరంలో రక్షణశాఖలో ఉద్యోగవకాశాలు పొందాలనుకునే యువకులకు ఇక్కడే శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సూత్రపాయంగా రక్షణ శాఖ నుంచి అంగీకారం లభించినట్టు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. మాధవరంలో నిర్వహించిన జన్మభూమి-మీకోసం 5వ విడత కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈనెల 14న కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ రక్షణశాఖ నుంచి విడుదలైన రూ.11.5 కోట్లతో మాధవరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని వివరించారు. గ్రామంలో ఆర్మీ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు రక్షణశాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌ను కూడా ఈ సందర్భంగా కోరతామని వెల్లడించారు. చంద్రన్నబీమా నిరుపేదలకు ఒక వరం లాంటిదని, ఉపాధి హామీ పథకం అమలులో కేంద్రం రాష్ట్రానికి రూ.8వేల కోట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ కుటుంబం నెలకు రూ.10వేలు ఆదాయం తగ్గకుండా ప్రతీ ఉపాధి హామీ కూలీ పొందేలా చర్యలు తీసుకుందన్నారు. కొత్తగా వివాహం అయిన వారికి వారి అర్హతను బట్టి రేషన్‌కార్డు మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో 46 మందికి పింఛన్లు మంజూరుచేశామని, ఇంకా అర్హులైన వారికి కూడా అందిస్తామన్నారు. 119 మంది మహిళా గ్రూపులకు వడ్డీలేని రుణాలు, 19 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కౌలూరి పరిమళ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్, డీపీవో ఎన్‌వీ రమణ, ఎంపీటీసీ పసల వెంకటలక్ష్మీ, ఎంపీడీవో రామాంజనేయశర్మ, బీజేపీ నాయకులు ఈతకోట తాతాజీ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ పోతుల అన్నవరం, బీజేపీ మండలాధ్యక్షుడు అంగిన సత్తిబాబు, మాజీసర్పంచ్‌లు తమ్మిశెట్టి చుక్కయ్య, గంధం బసవయ్య పాల్గొన్నారు.



చంద్రన్న బీమా చెక్కును అందిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

▸▸ **జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు**

పెంటపాడు, డిసెంబరు 3 : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అన్నారు. రావిపాడు, కోరుమిల్లి, చింతపల్లిలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలను సర్పంచ్‌లు నల్లగంటి శివకృష్ణ, వల్లూరి బ్రహ్మానందం, కూసంపూడి సీతమ్మల అధ్యక్షతన నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి టి.వి.సుబ్బారావు పర్యవేక్షణలో ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ అల్లాడి వెంకటరమణ, ఎంఈవో శ్రీనివాస్ టీం లీడర్లుగా వ్యవహరించారు. రావిపాడులో జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం), గూడెం మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్‌కు తీన్‌మార్ డప్పులు, పుష్పాలతో పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత గ్రామంలో పార్టీ జెండాలను బాపిరాజు ఆవిష్కరించారు. చింతపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రావిపాడులో సర్‌అర్థర్ కాటన్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రావిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఏ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రహరీ, ఆటస్థల ప్రాంగణానికి ప్రారంభోత్సవం, అదనపు తరగతి గదుల కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు(రత్నం), మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు ములగాల బాబ్జి ఆద్వర్యంలో బాపిరాజు, ముత్యాల వెంకటేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాస్, ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న తదితరులను సత్కరించారు. గూడెం మునిసిపల్ వైస్ ఛైర్మన్ ప్రసాద్, వైస్ ఎంపీపీ బులివెంకటరమణారావు, ఎంపీటీసీ భవాని, మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ, తెలుగు యువత మండల అధ్యక్షుడు హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ప్రహరీని ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు

అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణం

▸▸ **సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మణరావు**

పెంటపాడు, జనవరి 3 : అలంపురంలో అసంపూర్తిగా మరుగుదొడ్లు నిర్మించి వదిలేసిన కాంట్రాక్టర్లు, సంబంధీకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. అలంపురం 1వ వార్డు రజకకాలనీలో బుధవారం సీపీఐ బృందం పర్యటించింది. లక్ష్మణరావు మాట్లాడుతూ సుమారు 120 మరుగుదొడ్లు , భూగర్భ డ్రెయినేజీ లు అసంపూర్తిగా నిర్మించి వదిలేశారని, ఇంటిపన్నుల విషయంలో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామిశెట్టి శ్రీనివాసరావు, ఆర్‌వీఎస్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న స్థానికులు

అంగన్‌వాడీ జరగనివ్వం..

నీలాద్రిపురంలో ధర్నా

నీలాద్రిపురం(తాడేపల్లిగూడెం రూరల్) జనవరి 3: అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా కింద తమ ఎస్సీ సామాజిక వర్గానికి కాకుండా వేరేవారికి ఇవ్వడంపై ఎస్సీ ఏరియాలో అంగన్‌వాడీ కేంద్రం (108) వద్ద స్థానికులు ధర్నాకు దిగారు. గతంలో ఇదే పోస్టులో తమ కులానికి చెందిన వారు ఉంటే ప్రస్తుతం అధికారులు రాజకీయం చేసి బీసీలకు కేటాయించారని ఆరోపించారు. మాజీ సర్పంచ్ బడుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానికులు అంగన్‌వాడీ ముందు టెంట్ వేసి ధర్నాకు దిగారు. దీంతో సీడీపీవో పద్మావతి ఆ ప్రాంతానికి చేరుకుని స్థానికులతో చర్చలు జరిపారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో అంగన్‌వాడీ ఆయా కింద తమ ఎస్సీ కులానికి చెందిన చోడే పాపమ్మ పనిచేసేదని ఆమె ఇటీవల ఉద్యోగ విరమణ చేశారని ఆ పోస్టులో తమకు చెప్పకుండా బీసీ (ఎ)కు చెందిన మహిళను ఎంపిక చేశారన్నారు. దీనిపై ఐసీడీఎస్ పీవో పద్మావతి మాట్లాడుతూ రోస్టర్ పద్దతిలో అంగన్‌వాడీ ఆయాకు బీసీ (ఎ)కు కేటాయించారని, ఉన్నతాధికారులకు ఈ సమస్యపై నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో తాత్కాలికంగా ధర్నాను నిలుపుదల చేశారు.

‘మిలటరీ’ మాధవరంగా పేరు మారుస్తాం..

▸▸ **జడ్పీ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు**

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 3: మాధవరం పేరును మిలటరీ మాధవరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. మాధవరంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మాజీ సైనికోద్యోగులు తమ గ్రామం పేరును మాధవరం నుంచి మిలటరీ మాధ వరంగా మార్పు చేసేందుకు సహకరించాలని కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఇప్పటికే పంచాయతీ నుంచి కూడా మిలటరీ మాధవరంగా మార్చాలనీ తీర్మాణం ఇచ్చారని దాన్ని అనుసరించి పేరు మార్పుచేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు. జన్మభూమి సందర్భంగా ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు ఆయన బహుమతులు అందించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. జన్మభూమి ప్రతిజ్ఞ, ఆత్మగౌరవ దీక్ష ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ గన్నమని దొరబాబు, సర్పంచ్ కౌలూరి పరిమళ, ఎంపీటీసీ పసల వెంకటలక్ష్మి, సర్పంచ్‌ల ఛాంబర్ మండల గౌరవాధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శులు మద్దుకూరి ధనరాజు, బాలం కృష్ణ, సరిపల్లె సూర్యనారాయణరాజు, నీటి సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి గంగరాజు, మండల అధికార ప్రతినిధి సూరిశెట్టి గణపతి, నాయకులు పసల కొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి మోహన్, కార్యదర్శి కొడవటి రమేష్ పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాల దృశ్యం

తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం -టౌన్ -ఎడ్యుకేషన్ - అర్బన్ - క్రైం - మార్కెట్ - స్పోర్ట్స్
ఆంధ్రజ్యోతి

పశ్చిమ గోదావరి • గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com

లక్ష తమలపాకుల పూజ

మాధవరం (తాడేపల్లిగూడెం రూరల్), జనవరి 3: మాధవరం కోతిగుంట వద్ద భక్తాంజనేయునికి మంగళవారం లక్ష తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో భజనా కార్యక్రమాలు నిర్వహించారు.



సంక్షిప్తంగా

సావిత్రిబాయ్ పూలే జయంతి

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3 : సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించేలా ప్రతీఒక్కరూ నడుచుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.రూపాశంకర్ కోరారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్‌పూలే జయంతిని పీడీఎస్‌యూ నాయకుడు టి.రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా రూపాశంకర్ మాట్లాడుతూ హైందవ కట్టుబట్లను ధిక్కరించి బాలికలకు విద్యకు పునాదివేసిన గొప్ప సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయ్‌పూలే అని కొనియాడారు. ఎస్కే ఇమ్రాన్‌ఖాన్, సందీప్, ఓంప్రకాష్ పాల్గొన్నారు.తొలుత సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధనలక్ష్మి డీఎడ్ కళాశాలలో..

వాడవాడలా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ధనలక్ష్మి డీఎడ్ కళాశాల ఆవరణలో వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మేడపాటి విజయారెడ్డి, ప్రిన్సిపాల్ మరీకృప, డైరక్టర్ మేడపాటి భువనేశ్వరి, శ్రావణి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసరంగా డిజిటల్ అక్షరాస్యత

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3 : కంప్యూటర్ శిక్షణ పొందడంతో తమకు ఆత్వవిశ్వాసం పెరిగిందని పలువురు మహిళలు పేర్కొన్నారు. ప్రథమ్ కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో రెండు నెలల డీఎల్‌సీ, రెండు వారాల ఇంటర్‌నెట్ సేవల కంప్యూటర్ శిక్షణ గృహిణులు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర నిర్వాహకుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ రోజువారీ జీవితం కంప్యూటర్‌తో అనుసంధానం అయిందని, డిజిటల్ అక్షరాస్యత అందరికీ నిత్యావసరంగా మారిందన్నారు. వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ కంప్యూటర్ శిక్షణ పొందాల్సి ఉందన్నారు. గృహిణులు సైతం కంప్యూటర్ గురించి కనీస అవగాహన పెంచుకోవాల్సి అవసరం ఉందన్నారు. 2016 ఏప్రిల్ 5న ప్రారంభమైన ప్రథమ్‌కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో ఇంత వరకు 11 విడతల ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు. దీని ద్వారా 1,600 మందికి ఉచితంగా శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో శిక్షకుడు పి.కిరణ్, శిక్షణ పొందిన మహిళలు శైలజ, మహాలక్ష్మి, రోషన్‌బీబీ, సత్య ఉదయకుమారి, కృష్ణవేణిచ వీరవాసవి నాగమణి, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3: పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తోందని రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 6,7,8,9,10 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు పైబోయిన వైదేహి, ఎన్‌వీసత్యనారాయణ, కాకర్ల సుభద్ర, గుండు మోగుల పద్మప్రియ ఆధ్వర్యంలో సభలు జరిగాయి. 6వ వార్డులో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశ్యంతో జన్మభూమి కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం నిబంధనలను సడలించిందని ఇక నుంచి ఒకే కార్డులో ఇద్దరు అర్హులు ఉన్నా ఇద్దరికీ పింఛన్లు ఇస్తారన్నారు. వీరందరికీ జనవరి 11న పింఛన్లు ఖరారవుతాయని, ఖరారు చేసిన వారందరికీ మార్చి1నుంచి పింఛన్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతీఒక్కరికీ పింఛన్లు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జన్మభూమిలో ఇచ్చే ప్రతీ విన్నపం లేదా ఫిర్యాదుకు పారదర్శకత ఉంటుందని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 6వ వార్డులో రోడ్డును ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకున్న విషయంపై గత ఐదు జన్మభూమిల్లో ఫిర్యాదు చేశానని, ఇప్పటివరకు దాని గురించి పట్టించుకున్నవారే లేరని ఆ వార్డుకౌన్సిలర్ భర్త పైబోయిన రమేష్ జన్మభూమిలో ఫిర్యాదు చేశారు.

దీనిపై మంత్రి మాణిక్యాలరావు, చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ స్పందిస్తూ తక్షణమే రోడ్డు విషయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్, మునిసిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్, ఏఎంసీ మాజీ చైర్మన్లు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, పోతుల అన్నవరం, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు, కౌన్సిలర్లు బడుగు వెంకటేశ్వరరావు, షేక్‌బాజీ, మునిసిపల్ కమిషనర్ ఎంవీ బ్రహ్మాజీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రన్నకానుక, రేషన్‌కార్డులు అందిస్తున్న మంత్రి, చైర్మన్

'సావిత్రిబాయ్‌పూలే ఆదర్శనీయురాలు'

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3 : సావిత్రిభాయ్‌పూలే ఆదర్శవంతమైన మహిళ అని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్పష్టం చేశారు. జడ్పీ హైస్కూల్ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారది తొమ్మిదిమంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ సావిత్రబాయ్‌పూలే మహిళా అభ్యుదయం కోసం నిరంతరం శ్రమించారన్నారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఎక్కడ అభివృది పథంలో ఉంటారో ఆ దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తాయ న్నారు. మునిసిపల్ వైస్‌చైర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, మాజీ ఏఎంసీ చైర్మన్లు పాతూరి రాంప్రసాద్ చౌందరి, పోతుల అన్నవరం, బీజేపీ నాయకులు కంచుమర్తి నాగేశ్వరరావు, కర్రి బాలాజీ, హెచ్‌ఎం మూర్తి, పూర్వ ఎంఈవో రామరాజు, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మంత్రి, మునిసిపల్ చైర్మన్

నేడు ఉచిత దంతవైద్యశిబిరం

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3 : సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 4వ స్థానిక సత్యసాయి సేవామందిరం వద్ద ఉచిత దంతవైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఆకుల నవీన్‌బాబా బుధవారం తెలిపారు.



ఏబీఎన్‌లో వస్తున్న చంద్రబాబు ప్రసంగాన్ని చూస్తున్న అధికారులు

జన్మభూమిలో సీఎం చంద్రబాబు ప్రసంగం

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 3: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగాలను ప్రతీ గ్రామంలో టీవీలు ఏర్పాటు చేసి ప్రజలకు చూపిస్తున్నారు. ప్రతీ గ్రామంలో పది రోజుల పాటు రోజూ ఏదో ఒక అంశంపై చర్చ నిర్వహించి తీర్మాణం చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామం సెంటర్‌లలో ఈ తరహా ఏర్పాట్లు చేశారు. బుధవారం డీపీవో, మండల ప్రత్యేకాధికారి ఎంవీ రమణ, ఎంపీడీవో రామాంజనేయశర్మ, మండల స్థాయి అధికారులు 'ఆరోగ్యం' అనే అంశంపై ముఖ్యమంత్రి నాయుడి ప్రసంగాన్ని అందరికీ తెలిసేలా ఏర్పాటు చేసి వీక్షించారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా



డీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 3 : న్యాయమైన తమ కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా చేపట్టారు. డీఈ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 27 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్ళాలని నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారీ ఆందోళనలో భాగంగా వివిధ దశల్లో ఆందోళన చేశామన్నారు. కాశీమధుబాబు, ఎం.హరి, ఎం.మహేష్, డి.రామకృష్ణ, ఎం.సత్యనారాయణ, భాను, గోపి, పి.శ్రీనివాస్, ఎస్.సతీష్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు.

రెగ్యులర్ చేయాలి...

కొప్పుల ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్



15సంవత్సరాల పైబడి సంస్థలో పనిచేస్తున్నాను. ప్రభుత్వం ఏదో రోజు రెగ్యులర్ చేస్తుందని ఆశిస్తున్నాం. చాలీచాలని జీతంతో కుటుంబాలు నెట్టుకొస్తున్నాం.

రెగ్యులర్ అవుతుందనే ఆశ..

మల్లుల వీఎస్‌మూర్తి , వీక్ లోడ్ బ్యాచ్



2003 నుంచి పనిచేస్తున్నాను. ఇన్నిసంవత్సరాలుగా పనిచేయడానికి రెగ్యులర్ అవుతుందనే ఆశ. తెలంగాణలో ఇప్పటికే పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించారు.

ముఖ్యమంత్రి హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలి

ఎం.మహేశ్వరరావు , షిఫ్ట్ ఆపరేటర్



కాంట్రాక్ట్ కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. గత రెండు దశాబ్దాలుగా చాలిచాలని జీతాలతో సంస్థను నమ్ముకుని పనిచేస్తున్నాం. పర్మినెంట్ అవుతుందనే నమ్మకంతో ఇంతకాలం పనిచేస్తూ వచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుని గతంలోకి తమకు ఇచ్చిన హామీల ప్రకారం రెగ్యులర్‌చేయాలి.

కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ రక్షణ లేదు..

పెదప్రోలు శ్రీను, షిఫ్ట్ ఆపరేటర్



కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ రక్షణ లేకుండా పోయింది. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను కలిసినా మా ఉద్యోగానికి భద్రత లేకుండా పోయింది. సంస్థను నమ్ముకుని సంవత్సరాల పాటు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నాం. ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ చేయాలి. లేకపోతే కుటుంబాలు వీధిన పడతాయి.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	2కంట్రీస్
లక్ష్మీనారాయణ-1	హలో
లక్ష్మీనారాయణ-2	జుమాన్‌జీ
శేషమహల్	ఒక్కక్షణం
చలపతి	మాతంగి
వెంకట్రామా	ఎంసీఏ
శ్రీపద్మజ	హలో

ఉండి నియోజకవర్గం

ఉండి - కాళ్ల - పాలకోడేరు

పేకాట, జూదాలు అడితే చర్యలు తప్పవ్

పాలకోడేరు, జనవరి 3 : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, జూదాలు, పేకాట అడితే కఠిన చర్యలు తీసుకుంటామని పాలకోడేరు ఎస్ఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కోడిపందాల నిర్వహణ, పేకాట, జూదాల నిర్వహణకు పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా రౌడీ షీట్స్ కూడా తెరుస్తామని ఆయన అన్నారు.



సంక్షిప్తంగా



డంపింగ్‌యార్డు పరిశీలన

పాలకోడేరు, జనవరి 3 : పాలకోడేరులో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డు పనులను మండల శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంతోష్, సర్పంచ్ తనయుడు గాదిరాజు రాంబాబు బుధవారం పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించే విధంగా గ్రామ శివారులో పంచాయతీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టింది. ఈ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను కాపాడే విధంగా, పర్యావరణ పరిరక్షణ కాపాడే విధంగా ప్రభుత్వం ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రం ద్వారా తడి, పొడి చెత్తలను వేర్వేరు చేసి తద్వారా రైతులకు అవసరమైన ఎరువును కూడా ఈ కేంద్రం వద్దే తయారు చేస్తామన్నారు. ఇలా చేయడం ద్వారా పంచాయతీకి ఆదాయం రావడంతో పాటు గ్రామంలో పారిశుధ్యం కూడా మెరుగుపడుతుందన్నారు.

ఉండి మండలానికి 218 కార్డులు మంజూరు

ఉండి, జనవరి 3 : ఉండి మండలానికి కొత్తగా 218 రేషన్ కార్డులు మంజూరయ్యాయని తహసీల్దార్ దుర్గాకిశోర్ తెలిపారు. బుధవారం ఉండిలో వివరాలను అందించారు. ఆయా సమయాల్లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను ప్రభుత్వం పరిశీలించి, నూతనంగా 218 రేషన్ కార్డులు మంజూరు చేసినట్టు తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు అందిస్తామని ఆయన తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకు రండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఫోన్ నెంబర్లు..

ఉండి : 94934 76701
ఆకివీడు : 94403 64437
ఆకివీడు రూరల్ : 90309 66667
కాళ్ళ : 93971 39966
పాలకోడేరు : 98662 83848

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఎంసీఏ
విజయ మినీ ఏసీ	హలో
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	లండన్ బాబులు
శ్రీవెంకట గంగారత్నం	---

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- 70 గ్రామాల్లో ఆలం ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు
- ఎమ్మెల్యే శివరామరాజు

ఉండి, కాళ్ళ, పాలకోడేరు, జనవరి 3 : ప్రజా సమస్యలను పరిష్కరించి, సంక్షేమ పథకాలు అందించడమే జన్మభూమి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం ఉణుదుర్రు, యండగండి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్‌లు దాట్ల వర్ధనమ్మ, చికిలే విజయకుమారిలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు దాతల సహకారం మరువలేనిదన్నారు. గ్రామానికి చెందిన డీవీఎస్.రాజు గ్రామంలో పాఠశాలలకు, మంచినీటి చెరువుల అభివృద్ధికి, నాంది మంచి నీటి పథకానికి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. యండగండిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆయన సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని 70 గ్రామాల్లో ఆలం ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సయ్యద్ అహ్మద్ అజీజ్, తహసీల్దార్ దుర్గాకిశోర్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో రెడ్డియ్య, గ్రామ కార్యదర్శి రెడ్డి, దాతలు పెన్మెత్స జగ్గరాజు, ఇందుకూరి రంగరాజు, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జుత్తుగ శ్రీను, మోపిదేవి శ్రీను, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ కరిమెరక తులసి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కాళ్ళ మండలంలో.. వేంపాడు, కోపల్లె గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.చంద్రన్న బీమా పథకంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు చెక్కులు పంపిణీ నిర్వహించారు. కొత్తరేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు చేసి పౌష్టికాహారం అందించారు. సర్పంచ్ దాసరి ప్రభావతి, ఎంపీటీసీ యిర్రింకి పద్మావతి, ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, జడ్పీటీసీ బర్రె శ్రీవెంకటరమణ, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, అధికారులు పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారి కె.రమేష్ వేంపాడు జన్మభూమి కార్యక్రమానికి వచ్చి వెంటనే వెళ్ళిపోవడం గమనార్హం.



వేంద్రలో గర్భిణులకు సీమంతాలు



ఉండి మండలంలో కొత్త రేషన్ కార్డులను అందిస్తున్న ఎమ్మెల్యే శివ

పాలకోడేరు మండలంలో.. గ్రామాల్లోని పేదలకు అండగా ఉండేలా ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలను రూపొందించారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. బుధవారం వేంద్ర, కుముదవల్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.వేంద్ర నుంచి వేంద్రఅగ్రహారం వెళ్ళే వంతెన నిర్మించడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక వంతెన ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వేంద్ర, కుముదవల్లి గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాలకోడేరు కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ భూపతిరాజు సత్యనారాయణరాజు(చంటిరాజు), వేంద్ర సర్పంచ్ విప్పర్తి స్వర్ణ, కుముదవల్లి సర్పంచ్ తోట చిట్టిమరియ, ఉప సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు కొత్తపల్లి గోపాలకృష్ణంరాజు, ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో వెంకటరత్నం, తహసీల్దార్ గంజి రత్నమణి, తదితరులు పాల్గొన్నారు.

ఉండి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేద్దాం

ఉండి, జనవరి 3 : ఉండి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దామని హెచ్ఎం ముదునూరి శివరామరాజు అన్నారు. బుధవారం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ పలు సూచనలు అందించింది. శతాబ్ది ఉత్సవాలను జనవరి 12, 13 తేదీల్లో నిర్వహించి ఉత్సవాలకు విచ్చేసి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఫైలాన్‌కు 1982-83 బ్యాచ్ విద్యార్థులు రూ.20వేలు, పెదపుల్లేరు పూర్వ విద్యార్థులు రూ.20వేలు, పీఎస్‌వీ.సుబ్బారావు రూ.5వేలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చెన్నంశెట్టి ప్రసాద్, ఇందుకూరి జగపతిరాజు, కలిదిండి సీతారామరాజు, భాస్కరరాజు, గొట్టుముక్కల శ్యాంప్రసాద్‌రాజు, వెంకట్రావు, శ్రీనివాసరావు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

జన్మభూమిని మరువలేం

-మంజునాథ కమిషన్ సభ్యుడు శ్రీమంతుల సత్యనారాయణ

ఉండి, జనవరి 3 : జన్మభూమిని మరువకూడదని పుట్టిన గ్రామానికి తరచు వచ్చి వెళ్తుంటామని మంజునాథ కమిషన్ సభ్యుడు, విశ్రాంత ప్రిన్సిపాల్ శ్రీమంతుల సత్యనారాయణ సుబ్బలక్ష్మి దంపతులు అన్నారు. బుధవారం ఉండి మండలంలోని వారి స్వగ్రామమైన పాందువ్వ ఖండ్రికకు కుటుంబసమేతంగా విచ్చేశారు. తనకు ముగ్గురు కుమార్తెలు అని పెద్ద కుమార్తె అల్లుడు సత్యనారాయణ గాయిత్రిలు అమెరికాలో వైద్య వృత్తిలో ఉండగా, రెండవ కుమార్తె రమణి ఇంగ్లాండులో పని చేస్తున్నారని ఆయన తెలిపారు. మూడవ కుమార్తె సాయినందిని ఫార్మసిస్ట్‌గా విదేశాలలో పని చేస్తున్నారని తెలిపారు. అయితే ప్రతీ ఏటా స్వగ్రామానికి విచ్చేస్తుంటామని ఆయన తెలిపారు. తాను ప్రస్తుతం మంజునాథ కమిషన్ సభ్యుడిగా వున్నానన్నారు. ఎక్కడకి వెళ్లినా ఏప్రాంతంలో వున్నా, ఏ ఉద్యోగం చేసినా జన్మభూమిని మరువరాదన్నారు. గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ ఆలయాన్ని 1943లో శ్రీమంతుల కుటుంబం వారు నిర్మించారని తెలిపారు. 2005లో దీనిని తాము పునఃప్రారంభించినట్టు తెలిపారు.

అనంతరం ఆలయంలో శ్రీమంతుల సత్యనారాయణ కుమార్తె, అల్లుడు డ్లాక్టర్ తలాది సత్యనారాయణ గాయిత్రి దంపతులు ప్రత్యేకంగా పూజలు చేసి కల్యాణం జరిపారు. తొలుత సత్యనారాయణ సుబ్బలక్ష్మి దంపతులు పూజలు చేశారు.కార్యక్రమంలో కడిమి సాయిబాబు, గోపిశెట్టి సత్యం, దార్లంక రాము, గంటా సింహాద్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





రామాలయంలో సత్యనారాయణ, సుబ్బలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యుల పూజలు

సావిత్రి బాయి పూలే ఆదర్శం కావాలి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పాలకోడేరు, జనవరి 3 : భారతదేశపు ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలేను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెఎస్.చంద్రశేఖర్ అన్నారు. విస్సాకోడేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశపు ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె ఎంతోమందిని తీర్చిదిద్దారన్నారు. స్త్రీల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం ఆమె ఎనలేని కృషి చేశారన్నారు. అటువంటి మహిళను ప్రతీ యువత ఆదర్శంగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిని జి.మణిని ఘనంగా ఉపాధ్యాయులు సత్కరించారు. కెఎస్ఎన్ ప్రసాద్, సీహెచ్.ప్రసాదరావు, జి.గణేశ్వరి, జి.పద్మజ, రామభద్రిరాజు, ఎం.లలిత, వై.రాజ్యలక్ష్మి, సత్యప్రియ, అంజయ్య, ఉదయశంకరుడు, చంద్రశేఖర్, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

రామసీతకు జిల్లాస్థాయి అవార్డు..

కాళ్ళ, జనవరి 3 : కలువపూడి గ్రామంలో వేటుకూరి వెంకటసుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేగేశ్న రామసీతకు జిల్లాస్థాయి సావిత్రిబాయిపూలే అవార్డు లభించింది. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం ఏలూరులో ప్రధానోపాధ్యాయులకు సత్కారం నిర్వహించారు. ఏలూరులో వేగేశ్న రామసీతను, డీఈవో సీవీ.రేణుక, పీవో బ్రహ్మానందరెడ్డిలను ఎమ్మెల్సీ రాముసూర్యారావు సత్కరించారు. మారుమూల గ్రామంలో హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పని చేయడంతో పాటు ఎంతోమంది విద్యార్థులకు సహాయపడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్న రామసీతకు ఈ అవార్డు లభించింది. కాళ్ళ మండలం నుంచి కలువపూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వేగేశ్న రామసీతకు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



విస్సాకోడేరులో ఉపాధ్యాయురాలికి సత్కారం

ఉంగుటూరు

నియోజకవర్గం

ఉంగుటూరు - గణపవరం - నిడమర్రు - భీమడోలు

వైభవంగా శాంతి కల్యాణం

భీమడోలు, జనవరి 3 : గుండుగొలను గ్రామంలో వేంచేసిన సీతారామ స్వామివారికి బుధవారం శాంతికల్యాణం వైభవంగా జరిగింది. పునర్వసు పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేకపూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. గుండుగొలను, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ నిర్వాహకుడు కొండా గంగరాజుకుమార్, అర్చకులు పాల్గొన్నారు.



పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాల అమలు

» ఎమ్మెల్యే వీరాంజనేయులు

పిప్పర (గణపవరం), జనవరి 3 : రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు తెలిపారు. గణపవరం మండలంలోని పిప్పర, వల్లూరు, ముప్పర్తిపాడు గ్రామాల్లో బుధవారం జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 12గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి రాత్రి 7గంటల వరకు పర్యటించానని అంతా పండుగ వాతావరణం కన్పించిందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని.. రాష్ట్ర విభజన అడ్డగోలుగా జరిగి ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా



పిప్పరలో గర్భిణిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

సరే సీఎం చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమాన్ని విడిచిపెట్టలేదన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పింఛన్‌లు, గృహాలు అందజేస్తుందన్నారు. విద్య, వైద్యం, చంద్రన్న కానుకలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గన్ని పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సైద్‌యాసిన్, తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో జి.పద్మ, సర్పంచ్‌లు కొప్పిశెట్టి ఏసుబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు, టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాయుడు రామచంద్రరావు, జిల్లానీటి సంఘం సభ్యులు, మండల టీడీపీ అధ్యక్షులు దండు వెంకట్రామరాజు(రాము), మండల సర్పంచ్‌ల ఛాంబర్‌అధ్యక్షులు ఇంటూరి చంద్రమోహన్‌రావు, ఉండవల్లి బాలానందం, అల్లూరి బదిరీనారాయణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు



ఫత్తేపురంలో జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరాంజనేయులు

నిడమర్రు, జనవరి 3 : ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని నిడమర్రు, ఫత్తేపురం గ్రామాల్లో సర్పంచ్‌లు ఇంటి ఉదయ్‌భాస్కర్, మానుకొండ మణి అధ్యక్షతన జన్మభూమి సభలు నిర్వహించారు. నిడమర్రు సభలో ఎమ్మెల్యే వీరాంజనేయులు పాల్గొని వడ్డీలేని రుణాలు, రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. తొలుత స్థానిక హైస్కూల్ విద్యార్థులు వేసిన జన్మభూమి-మాఊరు ముగ్గును ఆసక్తిగా తిలకించిన ఆయన ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావును సత్కరించారు. రేషన్‌కార్డులు 7, పింఛన్లు 35 పంపిణీ చేశారు. 42మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.1,200ల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. రూ.5లక్షల 25వేలు డ్వాక్రా రుణాలు పంపిణీ చేశారు. స్థానికులు బస్‌షెల్టర్ నిర్మించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామ పంచాయతీ స్థలం చూపిస్తే వెంటనే రూ.4లక్షలు మంజూరు చేస్తామన్నారు. శ్మశానంలో షెడ్ల నిర్మాణానికి రూ.6లక్షలు మంజూరు చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి వరప్రసాద్ సభ నిర్వహణను పరిశీలించారు.

ఫత్తేపురంలో..

ఫత్తేపురం సభలో ఎమ్మెల్యే వీరాంజనేయులు మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సమస్య ఉందని.. త్వరలో పరిష్కరిస్తామన్నారు. 16 రేషన్‌కార్డులు, 4 పింఛన్లు మంజూరు చేశారు. 24మంది విద్యార్థులకు రూ.1,200ల చొప్పున స్కాలర్‌షిప్‌లు మంజూరు చేశారు. శ్మశానవాటిక చెరువు విషయంపై స్థానిక టీడీపీ నాయకులు పొత్తూరి నరసింహారాజు మాట్లాడుతుండగా ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని గ్రామస్తులు దరఖాస్తులు అందజేశారు. ఎంపీపీ నిమ్మల మాణిక్యాలరావు, జడ్పీటీసీ దివాకరరావు, ఈవోపీఆర్డీ విజయ్‌భాస్కర్, ఎంఈవో వంగపండు నరసింహామూర్తి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే గన్ని

భీమడోలు, జనవరి 3 : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని పోలసానిపల్లి, కురెళ్ళగూడెం గ్రామాల్లో జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామసర్పంచ్‌లు కోటేశ్వరమ్మ, సునీత అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి చూపుతున్న చిత్తశుద్ధిని, సంక్షేమ పథకాల అమలును వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోలసానిపల్లిలో గురుకుల పాఠశాల విద్యార్థినులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి ఆకట్టుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఉపాధ్యాయులు రవికాంత్,



కురెళ్ళగూడెంలో చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే గన్ని

తదితరులను సత్కరించారు. సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు జరిగాయి. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ గంగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ రామతులసమ్మ, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



గోపాలపురంలో లబ్ధిదారుకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరాంజనేయులు, ప్రత్యేకాధికారి డి.ప్రసాద్

అర్హులకు పథకాలు

ఉంగుటూరు, జనవరి 3 : ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా బుధవారం మండలంలోని తిమ్మాయిపాలెం, గోపాలపురం, నల్లమాడు, అక్కుపల్లి గోకవరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వీరాంజనేయులు మాట్లాడారు. తిమ్మాయిపాలెంలో సర్పం చ్ గ్రంధి సుబ్బలక్ష్మి, గోపాలపురంలో సర్పంచ్ సత్యవతి, నల్లమాడులో సర్పంచ్ అరుణ, అక్కుపల్లి గోకవరం సర్పంచ్ మన్నే పోతురాజు, జడ్పీటీసీ సభ్యులు చింతల శ్రీనివాస్, ఎంపీడీవో జె.రేణుకమ్మ, తహసీల్దార్ వైకేవీ అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గన్నిని సత్కరిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేకు పౌరసన్మానం

పిప్పర (గణపవరం), జనవరి 3 : దేశంలోనే గణపవరం మండలం పిప్పర గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎన్నిక కావడం గర్వంగా ఉందని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. గ్రామానికి 9వ ర్యాంకు వచ్చినందుకు బుధవారం సర్పంచ్ కొప్పిశెట్టి ఏసుబాబును, గ్రామ ప్రముఖులు టీడీపీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శి డి.సునీల్‌రాజులను ఎమ్మెల్యే వీరాంజనేయులు సత్కరించారు. గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే వీరాంజనేయులకు గ్రామస్తులు పౌరసన్మానం చేశారు.

సంక్షిప్తంగా

11న వక్తృత్వ పోటీలు

భీమడోలు, జనవరి 3 : ఈనెల 11వ తేదీన భీమడోలు గీతాంజలి కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీకాంత్ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడి పందాలు, పేకాట జూదాలకు యువతను దూరంగా ఉంచే ఆలోచనతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు, యువత తమ పేర్లను నమోదు చేసుకోవాలని, సమాచారం కోసం గీతాంజలి కళాశాలలో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

భీమడోలు, జనవరి 3 : గుండుగొలను శ్రీ సీతారామస్వామి ఆలయంలో గురువారం నుంచి ఈనెల 8వ తేదీ వరకు త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొండా గంగరాజుకుమార్ తెలిపారు. 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీయోగిని, చంద్రకా, ప్రసాదమాతాజీ తత్సంగ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 8న శ్రీసీతారామ స్వామివారికి లక్ష తులసీ పూజ, సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఉంగుటూరు, జనవరి 3 : మండలంలోని అక్కుపల్లి గోకవరం శివారు గోపరాజుపాడులో బుధవారం చేబ్రోలు పోలీసులు పేకాట శిబిరంపై దాడిచేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.5,680లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగవెంకట్రాజు తెలిపారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రిబాయి పూలేకు నివాళి

ఉంగుటూరు, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరరావు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయ బృందం సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఉంగుటూరు నెం.1 ఎంపీపీ పాఠశాలలో..

ఉంగుటూరు నెం.1 ఎంపీపీ పాఠశాలలో వెలుగు సంస్థ వైష్ణవి ఆస్పత్రి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఇద్దరు మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. సంస్థ నిర్వాహకులు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, ధర్మాజీ, హెచ్ఎం రవికుమార్ పాల్గొన్నారు.

ఆచంట
నియోజకవర్గం

ఆచంట - పెనుగొండ - పెనుమంట్ర - పోడూరు

సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన

పోడూరు, జనవరి 3 : జిన్నూరు శివారు సుబ్బారాయుడు కాలనీలో రూ.5లక్షల79వేలతో నిర్మించే సిమెంట్ రోడ్డ నిర్మాణ పనులకు సర్పంచ్ దాసరి మిస్సమ్మ బుధవారం శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రామానాయుడికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



సంక్షిప్తంగా

6న మార్టేరులో వ్యాసరచన పోటీలు

పెనుమంట్ర, జనవరి 3 : మార్టేరులోని స్థానిక ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6న కళాశాల, హైస్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితంపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఖండ సంపర్క్ ప్రముఖ్ గుడిమెట్ల రామ కనకారెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్స్ విభాగంలో కళాశాల విద్యార్థులకు, జూనియర్స్ విభాగంలో హైస్కూలు 8,9,10 తరగతుల విద్యార్థులకు మార్టేరు పూర్ణోదయా కళాశాలలో పోటీలు జరుగుతాయన్నారు. గంట కాల పరిమితితో ఉదయం 11 గంటలకు స్వామి వివేకానంద జీవితం సందేశంపై వ్యాస రచన, మధ్యాహ్నం 2గంటలకు'నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు ఈ నెల 8న స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో బహుమతుల ప్రదానం జరుగుతుందని గున్నేపల్లి పుల్లాజీ తెలిపారు.

5న సీపీఎం సమావేశం

ఏలూరు టూటౌన్, జనవరి 3 : సీపీఎం జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 5న తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి సీహెచ్ బాబూరావు తెలిపారు. 25వ మహాసభలు జిల్లాలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 10, 11, 12 తేదీల్లో భీమవరంలో సభలు జరుగుతాయన్నారు. ముఖ్యఅతిధులుగా ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బీవీ రాఘవులు హాజరవుతారన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు

ఆచంట : 99891 07578
పెనుగొండ : 94410 39222
పెనుమంట్ర : 72879 56822
పోడూరు : 99487 13777

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 94921 67628

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 11229, 91821 92347



కొడమంచిలి వెంకన్న సన్నిధిలో ఆశీర్వచనాలు పొందుతున్న మంత్రి పితాని



పండితవిల్లూరులో ఇళ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి పితాని

మూడు నెలల్లో డ్వాక్రా రుణమాఫీ

- సంక్షేమ పథకాల పనితీరు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి సభలు..
- మంత్రి పితాని సత్యనారాయణ

ఆచంట, జనవరి 3 : డ్వాక్రా మహిళలకు 3వ విడత రుణమాఫీ సొమ్మును రాబోయే మూడు నెలల్లో అందజేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పెదమల్లం, కోడేరు, కొడమంచిలి, పెనుమంచిలిలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు సభలు నిర్వహిస్తోందని అన్నారు. అర్హులకు పింఛన్లు సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు అందించడమే లక్ష్యమని మంత్రి పితాని అన్నారు. దాళ్వా సాగు నిమిత్తం ఎక్కడా సాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. పెదమల్లంలో స్థానిక వీఆర్వో బాధ్యతలు సరిగా నిర్వహించడం లేదని పలువురు మంత్రి పితానికి ఫిర్యాదు చేయడంతో తక్షణ చర్యలకు తహసీల్దార్‌కు ఆదేశించారు. కోడేరులో డీలర్ సక్రమంగా రేషన్ ఇవ్వడంలేదని ఫిర్యాదు చేయడంతో వేరే వ్యక్తిని నియమించాలని మంత్రి తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేకాధికారి మంగయ్య, మండల ప్రత్యేకాధికారి పి.వి.కొండయ్య పాల్గొన్నారు.

కొడమంచిలి వెంకన్న సన్నిధిలో..

కొడమంచిలి వేంకటేశ్వరస్వామిని బుధవారం మంత్రి పితాని సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక గురువు మానేపల్లి ఉమారామలింగేశ్వరశర్మ మంత్రి పితానికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపారు. మంత్రితో పాటు పశ్చిమ, చిత్తూరు జిల్లాల సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వరరావు, ఆమాషా రాజ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ మేకా పద్మకుమారి, మండలాధ్యక్షుడు కేతా మీరయ్య ఉన్నారు.

పండితవిల్లూరు సభలో మంత్రి..

పోడూరు, జనవరి 3 : టీడీపీ ప్రభుత్వంలోనే ఇంటిల్లపాది కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాలు అందుతాయని మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. గతంలో కుటుంబానికి ఒక్కరికి మాత్రమే పింఛన్ అందేదని, ఇప్పుడు ఇంట్లో ఎంతమంది అర్హులున్నా పింఛన్ అందుతుందని అన్నారు. బుధవారం మండలంలోని పండితవిల్లూరులో జరిగిన మాఊరు జన్మభూమి సభలో మంత్రి పితాని పాల్గొని మాట్లాడారు. సభకు సర్పంచ్ కొరిపల్లి రామచంద్రరావు అధ్యక్షత వహించి గ్రామంలోని సమస్యలను వివరించారు. మంత్రి పితాని స్పందించి గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సభలో పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేశారు. తూర్పుపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా కార్డులు పంపిణీ చేశారు. పండిత విల్లూరు సభలో మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణపతినీడి రాంబాబు, మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ పి. తులసీరావు, గ్రామాధ్యక్షుడు నామాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ బొక్కా నా గేశ్వరరావు, ఎంపీటీసీ పెచ్చెట్టి అనంతలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ బొక్కా తులసి, తహసీల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగించుకోవాలి

పెనుమంట్ర. జనవరి 26 : ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి అచ్యుత రామారెడ్డి అన్నారు మండలంలోని మార్టేరు పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బుధవారం జరిగిన సభలో 108, 104 అంబులెన్స్, ఎన్టీఆర్ వైద్య సేవల గురించి తెలియజేశారు. పీహెచ్‌సీ వైద్యులు సురేష్ సర్పంచ్ మహాలక్ష్మి భాస్కరరావు, వైస్ ఎంపీపీ కట్టా బాలాజీ వన కుమార్, ఉప సర్పంచ్ తమనంపూడి శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ అచ్యుత రామారెడ్డి



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నారాయణ స్వామి

జిన్నూరు నాన్నగారు ప్రవచనాలు చిరస్మరణీయం

పోడూరు, జనవరి 3 : దేశ, విదేశాలలో జిన్నూరు నాన్నగారు భక్తులకు అందించిన ఆధ్యాత్మిక ప్రవచనాలు చిరస్మరణీయమని మాజీ మంత్రి యర్రా నారాయణ స్వామి అన్నారు. బుధవారం నారాయణస్వామి సతీసమేతంగా జిన్నూరు నాన్న ఇంటికి వచ్చి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిన్నూరు నాన్న ఆధ్యాత్మిక ప్రవచనాలు మానవాళికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు.ముందుగా జిన్నూరు నాన్న చిత్రపటానికి యర్రా నారాయణస్వామి దంపతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీబీ డైరెక్టర్ దేవళ్ల ప్రసాదు, భూపతిరాజు సత్యనారాయణరాజు, రాచకొండ విశ్వనాథం, పాలవలస తులసీరావు, యర్రంశెట్టి పద్మారావు, కొల్లు రామారావు, కడలి సత్యనారాయణ వీరి వెంట ఉన్నారు.

'సావిత్రి బాయి మహిళలకు ఆదర్శనీయం'

పెనుమంట్ర. జనవరి 3 : మార్టేరు వంతెన సెంటర్‌లో బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రి బాయి పూలె జయంతిని నిర్వహించారు. బీసీ ప్రజా సంక్షేమ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కరరావు సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు విద్యవద్దని వ్యతిరేకించిన రోజుల్లో సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలె మందుకొచ్చి మహిళలకు విద్య నేర్పడం గొప్ప విషయమన్నారు. అలా ఏర్పాటు చేసిన పాఠశాలలో మొదటి సావిత్రి భాయి పూలే ఉపాధ్యాయురాలిగా తన అమూల్యమైన సేవలను అందజేశారని కొనియాడారు. ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా సంఘ సేవకురాలిగా సావిత్రి భాయి పూలే సేవలు మహిళలకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ఇంటి శ్రీను కడలి గోపాలకృష్ణ పాలా ప్రసాదు పి.శ్రీనివాసు, కొండలరావు నాగరాజు భాస్కరరావు కోసూరి మధు పాల్గొన్నారు.



సావిత్రి బాయి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘ నాయకులు

పొలమూరులో : సావిత్రి భాయి పూలే జయంతిని మండలంలోని పొలమూరులో బౌద్ధ నిలయంలో నిర్వహించారు. దళిత మహాసభ నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింతపల్లి రామకృష్ణ హాజరై సావిత్రిభాయి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. చింతపల్లి గురుప్రసాద్ ఆమె చరిత్రను వివరించారు. జయంతి సభలో సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరన్న పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ ముప్పాల వెంకటేశ్వరరావుకు సతీవియోగం

ఆచంట, జనవరి 3 : మాజీ జడ్పీటీసీ, వైసీపీ మండల నాయకుడు ముప్పాల వెంకటేశ్వరరావు భార్య ప్రమీల(55) తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈమెకు భర్త వెంకటేశ్వరరావు ఉన్నారు. ప్రమీల మృతి పట్ల వైసీపీ జిల్లా, మండల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, వైసీపీ రాష్ట్ర నాయకుడు ముదునూరి ప్రసాదరాజు, చెల్లెం ఆనంద ప్రకాశ్, వైట్ల కిషోర్, దాట్ల త్రిమూర్తిరాజు, కవురు శ్రీనివాస్, మేకపాటి చంద్రమౌళీశ్వర రెడ్డి, అల్లం బుల్లిరెడ్డి, దేవిరెడ్డి రాంబాబు, కామన హరిబాబు, చెల్లెం వరప్రసాద్, దంపనబోయిన బాబూరావు, తదితర నాయకులు ఉన్నారు.



'పది'లో నూటికి నూరుశాతం సాధించాలి

ఆకివీడు, జనవరి 3 : పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక ప్రణాళిక చేపట్టామని ఎంఈవో రవీంద్ర అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలంలో ఏడు జిల్లా పరిషత్, ఒకటి ఎయిడెడ్ పాఠశాల కలవు. ఈ ఏడాది 980 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉన్నతధికారుల ఆదేశాల మేర ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలో ప్రథమం, ద్వితీయ స్థానాలు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.

కాసుల కోసం..

చేపలు, రొయ్యల చెరువులు, రియల్ ఎస్టేట్‌లుగా మారుతోన్న పంట భూములు

ఆకివీడు, జనవరి 3 : పచ్చని పంట భూములు రొయ్యలు, చేపల చెరువులు, రియల్ ఎస్టేట్‌లుగా మార్చడంతో అన్నదాతలు ఆందోళనబాట పడుతున్నారు. ఏడాదిలో రెండు పంటలు పండే మాగాణి భూములను పేరాశ కొద్ది కొందరు రైతులు చేప, రొయ్యల చెరువులు, రియల్ ఎస్టేట్‌గా మార్చేస్తుండడంతో ఆందోళన కలిగిస్తుంది. వీరికి రెవెన్యూతో పాటు మత్స్య శాఖ అధికారులు సహకారం అందిస్తుండడం గమనార్హం. కాసుల కోసం కక్కుర్తి పడుతున్న కొందరు కింది స్థాయి అధికారులు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా కొల్లేరు పరిసర ప్రాంతాల్లో కాంటూరు పరిధి అధిక మించి పట్టా భూములుగా సర్టిఫికెట్‌లు ఇవ్వడం వల్ల అక్రమంగా ఆక్వా సాగు పెరుగుతుందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. చేపలు, రొయ్యల సాగు ద్వారా అధిక ఆదాయాన్ని పొందాలనే అత్యాశతోనే వీరు అనధికార సాగుకు సైతం వెనుకాడడంలేదని తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణ ఆక్వా సాగు పేరుతో అనుమతులు పొంది క్యాట్‌ఫిష్ పెంచుతున్నారని విశ్వసనీయ సమాచారం. అన్నదాతగా పేరొందిన పశ్చిమ గోదావరి నేడు కొన్ని చోట్ల మత్స్య గోదావరిగా మార్చుతున్నారు. మండలంలో 20వేల ఎకరాలకు గాను వరిసాగు-9వేలు, ఆక్వా సాగు-11వేలు ఉంది. తొమ్మిది వేలు ఉన్న వరిసాగు భూములు కూడా రియల్ ఎస్టేట్‌లు కోట్లలో కొనుగోలు చేసి వాటిని వేలల్లో పూడ్చి రెండింతల కోట్లు సంపాదిస్తున్నారు. ఇదే విధంగా పంట భూములు ఒక్కోక్కటిగా ఈ విధంగా మార్పులు జరిగితే ప్రజలు తినడానికి బియ్యం దొరకని పరిస్థితి తలెత్తుతుందని ప్రజలు, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వరిసాగును కాపాడాలని కోరుతున్నారు.



నూతనంగా తవ్విన చేపల చెరువు



సరిహద్దు పంట పొలం పక్కనే తవ్విన చేపల చెరువు

సంక్షిప్తంగా



శ్రీరామ నామ జపం

సిద్ధాపురం (ఆకివీడు రూరల్), జనవరి 3 : సిద్ధాపురం కోదండరామాలయంలో హరేరామ హరే రామ రామ రామ హరే హరే అనే శ్లోకాన్ని 12 గంటలపాటు శ్రవణం చేశారని ఆలయ అర్చకులు త్రినాధాచార్యులు తెలిపారు. ధనుర్మాసం జన్మనక్షత్రం పునర్వసు , తిథి బుధవారం శ్రీరామ చంద్రమూర్తి ప్రీతికరమైనవి కావడంతో కొంతమంది భక్తులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 6గంటల వరకు రామనామ జపం చేశారని తెలిపారు. విశ్వనాథరాజు, ప్రసూన్నంబ, సుబ్బలక్ష్మి, జానకి, పృథ్వీ, గుంట అమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



పంట బోదెకు మోక్షం

కుప్పనపూడి (ఆకివీడు రూరల్), జనవరి 3 : వరి పొలాలకు నీరందించే పంటబోదెకు మోక్షం కలగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆకివీడు మండలం కుప్పనపూడి రెవెన్యూ పరిధిలోని తాళ్ళకోడు గ్రామంలో వెంకయ్యవయ్యేరు కాలువ నుంచి సుమారు 150 ఎకరాలకు సాగు నీరందించే పంట కాలువ ఉంది. ఈ పంట కాలువ పూడిపోయి అనేక సంవత్సరాలుగా నీరందక రైతులు నానా కష్టాలు పడ్డారు. ఎమ్మెల్యే శివ ఆదేశాలతో ఆకివీడు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తోట ఏడుకొండలు ఎక్స్‌కవేటర్‌తో దగ్గరుండి పంట కాలువను ఆధునీకరించి వరి పొలాలకు నీరందించేందుకు కృషి చేశారు. సుమారు 1.2 కిలో మీటర్ల పొడవున్న పంట బోదె పక్కన నివసిస్తున్న వారి డ్రెయినేజీ, లెట్రిన్ గొట్టాలు నేరుగా ఆ బోదెలోనికి పెట్టి చెత్త అందులో వేయడంతో బాగు చేసుకోవడానికి కూడా రైతులు ఆందోళన చెంది అష్టకష్టాలు పడ్డారు. బాగు చెయ్యడంతో నీరు ప్రవహించి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆకివీడు, జనవరి 3 : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని బుధవారం ఆకివీడు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కుప్పనపూడిలో దుర్గ గుడి సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి, రూ.6,860 స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం వారిని భీమవరం కోర్టుకు తరలించామని తెలిపారు.

గ్రామాల్లో పేదరికాన్ని నిర్మూలిస్తాం : ఎమ్మెల్యే

గుమ్ములూరు (ఆకివీడు రూరల్), జనవరి 3 : గ్రామాల్లోని పేదరిక నిర్మూలనే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే శివ అన్నారు. బుధవారం ఆకివీడు మండలం గుమ్ములూరులో సర్పంచ్ కోపల్లి రత్న మాణిక్యం అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపడతామన్నారు. ఇళ్ళ స్థలాలు అందజేస్తామని, పింఛన్లు, రేషన్‌కార్డులు పూర్తి స్థాయిలో అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణాలు చేపట్టి రుణాలు మంజూరు కాని వారికి ప్రస్తుతం సీఎం చంద్రబాబు ఆ రుణాలు అందజేసేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే జన్మ భూమి కార్యక్రమం ఉద్దేశ్యమని ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్ అన్నారు. గర్భిణులకు సీమంతాలు, చిన్న పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారు. విద్యార్థులు జన్మభూమి కార్యక్రమంలో ఆటలపాటలతో అలరించారు. 212 మందికి స్కాలర్‌షిప్‌లు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు, ఎంపీడీవో శ్రీనాధ్‌నాయిని, తహసీల్దారు నాగార్జునరెడ్డి, ఏవో నిమ్మల శ్రీనివాస్, ఏఈ అవధానులు, తదితరులు పాల్గొన్నారు.



గుమ్ములూరులో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివ, సర్పంచ్ కోపల్లి రత్నమాణిక్యం

ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
పేదలకు అన్నదానం

ఆకివీడు, జనవరి 3 : పూర్వజన్మ సుకృతంతోనే లయనిజం ద్వారా సేవలందిస్తున్నారని ఎస్ఐ ఎ.సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కైలాస నిలయం దగ్గర పేదలకు అన్నం పొట్లాలు, మజ్జిగ, తాగునీరు, రగ్గులు అందజేశారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నీతి, నిజాయితీగా పనిచేసి వచ్చిన దాంట్లో కొంచెం వెచ్చించి పేద ప్రజలకు సహాయపడినప్పుడే మానవ జన్మకు పరమార్థమన్నారు. ప్రతి బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎండీ సిరాజుద్దీన్, కార్యదర్శి నందిగామ ఫణి, కోశాధికారి వోలేటి కిషోర్, ఆర్సీలు అప్పిరెడ్డి, రాకుర్తి హరనాధ్, నేరెళ్ళ రామచెంచయ్య, గొంట్లా కృష్ణమూర్తి, శ్రీనివాసరాజు, దాసరి వెంకట సత్యనారాయణ, అహ్మద్, మోటుపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

నేడు తరటావ, కోళ్ళపర్రులో
జన్మభూమి-మాఊరు

ఆకివీడు రూరల్, జనవరి 3 : తరటావ కోళ్ళపర్రు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్ తెలిపారు. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ రుణాలు పంపిణీ వంటి అనేక కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయినులకు సన్మానం



సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయురాలు

గుమ్ములూరు (ఆకివీడు రూరల్), జనవరి 3 : తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను మహిళలంతా ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శివ అన్నారు. బుధవారం గుమ్ములూరులో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎంఈవో రవీంద్ర ఆధ్వర్యంలో నలుగురు ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్ళను ఆయన ఘనంగా సన్మానించారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళ ఉపాధ్యాయురాలు అయితే లోకానికే వెలుగునిస్తుందన్నారు. స్త్రీ విద్యనభ్యసించడానికి పురుషులతోపాటు సమాన హక్కు ఉందని ఉద్యమం నడిపిన మహనీయురాలని అన్నారు. మండలంలోని మందపాడు ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి, ఈస్ట్‌పాలెం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్ఎన్.సుభాషిణి, శివాలయం స్కూల్ ఉపాధ్యాయురాలు టి.విజయలక్ష్మి, గుమ్ములూరు పాఠశాల ఉపాధ్యాయురాలు కె.సంధ్యారాణిలను ఘనంగా సన్మానించారు. సిద్ధాపురం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బీ.ప్రసన్నదుర్గ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

వైఎస్ హయాంలోనే ఇంటింటికీ సంక్షేమ పథకం

కుప్పనపూడి (ఆకివీడు రూరల్), జనవరి 3 : వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలోనే ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త పీవీఎల్.నరసింహరాజు అన్నారు. వైసీపీ పల్లెబాట, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకుడు నంద్యాల సీతారామయ్య ఇంటి వద్ద ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అనంతరం పార్టీ జెండా ఎగురవేసి,రంగా విగ్రహానికి నివాళులర్పించారు. తెలుగుదేశం ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో

» కన్వీనర్ పీవీఎల్.నరసింహరాజు

అధికారంలోనికి వచ్చి వాటిని అమలు చెయ్యడంలో ఘోరంగా విఫలమైందని పీవీఎల్ అన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసిన ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని అన్నారు. ఎమ్మెల్యేలు పచ్చిదగా మోసం చేస్తున్నారని, ప్రభుత్వం నుంచి పేదలకు ఎటువంటి లబ్ధి లేదని అన్నారు. జగన్‌ను అధికారంలోకి తీసుకువస్తే 25లక్షల గృహాలు ఇస్తామని, ఎస్సీ, ఎస్టీలకు 45 సంవత్సరాలకే పించను అమలు చేస్తామని అన్నారు. గ్రామంలో మంచినీటి కొరత తీవ్రంగా ఉందని, గత ఎన్నికల్లో కపట వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన నాయకులు గ్రామాన్ని దోచుకు తింటున్నారని వైసీపీ నాయకుడు నంద్యాల సీతారామయ్య ఆరోపించారు. సర్రాజు హయాంలోనే 4 ఎకరాలు ఇళ్ళ స్థలాలకు సేకరించారని, ఇప్పటి వరకు పంపిణీ జరగలేదని అన్నారు. ఎంపీటీసీలు నంద్యాల శ్యామల, పుప్పాల సత్యనారాయణ(పండు), సిద్ధాపురం సర్పంచ్ తోట శివాజీ, మండల కన్వీనర్ గుండా సుందరరామనాయుడు, కేశిరెడ్డి మురళీ, నిమ్మల నాగు, మాజీ ఉప సర్పంచ్ హుస్సేన్, అడబాల శ్రీను బ్యాంకు బాబు, తదితరులు పాల్గొన్నారు.



కుప్పనపూడిలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీవీఎల్.నరసింహరాజు

భీమవరం నియోజకవర్గం

నేటి నుంచి వంతులవారీ నీరు

వీరవాసరం జనవరి 3 : రబీ సమయంలో అనుసరించే వంతుల విధానం గురువారం ప్రారంభం అవుతుందని వ్యవసాయశాఖ ఏవో రాజశేఖర్ తెలియచేశారు. మొదటి వంతుగా జీఎన్‌వీ కాలువ ఆయుకట్టు -మావుడూరు లాకు, భీమవరం లాకు మధ్యనున్న ఆయుకట్టు,అడవికోడు ఛానల్ మిన హాయించి గోడిచర్ల లాకు నుంచి గుమ్మంపాడు లాకు వరకూ గల రామేశ్వరం కాలువ, రేలంగి కాలువ కెఎస్ ఛానల్ ,గుమ్మంపాడు లాకు దిగువన ఆయుకట్టుకు ఐదురోజులపాటు సాగునీరు అందిస్తారన్నారు. రెండవ వంతులో 9 వతేదీ నుంచి 14 వ తేదీవరకూ జిఎన్‌వి కాలువ ఆయుకట్టు, మాముడూరు లాకు ఎగువనున్న ఆయుకట్టు,అడివికోడు చానల్ ఆయుకట్టుకు నీరిస్తారని ఆయన తెలిపారు.

సంక్షిప్తంగా

జొన్నలగరువు మాజీ సర్పంచ్ విప్పర్తి యాకోబు మృతి



భీమవరం రూరల్, జనవరి 3 : జొన్నలగరువు గ్రామ మాజీ సర్పంచ్ విప్పర్తి యాకోబు మంగళవారం రాత్రి మృతి చెందారు. యాకోబు రెండు పర్యాయాలు జొన్నలగరువు సర్పంచ్‌గా పని చేశారు. యాకోబు భార్య విప్పర్తి రత్నమ్మ ప్రస్తుతం గ్రామసర్పంచ్‌గా కొనసాగుతున్నారు. యాకోబు మృతిపై గ్రామంలోని పెద్దలు, పలువురు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

పంచాయతీల్లో హెచ్‌ఎంల విధులు..!

వీరవాసరం జనవరి 3 : పాఠశాలలో విధులు నిర్విర్తించాల్సిన ప్రధాన ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాలలో పాఠాల బోధన తప్ప బోదనేతర కార్యక్రమాలలో పాల్గొనటానికి లేదని ఒ పక్క విద్యా చట్టం చెపుతోంది. ఉపాధ్యాయులను బోదనేతర పనులకు ఉపయోగించవద్దని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. మరోపక్క విద్యార్థులు సిగ్రేడ్ ఉంటే ఆపాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తామని ఉన్నతాధికారులు హుకుం జారీచేశారు. ఇన్ని సమస్యల మధ్య ఉపాధ్యాయులను జన్మభూమి నిధులకు నియమించారు. ఆయా పంచాయతీల్లో వీరు విధుల నిర్వహణకు వెళ్ళారు. జన్మభూమి విద్యాశాఖ నిర్వహణ అధికారుల పేరుతో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలను నియమించారు. మండలంలోని 23 గ్రామా పంచాయతీల్లో 23 మంది హెచ్‌ఎం జన్మభూమి విధుల్లో ఉన్నారు.



పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

కొమరాడలో డీఎన్‌ఆర్ విద్యార్థుల స్వచ్ఛభారత్

భీమవరం రూరల్, జనవరి 3: ప్రభుత్వ పిలుపు మేరకు కొమరాడ గ్రామంలో రెండవరోజు, డీఎన్‌ఆర్, డీఎన్‌ఆర్ జూనియర్ కళాశాలలు నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అలీం తెలిపారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు రోడ్లు శుభ్రపరచడం, చెరువుల్లో చెత్త, తూడు తొలగించడంతో పాటు ఆరోగ్యం గురించిన అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు, సర్పంచ్ సత్యనారాయణ, గ్రామకార్యదర్శి మంగతాయారు, హైస్కూల్ హెచ్‌ఎం రామకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్‌వీ పల్లయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి

- ఎమ్మెల్యే రామాంజనేయులు
- భీమవరం, వీరవాసరం మండల గ్రామాల్లో జన్మభూమి సభలు





కొవ్వాడ అన్నవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు ..హాజరైన మహిళలు

భీమవరం రూరల్, జనవరి 3 : ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి సభలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. బుధవారం కొవ్వాడ అన్నవరం, శ్రీరాంపురం, తుందుర్రు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు సభలు నిర్వహించారు.కొవ్వాడలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం పింఛన్లు ఇస్తుందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇలా పేదలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పథకాలు ఏర్పాటు చేసిందన్నారు. పథకాల్లో సమస్యలున్నా,అందని వారు జన్మభూమిలో నమోదు చేయించాలని సూచించారు. ఎంపీపీ బండి సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పేదప్రజలకు సహకారం అందించే విధంగా ఉన్నాయన్నారు. పథకాలు అందరూ అందుకోవాలని సూచించారు. ముందుగా జన్మభూమికి హాజరైన ప్రజలు గ్రామంలోని లోవోల్టేజీ సమస్యపై గళమెత్తారు. ఎన్ని సార్లు విన్నవించుకున్నా గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరడం లేదని తెలిపారు. దీనిపై ట్రాన్స్‌కో ఏఈ మాట్లాడుతూ దరఖాస్తు ఇవ్వాలని కోరడంతో గ్రామ మహిళలు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జన్మభూమిలో దరఖాస్తు ఇచ్చామని, ఏం పరిష్కరించారంటూ నిలదీశారు. శ్రీరాంపురంలో నిర్వహించిన జన్మభూమిలో వృద్దాప్య ఫించన్లు సక్రమంగా అందడం లేదని అక్కడి వారు అధికారులను అడిగారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ ప్రసాద్, ఎంపిడివో ఎన్ బాలాజీ, మండల ఇంజనీరింగ్ అధికారి రమేష్, సర్పంచ్‌లు అట్టాడి మంగాదేవి, ఆరేటి అబ్బులు, సుబ్రహ్మణ్యంరాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఫింఛన్లు,రేషన్ కార్డులు

కొణితివాడ (వీరవాసరం) జనవరి 3: అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేయడంతో పాటు గ్రామాలలో మౌలిక సదుపాయలకల్పన ప్రజా సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కారం అయ్యాయన్నారు. ప్రతీ కుటుంబం చంద్రన్న బీమా సభ్యత్వం నమోదు చేయించుకోవాలని కోరారు. బుధవారం ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో కొణితివాడ, నేలపోగుల, మడుగుపోలవరం గ్రామపంచాయతీల వద్ద జన్మభూమి సభలను నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరవాసరం మండలంలో 591 మంది పింఛన్లు కోసం దరఖాస్తు చేసుకోగా 550 మంజూరు చేశామన్నారు. అలాగే దరఖాస్తు చేసిన వారి అందరిలో అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇస్తున్నామన్నారు. రేషన్‌కార్డులో పేర్లు నమోదుకు, ఫింఛన్లు కోసం దరఖాస్తు చేయటమేకాక గ్రామ సమస్యలపై కూడా జన్మభూమి కుటుంబానికి దరఖాస్తులు అందాయి.సర్పంచ్ యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యంరాజు ,మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు పోలిశెట్టి సత్యనారాయణ పాలా వెంకటేశ్వరావు, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు,గొలగాని సత్యనారాయణ, కడలి నెహ్రు, నూకల అప్పాజీ, నర్సింహరాజు,వేగి మాధవరావు, పంజా రామచంద్రయ్య, బోగిరెడ్డి గోవిందరావు, జన్మభూమి ప్రత్యేక అధికారి బి శ్రీధర్, ఎంపిడిఒ పి జగదాంబ, తదితరులు పాల్గొన్నారు. వీరవాసరం డిగ్రీకళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్యం, ఒడీఎఫ్ తదితర అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.



రాయకుదురు తూర్పు కాలువలోకి విడుదల అవుతున్న నీరు

రాయకుదురు, చింతకోటిగరువు ఎత్తిపోతల ట్రయల్ రన్

చింతలకోటి గరువు (వీరవాసరం) జనవరి 3 : రాయకుదురు, చింతలకోటిగరువు ఆయుకట్టు శివారు భూములకు సాగనీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలకు బుధవారం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఏపీ జలవనరుల సంస్థ ఆధ్వ ర్యంలో రాయకుదురు-1 (చింతలకోటి గరువు), రాయకుదురు -2 ఎత్తిపోతల పథకాలను రూ.6.90 కోట్లతో నిర్మించారు. పైపు లైన్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ట్రయల్‌రన్ వేశారు. ఈ పథకాల ద్వారా చింతలకోటగరువు పరిధిలో 510 ఎకరాలకు, రాయకుదురు పరిధిలో 390 ఎకరాలకు సాగునీరు అందుతుందని జలవనరుల సంస్థ డీఈ శేషగిరిరావు తెలిపారు. తొలిత రాయకుదురు గొంతేరు డ్రెయిన్‌పై ఏర్పాటుచేసిన పథకానికి ట్రయల్ వేశారు. దీని ద్వారా తూర్పుకాలువకు నీరు చేరింది. పైపులైన్ కాలువ పరిస్థితిని అధికారుల పరిశీలించారు. అనంతరం చింతలకోటిగరువు పథకానికి సంబంధించి ట్రయల్‌రన్‌కు సన్నాహాలు చేశారు. జలవనరుల సంస్థ ఏఈ శాస్త్రి, రైతు ప్రతినిధులు యిర్రింకి మాధవపురుషోత్తం, మధుసూధనరావు, రామారావు, చెంగల్వ పరదేశి,ఏసునాయుడు,ఉవామహేశ్వరరావు, రాంబాబు, కాగిత చిన్నారావు హాజరయ్యారు.



లోసరి గరవళదిబ్బ రహదారిపై ధర్నా చేస్తున్న నివాసితులు

హైవే విస్తరణ సర్వేపై గరవళదిబ్బ వాసుల ధర్నా

భీమవరం రూరల్, జనవరి 3 : జాతీయ రహదారి 216ఏ విస్తరణలో లోసరి గ్రామం గరవళదిబ్బ ప్రాంతంలో సర్వే నిర్వహణపై ఆప్రాంత నివాసితులు ధర్నా చేశారు. బుధవారం ఆర్‌అండ్‌బీ రహదారిపై బైఠాయించి అధికారుల వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. దీనిపై నివాసితులైన తంగెళ్ళ పేర్రాజు, కొల్లాటి శ్రీనివాస్, రేవు పూర్ణచంద్ర రావులు మాట్లాడుతూ పెద్దలకు అండగా నిలుస్తూ అధికారులు ప్రభుత్వభూములు వైపు రహదారి ఏర్పాటుకు సర్వే చేయకుండా నివాసాలు ఉండే భూమి వైపు సర్వే చేస్తున్నారన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకువెళతామని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో అధికారుల వైఖరి నశించాలన్నారు. ఒక వైపు కొలతలు చేయాల్సి ఉండగా మరోవైపు కొలతలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. గంటసేపు రహదారిపై ధర్నా చేశారు. దీనితో అధికారులు అవతలి వైపుకు వెళ్ళి కొలతలు కొలిచారు.గరవళదిబ్బ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు కృషిచేసిన సావిత్రీబాయి పూలే

- ఘనంగా జయంతి వేడుకలు

వీరవాసరం, జనవరి 3 : విద్యాబోదనకు తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి సావిత్రీబాయి పూలే అని ఆమె తెగువ కలిగిన మహిళ అని యూటీఎఫ్ సీనియర్ నాయకులు భానుమూర్తి అన్నారు. ఉపాధ్యాయ వృత్తితో సాంఘిక దురాచారాల నిర్మూలనకు పోరాడిన మహిళ అని పేర్కొన్నారు. సావిత్రబాయి పూలే 187వ జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం పంజావేమవరం స్కూల్‌లో జయంతి వేడుకలు నిర్వహించారు. సావిత్రీబాయి పూలే అవార్డులకు జిల్లా స్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయురాలు కెవి పద్మావతిని ఈ సందర్భంగా సత్కరించారు. మహిళా ఉపాధ్యాయులకు సత్కారం చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రామానుజరావు, సీతారామరాజు, దేవిరెడ్డి పుల్లారావు, సీతారామయ్య, నాగమునేశ్వరరావు, వివి సత్యనారాయణ, మాధవరావు, భూలక్ష్మి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సెలవుదినంగా ప్రకటించాలి

భీమవరంక్రైం, జనవరి 3 : సామాజిక విప్లవకారిణి సావిత్రిభాయిపూలే జయంతి రోజున విద్యాసంస్థలకు సెలవుదినంగా ప్రకటించాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్ ప్రభుత్వాన్ని కోరారు.



సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న ఉపాధ్యాయులు

బుధవారం 29వ వార్డు ప్రకాష్‌నగర్‌లోని యానాదుల కాలనీలో సావిత్రిభాయి జయంతిని ఘనంగా నిర్వహించారు.సుందరకుమార్ మాట్లాడుతూ జీవితాంతం స్త్రీ హక్కులపై పోరాటాలు చేశారన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కిరణ్‌బాబు,క్రాంతికుమార్, రమేష్, శుభాకర్, సుందరబాబు పాల్గొన్నారు.